సంపుటి : 78 సంచిక : 14 పుటలు : 60

జాగృతి

కలి 5127 - శ్రీ విశ్వావసు మాఘ శుద్ధ పాడ్యమి
19-25 జనవరి 2026
వెల : ₹20/-

ఏకాత్మ మానవ దర్శనం @ 60

జనవరి 23,24 తేదీలలో విజయవాడలో వజ్రోత్సవాల సందర్భంగా ప్రత్యేక సంచిక

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

RAJA RATNA

ACADEMY OF MEDICAL SCIENCES
RESEARCH CENTRE & GENERAL HOSPITAL

www.rajaratnahospitals.com

Courses Offered

Bachelor of Physiotherapy (BPT)

www.rrcptri.com

B.Sc NURSING
GNM

www.rrcn.in

B.Pharmacy
Pharmaceutical Engineering

www.kitspharma.com

RAJA RATNA HEALTHCARE & EDUCATIONAL TRUST
प्रथमं धनं आरोग्यम्
RAMACHANDRAPURAM, ANDHRA PRADESH, INDIA

RAJA RATNA
HEALTHCARE & EDUCATIONAL TRUST

Raja Ratna Nagar, Ambicapalli Agraharam[V],
Yanamadala[P], Ramachandrapuram[M],
Dr BR Amedkar Konaseema[D], Andhrapradesh-533255

అంతర్వేదినాథుడి కల్యాణ సంరంభం

ఈ నెల (జనవరి) 25వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరిగే అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి వార్షిక దివ్యతిరుకల్యాణ మహోత్సవాలకు సుమారుగా 10 లక్షలమంది భక్తులు హాజరవుతారనే అంచనాలతో ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

సాగర సంగమ క్షేత్రం అంతర్వేది శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి వార్షిక కల్యాణోత్సవాలు మాఘశుద్ధ సప్తమి నుంచి మాఘ బహుళ పాడ్యమి (జనవరి 25-ఫిబ్రవరి2) వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. రాజోలు ఎమ్మెల్యే దేవవర ప్రసాద్ నేతృత్వంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఏర్పాటు చేస్తున్నారు.

స్థల పురాణం ప్రకారం, కృతయుగంలో వశిష్ఠ మహర్షి అఖండ గోదావరిలోని ఒక పాయను సాగర సంగమం చేసి తపస్సు చేపట్టాడు. హిరణ్యాక్షుని కుమారుడు రక్త విలోచనుడు, విశ్వామిత్రుడి ప్రేరణతో వశిష్ఠుని సంతానాన్ని సంహరించాడు. పుత్రవియోగంతో విలపిస్తున్న భార్య అరుంధతిని ఓదార్చిన ఆ మహర్షి, లక్ష్మీనరసింహస్వామిని ప్రార్థించగా, స్వామి అవతరించి ఆ రక్కసునితో తలపడ్డారు. ఆతని శరీరం నుంచి పడిన ప్రతి రక్తపు బొట్టు నుంచి ఒక్కొక్క రాక్షసుడు పుట్టుకు రాసాగాడు. ఆ అసురుడు ఈశ్వర వరప్రభావితుడిగా స్వామి దివ్యదృష్టితో గ్రహించాడు.ఆయన ఆదేశానుసారం మాయాశక్తి అశ్వరూఢాంబిక (ఈ ప్రాంతంలో గుర్రాలక్కగా ప్రసిద్ధి) నాలుక చాచి రక్కసుని రక్త బిందువులు నేలబడకుండా పీల్చడం మొదలు పెట్టింది అయితే రక్తపాతం దుర్భరంగా ఉందని శక్తివేడగా, ఆ రక్తధారలను అంతర్వేది నుంచి తూర్పుగా ప్రవహింపచేసి, వైనతేయ గోదావరి శాఖలో కలిసేలా చేశాడు నరసింహుడు. అలా రక్తం ప్రవహించడంతో 'రక్తకుల్య' అని పేరు వచ్చిందని కథనం.ఆ యుద్ధంలో విజయుడైన స్వామి, వశిష్ఠుని అభ్యర్థనపై అక్కడే పశ్చిమాభిముఖంగా అవతరించాడు. భావి యుగాల ప్రజల భీతులై తనను నిషేధిస్తారేమోనని 'రక్తతుల్య'లో శంకపొడచూపగా, స్వామి ఆ రక్త స్రవంతివార కూర్మరూపుడిగా అవతరించాడు. ఆ రక్తం జలమై జాజ్వరిల్లింది. స్వామి వారి పాదాల చెంత శిలారూప కూర్మాలకు నేటికి నిత్య పంచామృతాభిషేకాలు జరుగుతున్నాయి. ఆయన కల్యా ణోత్సవాలలో భీష్మ ఏకాదశి నుంచి బహుళ పంచమి వరకు ఏదో ఒకరోజు సూర్యాస్త మయ వేళలో సూర్యకిరణాలు స్వామి పాదాలను తాకుతాయి.

అంతర్వేది స్వామి తమకు కొంగు బంగారమని భక్తుల విశ్వాసం. అందుకు ఎన్నో నిదర్శనాలను ఉదహరిస్తారు. తాజాగా, ఇటీవల 'మొంథా' తుఫాన్ అంతర్వేది వద్ద తీరం దాటుతుందని వాతావరణ శాఖ అధికారులు పదే పదే చేసిన ప్రకటనలతో ఈ ప్రాంత ప్రజలు బెంబేలెత్తిపోయారు. అయితే అందుకు భిన్నంగా అంతర్వేదిని తాకిన వాయుగుండం పశ్చిమగోదావరి జిల్లా పేరుపాలెం వద్ద తీరం దాటడంతో స్వామివారి కరుణ, గొప్పతనం మరొక్క సారి రుజువైందని నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి భక్తుల తాకిడి మరింతగా ఉంటుందని భావిస్తున్నారు.

గోపరాజు జవహర్‌లాల్
సీనియర్ జర్నలిస్ట్

వాహనసేవలు

ఈ ఉత్సవా సందర్భంగా స్వామి వారికి నిత్యం సాయంవేళల్లో గ్రామోత్సవం ఉంటుంది. ఉత్సవం ప్రారంభం రోజు (రథసప్తమి)సాయంత్రం నాలుగు న్నర గంటలకు స్వామివారికి సూర్యవాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తారు. అనంతరం, ధూపసేవ, ముద్రికాలంకరణ' (స్వామివారిని పెండ్లి కుమారుని, అమ్మవారిని పెండ్లి కుమార్తెను చేయడం) 'చంద్రప్రభ' వాహనం గ్రామోత్సవం ఉంటుంది. అష్టమి(26) నాడు హంస వాహనం, శేషవాహనంపై, నవమి (27)నాడు 'హనుమంత, సింహ'వాహనాలపై, దశమి (28) నాడు 'పంచముఖ ఆంజనేయస్వామి, 'కంచు గరుడ వాహనాలపై ఊరేగింపుచేస్తారు. ఆ రాత్రి,. గం1.56 నిమిషాలకు రోహిణి నక్షత్రయుక్త వృశ్చిక లగ్న పుష్కరాంశంలో స్వామివారి తిరు కల్యాణం జరుగుతుంది. ఏకాదశి (భీష్మ ఏకాదశి/ 29న)మధ్యాహ్నం గం.2.05 నిమిషాలకు శ్రీస్వామి వారి రథోత్సవం, మరునాడు ద్వాదశి (30) సాయంత్రం 'గజ, పొన్న వాహనాలపై, 31వ తేదీ సాయంత్రం రాజాధిరాజ వాహనం. అశ్వవాహనా లపై ఊరేగింపు ఉంటుంది. ఫిబ్రవరి 1న (మాఘ పౌర్ణమి) ఉదయం గం. 8.00 లకు గరుడ పుష్పక వాహనంపై గ్రామోత్సవం, సముద్రంలో చక్రస్నానం నిర్వహిస్తారు.2వ తేదీ సాయంత్రం గం.5.00లకు 'పుష్పక వాహనంపై గ్రామోత్సవం. అనంతరం స్వామి, అమ్మవార్లకు కోనేరులో హంస వాహనంపై తెప్పోత్సవం ఉంటుంది. ★

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - 9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

బెంగళూరు కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలోని టీ2 టెర్మినల్ వద్ద మొన్న నవంబర్‌లో కొంతమంది ముస్లింలు నమాజ్ చేశారు. ఇక్కడ బహిరంగంగా నమాజ్ అంటూ ప్రత్యేకంగా చెప్పక్కరలేదు. అక్కడ భక్తి కంటే రగడకే ఎక్కువ ప్రాధాన్యం. బహిరంగ ప్రదేశాలను అందుకే ఎంచుకుంటున్నారు. దీనిని ఎలా అనుమతిస్తారని అప్పుడు కొంతమందయినా దుమ్మెత్తి పోశారు. రోడ్లు, పార్కులు, ఫుట్‌పాత్‌లు నమాజ్‌లకు స్థలాలుగా చేసుకోవడం గురించి కొన్నేళ్లుగా వివాదాలు నడుస్తున్నాయి. ఆఖరికి టీజింగ్‌కు కూడా నమాజ్‌ను ఉపయోగించుకుంటున్న వికారపు పనులు కూడా వెలుగు చూస్తున్నాయి. కానీ ఈ జనవరి 9,10 తేదీలలో వచ్చిన రెండు వార్తలు మత కల్లోలాల కోసం నమాజ్‌ను ఉపయోగించుకుంటున్నట్టు చెప్పడానికి వీలుగానే ఉన్నాయి. న్యాయస్థానం తీర్పు ద్వారానే అయినా అయోధ్య హిందువులకు దక్కడం సహించలేని వర్గం ఒకటి ముస్లింలలో ఉన్నమాట నిజం. వీళ్లు ఒక ఘర్షణ కోసం, దేశంలో మత కల్లోలాల కోసం నిరంతరం ఎదురు చూస్తున్నారు. పైన పేర్కొన్న ఆ రెండు తేదీలలోను అయోధ్య రామమందిరంలో మొత్తం నలుగురు నమాజ్ చేయడానికి సాహసించడమే ఇందుకు నిదర్శనం.

55 ఏళ్ల ఒక ముస్లిం అయోధ్య రామమందిర పరిసరాలలోని సీతా రసోయి వద్ద జనవరి 9న నమాజ్ చేయడానికి ఉద్యుక్తుడు అవుతుండగా భద్రతా సిబ్బంది నిర్బంధించింది. ఈ ప్రదేశం ప్రధాన దేవాలయానికి 200 మీటర్ల దూరంలోనే ఉంటుంది. ఇతడిని కశ్మీర్‌లోని షోఫియాన్‌కు చెందిన అహ్మద్ షేక్‌గా గుర్తించారు. అదుపులోకి తీసుకున్న భద్రతా సిబ్బంది తన నమాజ్ ప్రయత్నాన్ని ఆపడం ఈ కశ్మీరీ ముస్లింకు బొత్తిగా నచ్చలేదు. అందుకే గట్టిగా నినాదాలు కూడా చేశాడని మీడియా వార్తలను బట్టి తెలుస్తున్నది. అవి మత నినాదాలని గమనించాలి. యథా ప్రకారం ఇతడు కూడా 'మతిస్థిమితం లేనివాడే' నని తేల్చి పారేశారు. అందుకు రుజువుగా ఇతని కుటుంబ సభ్యులు షేక్‌గారు మతి స్థిమితం లేనివాడే అంటూ శ్రీనగర్ వైద్య కళాశాలలోని మానసిక రోగుల విభాగం అధికారులు ఇచ్చిన వివరణను కూడా చూపించారు. ఇతడి బ్యాగులో జీడిపప్పు, ఎండుద్రాక్ష దొరికాయి. అజ్మీర్

శాలివాహన 1947 శ్రీ విశ్వావసు మాఘ శుద్ధ పాడ్యమి

లోపలి పేజీలలో...



ముఖపత్ర కథనం

ఏకాత్మ మానవ దర్శనం @ 60

పే. 6-23, 43, 46, 47

ధారావాహిక నవల

19 **గణపతిదేవుడు**

- మత్తి భానుమూర్తి

26లో

అంతర్జాతీయం

మంచు దేశంలో మతకలహాల మంటలు

38లో

జాగృతి

సంపాదకీయం

వెళుతున్నట్టు కూడా చెప్పాడు.

మకర సంక్రాంతి ఉత్సవాలకు అయోధ్య మందిరం ముస్తాబవుతున్న తరుణంలో ఈ ఉదంతం జరిగింది. దీనిని యథాప్రకారం ముస్లిం మతోన్మాదపు చర్యగా కాకుండా, భద్రతా లోపంగా చిత్రించే ప్రయత్నం జరిగింది. ఇలా ఉండగా జనవరి 11న ప్రముఖ ఆంగ్ల దినపత్రికలో కూడా ఇలాంటి వార్తే వెలువడింది. జనవరి 10వ తేదీన ఒక యువతి, ఇద్దరు యువకులు అయోధ్య ఆలయ సముదాయంలోనే నమాజ్ చేసే సాహసం చేశారు. ఆ ముగ్గురిని ఆలయ భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నప్పుడు ముస్లిం మతానికి అనుకూలంగా

ఈ నీచత్వం ఆగాలి!

నినాదాలు చేశారు. ఈ ముగ్గురు కూడా కశ్మీర్‌కు చెందినవారిగానే సిబ్బంది గుర్తించింది. షరామామూలే అన్నట్టు వీళ్లు కూడా మతి స్థిమితం లేని వాళ్లో కాదో ఇంకా తెలియరాలేదు. ఆ యువతి పేరు సోఫియా అని, ఒక యువకుడి పేరు అబు అహ్మద్ షేక్ అని వెల్లడైంది.

హిందువులు శతాబ్దాల పాటు పోరాటం చేసి గెలిచి అయోధ్యలో రామ మందిరం నిర్మించుకున్నారు. అప్పటి నుంచి ముస్లిం ఉగ్రవాదుల నుంచి, ఖలిస్తానీ తీవ్రవాదుల నుంచి ఈ ఆలయానికి రకరకాలుగా బెదిరింపులు, హెచ్చరికలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. ఆగస్ట్, 2024లో అయితే నాలుగు వేల కిలోల ఆర్‌డీఎక్స్‌తో కొత్త నిర్మాణాన్ని పేల్చివేస్తామని బెదిరింపు సమాచారం వచ్చింది. ఇదంతా ఏమిటి? పుష్కరకాలంగా ఆగిపోయిన భారీ మతకల్లోలాలను ఏదో విధంగా సృష్టించడానికి కాక మరేమిటి? ఇలా హిందూ ఆలయాలలో నమాజ్ చేసే వికృతబుద్ధి కొందరిదైతే, అమ్మవారి ఆలయాలలో మల విసర్జన చేసే నీచ వర్గం కూడా వీళ్లలోనే బయలుదేరింది. హైదరాబాద్‌లోని సఫిల్‌గూడలో ఇదే జరిగింది. అన్నట్టు ఇంత కుసంస్కారం ప్రదర్శించిన ఈ జంతువు 'మతి స్థిమితం' లేనిదే. ఈ నేపథ్యంలో వినిపిస్తున్నదే హిందూ దేవాలయాల పరిసరాలలోకి ముస్లింల ప్రవేశాన్ని నిషేధించాలన్న డిమాండ్. రామలల్లా ప్రతిష్ఠ జరిగింది కాబట్టి అయోధ్య ఆలయ పరిధిలోకి ముస్లింలు, ఇతర మతస్థుల ప్రవేశాన్ని నిషేధించాలని హనుమాన్ ఘడీ మహంత్ రాజు దాస్ కేంద్రాన్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం అసమంజసం కాదు. ముగ్గురు లేదా నలుగురు ముస్లింలు అయోధ్య ఆలయ ప్రాంగణంలో నమాజ్ చేయడానికి చొరబడడం అత్యంత హేయమని ఆయన వ్యాఖ్యానించారు.

చేయకూడని చోట నమాజ్‌లు చేయడానికి సాహసించడం, మలమూత్రాలు విసర్జించడం వెనుక ప్రోద్బలం ఏమిటి? ముస్లింలంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే ముస్లింలు అని మాట్లాడిన కొత్త రాజకీయ బిచ్చగాళ్ల ప్రేలాపన వంటివి దీని వెనుక లేవని అనగలమా? అయోధ్యలో రాజు దాస్ కోరినట్టే, సఫిల్‌గూడ స్థానికులు కూడా ఆ పరిసరాలలోకి ముస్లింలను అనుమతించరాదని కోరడంలో వింతేమీ లేదు. వారి కోరికను ప్రభుత్వాలు సత్వరమే పరిశీలించడం అవసరమే. హిందూ ఆలయాల పరిసరాలలో దుకాణాలు నడుపుతూ, గుత్తాధిపత్యం చెలాయిస్తున్న ఇలాంటి వారిని అక్కడ నుంచి తరలించడమే మంచిది. ఎదుటి మతాల వారి ప్రార్థనాస్థలాల పట్ల ఇంత వికృత దృష్టి ఎందుకు వస్తున్నది? ఎవరి ప్రార్థనా స్థలమైనా పవిత్రమైనదే. హేయమైన పనులకు పాల్పడుతున్న అలాంటి ద్విపాద పశువులు మొదట గుర్తించాలి. లేదంటే పోలీసులే తమదైన తీరులో గుర్తించేటట్టు చేయవలసి ఉంటుంది. అలా కాకుండా హిందూ సమాజం అందుకు నిజంగా నడుం బిగిస్తే పరిణామాలు తీవ్రంగానే ఉంటాయి. ★

40లో

కథ

తాతమ్మతో డేటింగ్

- అల్లూరి గౌరిలక్ష్మి

ప్లేటో - అరిస్టాటిల్ (మార్క్సిజం-శ్రీరామరాజ్యం-19) - 24
కళారమణి (మహిళ) - 30
మానసిక పరివర్తన తేవడమే నిజమైన మహిమ! - 32
దేవాలయాలలో ఆమె సజీవంగా ఉన్నారు (గళమెత్తిన గతం) - 34
పొత్తుల కోసం 'హస్తం' అపసోపాలు (జాతీయం) - 36
పోర్టల్ పేరు మార్పే...దందా మామూలే...!! (తెలంగాణ) - 44
జలజగడంలో వాస్తవాలు - రాజకీయ ఆరోపణలు (ఆంధ్రప్రదేశ్)- 48
క్రీడా 'ప్రియ ప్రధాని' నరేంద్ర మోదీ...! (క్రీడ) - 50
... 'మన శంకరవరప్రసాద్‌గారు' (సినిమా) - 51
1948 నాటి నిషేధం తొందరపాటు చర్య (ఆర్ఎస్ఎస్-100) - 52

ఏకాత్మ మ

స్వతంత్ర భారతదేశం ఎలా ఉండాలి? స్వరాజ్య సమరం సాగుతున్న దశలో దురదృష్టవశాత్తు ఈ ప్రశ్న వైపు దృష్టి సారించడంలో భారతీయ సమాజం వెనుకబడింది. అందుకు కారణం స్వాతంత్ర్యోద్యమంలో ఒక దశ తరువాత భారతీయ చింతన ద్వితీయ శ్రేణికి వెళ్లడమే. ఇంకా– మొదట దేశానికి స్వాతంత్ర్యం, తరువాతే మిగిలిన విషయాలు, రాజకీయ స్వాతంత్ర్యమే సర్వరోగ నివారిణి అన్న భావాలు ఆ ప్రశ్న తగినంత పదును తేరకుండా ఆపి ఉండవచ్చు. కానీ స్వాతంత్ర్యం ఆకాంక్షించినప్పుడు స్వతంత్ర భారతదేశ రూపురేఖలు ఎలా ఉండాలో, ఆ ప్రశ్న ఎంత ప్రధానమో గమనించి ఉండాలి. అలా యోచించిన సంస్థ ఆర్ఎస్ఎస్. ఆ సంస్థ జాతికి ఇచ్చిన రుషితుల్యులు దీనదయాళ్ ఉపాధ్యాయ మేధస్సు నుంచి వచ్చినదే ఏకాత్మ మానవ దర్శనం. విదేశీ పాలనల నుంచి విముక్తమైన భారతదేశాన్ని భారతీయత ఆధారంగా మాత్రమే పునర్ నిర్మించుకోగలమని చాటిన ఏకైక సిద్ధాంతం.

నవభారత చరిత్ర తొలి వాక్యం; సామ్రాజ్యవాదం కింద నలిగిన భారత చరిత్ర ఆఖరివాక్యం మధ్య గుణాత్మకమైన మార్పు ఉండాలన్న ఒక గొప్ప ఆకాంక్ష అతి కొద్దిమందిలో ఉండడం ఒక అదృష్టం. ఆ విధంగా చూస్తే ఈ కీలక ప్రశ్నను మథించడం ద్వారా వచ్చిన సమాధానమే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అని చెప్పవచ్చు. పరమపూజనీయ డాక్టర్ కేశవ బలిరామ్ హెడ్గెవార్ ఈ ప్రశ్న వేసుకున్నారు. ప్రపంచ పరిస్థితులు మారుతున్నాయి. ఎవరి ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా ప్రపంచ యుద్ధాలు దేశదేశాల రాజకీయ చింతనలను, సామాజిక దృక్పథాలను, రకరకాల ఆకాంక్షలతో సాగుతున్న ఉద్యమ పంథాలను మార్చాయి. వలస రాజ్యాలు ఒక్కొక్కటి విముక్తమవుతున్నాయి. ఆ క్రమంలోనే వలసవాదుల నుంచి భారత్ విముక్తి సమీప భవిష్యత్తులోని నిజమని తేలిపోయింది. అయినా స్వతంత్ర భారతదేశం ఎలా ఉండాలి అన్న నిర్మాణాత్మకమైన మౌలిక ప్రశ్న భారత జాతీయ కాంగ్రెస్ వంటి ప్రధాన పోరాట సంస్థలో, ఇతర పంథాల ఉద్యమ సంస్థలలో బలంగా వినిపించలేదు. ఆ ప్రశ్నను అత్యంత శ్రద్ధతో పరిశీలించిన నాటి విజ్ఞులలో ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్‌జీ ఒకరు. వందేళ్ల ఆర్ఎస్ఎస్ చరిత్ర, నిర్మాణం, చింతన, ప్రస్థానం ఆ ప్రశ్న కేంద్ర బిందువుగానే ఉంటాయి. ఆ సంస్థ నుంచి వచ్చిన మన కాలపు మహా చింతనాశీలి, రాజకీయ తత్త్వవేత్త దీనదయాళ్ ఉపాధ్యాయ (సెప్టెంబర్ 25,1916– ఫిబ్రవరి 11, 1968) ఆ ప్రశ్నకు కాలిక స్పృహతో సమాధానం కోసం చేసిన గొప్ప అన్వేషణ ఫలితమే ఏకాత్మ మానవ దర్శనం. ఆర్ఎస్ఎస్ చరిత్రలోను, అసలు స్వతంత్ర భారతదేశ రాజకీయ చింతనలోను ఈ రాజకీయ తాత్వికత విశిష్టమైనది. మట్టివాసనలతో పుట్టిన భారతీయ జనసంఘ్, దాని తరువాతి రూపం భారతీయ జనతా పార్టీలకు ఇది జీవనాడి, చోదకశక్తి.

దేశ నిర్మాణంలో జాతీయాత్మకు స్థానం ఇచ్చిన ఇలాంటి సిద్ధాంత ప్రతిపాదన జరిగి ఇప్పటికి 60 ఏళ్లు. పైగా ఏకాత్మ మానవతా దర్శనాన్ని విజయవాడలో ప్రతిపాదించారు. అదొక్కటే ఈ సందర్భానికి ఉన్న ఘనత కాదు. ఆరు దశాబ్దాల చరిత్రను స్మరించుకుంటున్నాం. విదేశీ దురాక్రమణదారుల వలెనే ఈ దేశంలోకి ప్రవేశించి స్థానీయతను ధ్వంసం చేసి పోయినవే విదేశీ రాజకీయ, ఆర్థిక సిద్ధాంతాలు.

ానవ దర్శనం @ 60

ఇప్పుడు వాటిని తలచేవారు లేరు. తలుచుకున్నా మారుపేర్లతోనే. కాబట్టి విదేశీ సిద్ధాంతాలన్నీ కాలం చెల్లిపోయాయని నిర్ధారించుకోదగిన, రూఢి అయిన ఒక వర్తమాన వాస్తవ ఘడియ వద్ద మనం ఏకాత్మ మానవతా దర్శనాన్ని సమీక్షించుకుంటున్నామని గుర్తుంచుకోవాలి.

ఏకాత్మ మానవ దర్శనాన్ని కృష్ణాతీరంలోని విజయవాడలో 1965, జనవరిలో జరిగిన సభలలో ప్రతిపాదించారు. నిజానికి అప్పటికి ఒకటిన్నర దశాబ్దంగా దీనదయాళ్‌జీ తన మేధస్సుతో మథించారు. సామాన్యుడే కేంద్ర బిందువుగా ఆర్థిక వ్యవస్థ, రాజకీయ రంగ నమూనాను స్వప్నించినది ఏకాత్మ మానవ దర్శనం. ఆర్ఎస్ఎస్ నుంచి జనసంఘ్ నిర్మాణ బాధ్యతలు స్వీకరించిన వారిలో దీనదయాళ్‌జీ ప్రముఖులు. స్వతంత్ర భారతం అని అంటున్నా, అందులో 'స్వ' లేదన్నది ఆర్ఎస్ఎస్ చింతనాపరులు చిరకాలంగా చేస్తున్న పెద్ద ఆరోపణ. రాజకీయ దృక్పథంలో, ఎంచుకున్న ప్రజాస్వామ్య పంథాలో, ఆర్థిక వ్యవస్థ సృష్టిలో దేశీయమైన ఆలోచనలు లేవు. సోవియెట్ రష్యా ప్రణాళికా వ్యవస్థ, ఇంగ్లండ్ పాలనా వ్యవస్థ, సోషలిజం, కమ్యూనిజం, ఉదారవాదం, సెక్యులరిజం తలా ఒకవైపు లాగిలిన కాలమది. ఇవి కాక మరేమి ఎంచుకుని ఉండాలంటారు అని ప్రశ్నించేవారు, చరిత్ర ఫలితాన్ని చూడడం అవసరం. ప్రపంచంలో చాలా చోట్ల కనిపించిన దేశీయమైన ఉత్పత్తులను, తద్వారా దేశాన్ని సమున్నత నిలుపుకున్న భవ్యమైన రుజువులను చూసి కూడా ఇప్పటికి మనదైన ప్రతి వ్యవస్థను, ఉత్పత్తిని, సూత్రాన్ని పనికిరానిదిగా, కాలం చెల్లినదిగా పదే పదే చెప్పడం వల్ల దేశం యాభయ్ ఏళ్లు వెనక్కిపోయిన వాస్తవాన్ని గుర్తించాలి. అదే వారికి సమాధానం. ఏకాత్మ మానవ దర్శనం అనే ఆ రాజకీయ తాత్వికత లోతుపాతులేవో విజయవాడ సభల తరువాత నాలుగు ఉపన్యాసాల ద్వారా దీనదయాళ్ స్వయంగా దేశానికి వివరించారు. వలస రాజ్యం నిష్క్రమించిన మాటను కాదనలేం. కానీ వలసవాదం నుంచి మన ఆలోచనలు విముక్తం కాలేదని కచ్చితంగా అంగీకరించాలి. దేశం రాజకీయంగా స్వాతంత్ర్యమైంది. కానీ వలసవాద మత్తును వీడలేకపోతోంది. అందుకు విరుగుడు అనివార్యం. ఎందుకంటే జాతిని ఆత్మన్యూనతా భావంలో కట్టిపడేస్తున్నది అదే. ఆత్మగౌరవం గురించి పట్టించుకోకుండా చేస్తున్నదీ అదే. ఇవి వీడితేనే మనదైన చింతనకు, సృజనాత్మకతకు విలువ.

బ్రిటిష్ జాతి నుంచి విముక్తమైన తరువాత నిజానికి దేశంలో రాజకీయ తాత్వికతకు సంబంధించి ఒక శూన్యం ఉంది. కాంగ్రెస్ ఒక ఉద్యమ సంస్థగా ఉన్నప్పుడు గాంధీజీ మాట కొంత చెల్లుబాటు అయింది. దేశ పాలన చేపట్టిన రాజకీయ పార్టీగా కాంగ్రెస్ ఏ విధంగానూ గాంధీజీ సిద్ధాంతాలను మన్నించలేదు. అదొక సంధియుగం. విదేశీ రాజకీయ సిద్ధాంతాలు, సంఘర్షణను ప్రతిపాదించే, హింసను వ్యవస్థీకృతం చేసే రాజకీయ సిద్ధాంతాల వైపు అమాయక ప్రజలు మొగ్గడం ఒక విచిత్ర పరిస్థితి. అది ఎలాంటిదంటే దాస్యం నుంచి దాస్యానికి ప్రయాణమే. కానీ రాజ్య వ్యవస్థను విజయవంతంగా నడిపిన చరిత్ర మనకు ఉంది. పాలనకు సంబంధించిన నమూనాలు ఉన్నాయి. కానీ వాటిని తలచుకోవడమే తిరోగమనం అన్న దృక్పథానికి ప్రజలను తెచ్చారు. కచ్చితంగా చెప్పాలంటే స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో ప్రపంచ దేశాల నుంచి మనం అరువు తెచ్చుకున్న వ్యవస్థలు, సిద్ధాంతాలు అవి పుట్టిన చోటే మచ్చుకైనా ఈనాడు కానరావు.

ఏకాత్మ మానవ దర్శనం దీనదయాళ్‌జీ రూపొందించిన శాస్త్రీయతతో కూడిన రాజకీయ తత్వం. దేశాభివృద్ధికి భారతీయ మూలాలు ఉన్న నమూనాలను తీసుకోవాలని, ఈ అభివృద్ధి చక్రంలో సాధారణ మానవుడు కేంద్రంగా ఉండాలని ఈ



1965లో విజయవాడ సభా ప్రాంగణానికి శ్రీకృష్ణదేవరాయ నగర్ అని పేరు పెట్టారు. ప్రవేశ ద్వారం వద్ద నాడు హాజరైన కొందరు కార్యకర్తలు. – జాగృతి, ఫిబ్రవరి 8,1965 సంచిక

సిద్ధాంతం ప్రధానంగా చెబుతుంది. పాశ్చాత్య దేశాలకు ప్రీతిపాత్రమైన పెట్టుబడిదారి విధానాన్నే కాదు, మార్క్సిస్టు సోషలిజం చెప్పే కృత్రిమ సమష్టి వాదాన్ని కూడా ఏకాత్మ మానవ దర్శనం నిరాకరిస్తుంది. ఇంకాస్త వివరంగా చెప్పాలంటే, దేశాన్ని యాంత్రీకరణ చేయవచ్చు. కానీ పౌరుడిని కూడా యంత్రంలో పరికరంగా మార్చే వ్యవస్థను దీనదయాళ్ అంగీకరించలేదు. అలాగని హక్కులే తప్ప బాధ్యతలు గురించి పట్టని, తన జీవితం, తన విలాసాలు, తన భోగాలు, స్వేచ్ఛకు హద్దులు ఉండవన్న వాదనను కూడా ఆ సిద్ధాంతం తిరస్కరించింది. అయితే పాశ్చాత్య దేశాలదే అయినా శాస్త్ర పరిజ్ఞానాన్ని మాత్రం స్వాగతించింది. మనుషుల మధ్య సంబంధం సామాజిక ఒప్పందంలా కాకుండా, జాతీయ ఆత్మతో లేదా దేశీయమైన నైతికతతో కలిపి ఉంచేది కావాలన్నదే దీనదయాళ్ సిద్ధాంతం.

వ్యక్తి అంటే శరీరం, మనసు, బుద్ధి, ఆత్మల సమ్మేళనం. వ్యక్తుల సమూహం, అంటే సమాజం కూడా శరీరం, మనసు, బుద్ధి, ఆత్మల సమ్మేళనమే నంటారు దీనదయాళ్‌జీ. వ్యక్తి 'నేను'కు మాత్రమే పరిమితం కాలేదు. సమాజంతో అతడికి సంబంధం ఉంటుంది. కాబట్టి తన గురించి ఆలోచిస్తూనే, సమాంతరంగా సమాజంగా గురించి ఆలోచించాలి. వ్యక్తి, వ్యక్తుల సమూహం ఒకే ఆత్మ కలిగి ఉంటాయని దీనదయాళ్ చెబుతారు. కాబట్టి ఘర్షణ తలెత్తే అవకాశం రాదు అన్నది ఆయన వాదం. సాటి మనుషులలోను అంటే సమాజంలోను, తనలోను ఉన్నది ఒకటే ఆత్మ కాబట్టి ఒక స్పృహతో అతడి ప్రవర్తించవలసి ఉంటుంది. ఇది సమాజానికి మేలు కలిగించే స్పృహ తప్ప మరొకటి కాలేదు. మనిషి అంటే భౌతికమైన అభివృద్ధితో పాటు, నైతిక, ఆధ్యాత్మిక పరిణతిని సాధించాలి అన్న మన ధార్మికదృష్టి కలిగిన మనిషినే దీనదయాళ్ తన సిద్ధాంతానికి కేంద్ర బిందువును చేశారు. మన ధార్మికదృష్టి లేదా సంస్కృతి నాలుగు పురుషార్థాల గురించి చెబుతుంది. కాబట్టి దీనదయాళ్‌జీ దృష్టిలో మనిషికి నాలుగు పురుషార్థాలు ఉన్నాయి. అవే ధర్మార్థకామమోక్షాలు. వీటిలో ఏ ఒక్కదాని సాధనకే మనిషి పరిమితం కాకూడదన్నదే ఏకాత్మ మానవ దర్శన సందేశం. నిజానికి భారతీయ సంస్కృతి ఆ నాలుగు పురుషార్థాల గురించి ప్రస్తావించిందంటే జీవితంలో వాటన్నిటికి సమ ప్రాధాన్యం ఉండాలనే. ధర్మబద్ధంగా సాధిస్తేనే అర్థం, కామం ఆనందాన్ని ఇస్తాయి అంటుంది మన సంస్కృతి. దీనిని స్వీకరించారు దీనదయాళ్‌జీ.

జనవరి 23,24 తేదీలలో విజయవాడ సభలలో తన సిద్ధాంతాన్ని దీనదయాళ్‌జీ ప్రతిపాదిస్తూ ఏమన్నారు? అప్పటికి ఆయన పార్టీ ప్రధాన కార్యదర్శి.

ఇందులో కొత్త విషయాలేమీ చెప్పలేదు అని ఆయన వినమ్రంగా చెప్పుకున్నారు. ఇంతకు ముందు మనం ఎన్నికల ప్రణాళికలలో పేర్కొన్నవేనని చెప్పారు. వాటిలోని తాత్కాలిక అంశాలు తొలగించి ఈ సిద్ధాంతాన్ని రూపొందించామని అన్నారు. తను ప్రతిపాదించిన సిద్ధాంతం మాత్రం పూర్తిగా భారతీయమని తెలియచేశారు. పశ్చిమ దేశాలలో కమ్యూనిజం, పెట్టుబడిదారీ విధానం వంటి వాదాలు ఉన్నాయి. వాటికీ, భారతీయతకు ఉన్న తేడాను వివేచన చేశామని, ఆ రెండు సిద్ధాంతాలు పరస్పరం కలహించుకుంటాయి, కానీ వాటి మూలాలు మాత్రం ఒక్కటేనన్నారాయన. ఏదైనా సమాజాన్ని గందరగోళ పరిచేదే. మనం తాత్కాలిక రాజకీయ ప్రయోజనాలతో సిద్ధాంతాలను ఆశ్రయించే ధోరణిని విడనాడాలని స్పష్టం చేశారు. ఇంకా-ఒక వర్గం హితం, స్వార్థ ప్రయోజనాలను మాత్రమే ఎప్పుడూ దృష్టిలో ఉంచుకోకూడదు. మనం సంపూర్ణ సమాజాన్ని ముందుకు తీసుకువెళ్లే పద్ధతిని ఎంచుకోవాలి. ఈ పద్ధతిలో కొన్ని వర్గాలకు అన్యాయం జరగవచ్చుకదా? అన్న ప్రశ్న కొందరికి రావచ్చు. అలా అనుకోవడం వాస్తవికతకు దూరం. ఏకాత్మ, ఏకాత్మ శాసనపద్ధతి అంటే నియంతృత్వాన్ని ఆహ్వానించడం అని భావించరాదని దీనదయాళ్ స్పష్టం చేశారు. మనకు కావలసినది ఏకాత్మక సమాఖ్య కాదు, సమాఖ్యలో ఏకాత్మత మాత్రమే అన్నారాయన.

ఏకాత్మ మానవ దర్శనం అంటే దేశీయమైన అభివృద్ధి నమూనాలో ఆధ్యాత్మిక ఉన్నతి, వ్యక్తి, సమాజాల మధ్య సమన్వయం సాధించే కృషి సూచితమైంది. దేశమంటే సామరస్యం, సాంస్కృతిక విలువల, స్వావలంబన కూడికగా భావించింది. వ్యక్తికీ, సమాజానికీ నడుమ సమతౌల్యంతో వ్యక్తి సగౌరవంగా జీవించే అవకాశం కల్పించడమే దీని పరమోద్దేశం. విదేశీ సిద్ధాంతాలు, నమూనాల అంధానుకరణం కాకుండా, భారతీయమైన పరిజ్ఞానంతో దేశాభివృద్ధికి ఇది పెద్దపీట వేసింది. చరిత్రలో అలాంటివన్నీ పాటించిన కాలానికే స్వర్ణ యుగమని పేరు. ఇప్పుడు దీనినే సాంస్కృతిక జాతీయ వాదం అన్నారు. అంత్యోదయ, అంటే సమాజంలోని చిట్టచివరి వ్యక్తి కూడా సమన్యాయం, సమానత్వం, అందరికీ విద్య, కేవలం పారిశ్రామికీ కరణ, పట్టణీకరణే ధ్యేయంగా ఉంచుకోకుండా దరిద్ర నారాయణుల సేవకు సమున్నత ప్రాధాన్యం ఇవ్వాలి. ఇది దీనదయాళ్ స్పష్టించారు. అధికార వికేంద్రీకరణ, గ్రామాల స్వయంసమృద్ధిని ఆయన సిద్ధాంతం ప్రతిపాదించింది. వ్యక్తి, సమాజం, దేశం, ప్రపంచం అనే నాలుగు అంశాలు ఏకాత్మ మానవ దర్శనాన్ని ప్రభావితం చేశాయి. మొత్తం చూస్తే ఈ సిద్ధాంతం వసుధైవ కుటుంబకం అన్న మహోన్నత భారతీయ ఆదర్శాన్ని పునాదిగా స్వీకరించినట్టు అవగతమవుతుంది.

– జాగృతి డెస్క్

మహిళా

జనవరి 23, 1965 మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ కృష్ణదేవరాయ నగర్ సభా ప్రాంగణంలో భారతీయ జనసంఘ మహిళా ప్రతినిధుల సమ్మేళనం జరిగింది. దేశం నలు మూలల నుండి మహాసభలో పాల్గొనేందుకు వచ్చిన రెండువేల మంది మహిళా ప్రతినిధులందరికి విజయవాడ స్థానిక జనసంఘ మహిళా విభాగ్ అధ్యక్షురాలు శ్రీమతి మద్దుల సత్యవతీదేవిగారు స్వాగతం చెప్పారు.

ఆమె ప్రసంగిస్తూ, "ఇంతటి మహాసభలు విజయవాడ చరిత్రలోనే అపూర్వం. అందున మహిళల కోసం ప్రత్యేక సమావేశం ఉండడం విశేషం. నేడు దేశంలో గృహస్థ జీవితం ఎన్నో బాధలకు లోనౌతున్నది. ధరల పెరుగుదల చాలీచాలని జీతాల వలన మన సామాన్యుల జీవితం దుర్భరమైపోతున్నది. ఈ కష్టాలను ఎదుర్కొని గృహస్థ జీవితం మెరుగుపర్చాలంటే గృహిణులమైన మనమీద ఎంతో బాధ్యత ఉన్నది" అన్నారు. తరు వాత మహిళా ప్రతినిధుల సభకు అధ్యక్షత వహించ వలసినదిగా ఉత్తరప్రదేశ్ జనసంఘ శాసన సభ్య రాలు శ్రీమతి శకుంతలా నయ్యర్‌ను ఆహ్వానించారు.

అఖిల భారత మహిళా జనసంఘ నాయకులు శ్రీమతి మాలతీబాయ్ వరంజపే, డాక్టర్ శారదారాణీ (ఢిల్లీ), శ్రీమతి దయా బెహన్, (లక్నో), శ్రీమతి సుమతీ సుక్లీకర్ (మహారాష్ట్ర) శ్రీమతి సుశీలాదేవి (డెహరాడూన్), శ్రీమతి పీతాంబర దాస్, శ్రీమతి జూపూడి హైమావతి, శ్రీమతి ఎ. పర్వతవర్దని, శ్రీమతి బోను చిట్టెమ్మ, శ్రీమతి ఎల్.విజయలక్ష్మిగార్లు వేదిక నలంకరించారు.

మొదట్లో దేశంలోని ఆహారపరిస్థితిపై శ్రీమతి ఎ.పర్వతవర్దని తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఇలా అన్నారు : నేడు దేశంలో ఆహారధాన్యాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రజల ఇబ్బందులకు అంతులేదు. ఎంత ఆదాయం ఉన్నా సంసారం గడవడం కష్టంగా ఉన్నది. ప్రజలకు తిండి, గుడ్డా లభింపచేయడం ప్రభుత్వ బాధ్యత, ఈనాటి సమస్యలకు పంటలు పండకపోవడం కారణం కాదు.

ప్రభుత్వ ప్రణాళికలలోనూ, సిద్ధాంతాలలోనూ ఉన్న లోపం మాత్రమే ఇందుకు కారణం. దీన్ని పరిష్కరించాలంటే దేశ సమైక్యతకు భంగకరములైన ఆహారమండలాలను రద్దు చేయాలి. ప్రభుత్వం వ్యాపార రంగంలో పోటీదారుగా ప్రవేశించాలి.

ఏకాత్మ మానవ దర్శనం @ 60

లోకంపై మహత్తర బాధ్యత

మహిళా ప్రతినిధుల సభలో శ్రీమతి శకుంతలానయ్యర్ హెచ్చరిక

తక్కువ ఆదాయం కలిగిన ప్రజలకు అందుబాటులో ఉండేటట్లుగా ధరలను అదుపులో ఉంచాలి" అని అన్నారు.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రీమతి దయా బెహన్ తీర్మానాన్ని సమర్థిస్తూ ప్రజల బాధలను కళ్లకు కట్టినట్టు వర్ణించారు. ప్రభుత్వంలోని నాయకులు అనవసర ఆడంబరాల ద్వారా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ప్రణాళికల స్వరూపం మారితేనే గాని ఆహార సమస్య పరిష్కరించడం సాధ్యం కాదని అన్నారు.

మహిళా విభాగ ప్రముఖులు శ్రీమతులు మాలతీబాయ్ పరంజపే, శకుంతలా నయ్యర్

తదనంతరం జాతీయ భాషపై తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ డాక్టర్ శారదారాణి ఇలా అన్నారు. "అధికార భాషగా ఆంగ్లానికి ఇచ్చిన గడువుగింకా రెండు రోజుల్లో ముగుస్తుంది. నాయకులు తమ మాట నిలుపుకొని జాతీయ భాష అయిన హిందీకి ఉచిత స్థానం ఇవ్వాలి. ఆంగ్ల భాష లేకపోతే దేశం విడిపోతుందని కొందరు అంటున్నారు. ఇది చాలా తలవంపులైన విషయం. ఇంగ్లీషు రాకముందు దేశం వర్ధిల్లలేదా? మన భాషలన్నిటికీ సంస్కృతమే తల్లి భాష. హిందీ కూడ పరాయి భాష కాదు. అదీ మన సంస్కృతంలోనిదే. ప్రపంచంలోని విదేశాలు మన హిందీని గౌర విస్తే మనం మాత్రం ఆంగ్లంలో వ్యవహారాలు నడుపుకోవడం అవమానకరం కాదా?" అని అన్నారు.

తీర్మానాన్ని బలపరుస్తూ శ్రీమతి హైమవతీదేవి యిలా అన్నారు.

"హిందీవలన దక్షిణాదిపై ఉత్తరాదివారి ఆధిపత్యం ఏర్పడుతుందనే వాదం సరికాదు. తెలుగులో మాండలిక భేదాలు లేవా? అట్లే భారతీయ భాషల సన్నిహిత సంబంధం కూడా ప్రతిదేశమూ తన గొప్ప తనాన్ని రుజువుచేసుకోవాలంటే తన స్వభాషలోనే వ్యవహారాలు జరుపుకోవాలి. లేకుంటే అది అవమానం పాలుగాక తప్పదు. భాష రాకపోతే ఆత్మీయత ఉండదు. ఐక్యత ఉండదు. కాబట్టి మన దేశ భాషలలో ఒకటైన హిందీని స్వీకరించడమే మన కర్తవ్యం. మూర్ఖంగా ఆంగ్లేయులను మనం అనుకరించడం పోవాలి. వారు 'హైహిల్సు వేసుకున్నారని మనం వేసుకుంటే జారి పడకతప్పదు. ఇప్పటికే 18 సంవత్సరములు వ్యర్థమైనాయి. ఇప్పుడన్నా జాగ్రత్తపడి భావితరాలవారినైనా బాగుపడనివ్వండి"

అనంతరం అధ్యక్షులు శకుంతలానయ్యర్ ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "భారతదేశం గూర్చి ఆలోచిస్తే మరచిపోదామన్నా మరచి పోలేని సంఘటనలు ఈనాడు గుర్తుకువస్తున్నాయి. హిందూ మహిళను ఈ అత్యాచారం నుండి రక్షించే ఉపాయ మేమీ లేదా? హిందూనారి అన్నపూర్ణయే కాదు; దుర్గ కూడా. ఈ విషయం గుర్తించి అన్ని పనులలోకి దేశరక్షయే ప్రధాన కర్తవ్యంగా గుర్తించి వ్యవహరించాలి. భార్యగా, తల్లిగా, గృహిణిగా తనకు గల స్థానాన్ని అర్థం చేసుకొని, సేవ చేసేవారే చేయించుకొనే వారికంటే గొప్పవారని గుర్తించి, ఉయ్యాలలూపే చేయే ప్రపంచాన్ని పాలించే చేయిగా గమనించి, సేవా, త్యాగము ప్రేమలను అలవర్చుకోవాలి. నేడు స్త్రీకి అధికారం ఉన్నది. దానిని వినియోగించాలి. అంతా పూర్వజన్మ సుకృతమని నమ్మి ఊరుకోవటం పొరపాటు. మన జీవన మార్గం మన చేతిలోనే ఉన్నది. దీనిని విజయవంతం చేసుకొనే బాధ్యత మనమీద ఉన్నది" అని అన్నారు.

అనంతరం శ్రీమతి ఎ.పర్వతవర్ధని కేరళలోని ఏకైక జాతీయ పక్షమైన జనసంఘం యెన్నికలలో పోటీచేసే సందర్భంగా ఉదారంగా మహిళలు విరాళాలివ్వాలని కోరారు.

తదనంతరం కాకినాడకు చెందిన 4 సంవత్సరముల బాలుడు మర్రివాడ విశ్వేశ్వర్ చైనా దురాక్రమణపై చక్కని బుర్రకథ చెప్పారు.

శ్రీమతి జయప్రదాదేవి వందేమాతరం గానం చేశారు.

– 8.2.1965 జాగృతి

సంస్కృతానికి పెద్ద పీట

విజయవాడ జనసంఘ్ మహాసభలలో భాషా విధానం గురించి పార్టీ ఒక తీర్మానం ఆమోదించింది. సంస్కృతానికి సముచిత గౌరవం ఇవ్వాలని ఆనాడు పార్టీ గట్టిగా అభిప్రాయపడింది. అలాగే ఆంగ్లాన్ని ఇంకా ఆరాధించడం సరికాదని కూడా దేశ ప్రజలకు పిలుపునిచ్చింది.

భారతదేశపు జాతీయభాషగా పిలిచే గౌరవం ఒక్క సంస్కృతానికే చెందుతుంది. అది ఒక చారిత్రక సత్యం. సామాన్య ప్రభుత్వ వ్యవహారాలకై కేంద్రంలో హిందీని ప్రాంతాలలో ఆయా ప్రాంత భాషలను వాడినప్పటి కిని, ప్రత్యేక ఉత్సవాలు, లాంఛనమైన సందర్భాలలో సంస్కృతాన్నే ఉపయోగించవలసి వుంది. ఆకాశవాణి ద్వారా సంస్కృత కార్యక్రమాలు గూడా ఏర్పాటు చేయాలి. దురదృష్టవశాత్తూ ఇంతవరకు భారతీయ భాషలతో పరిపాలన నిర్వహించుట గూర్చి ప్రభుత్వపు ఏర్పాట్లు ఇంకా అసంపూర్ణంగా వున్నాయి. ఈ మార్పువల్ల తమ ఉద్యోగాల్లో అభివృద్ధికి ఆటంకం రావచ్చునని కొందరు అపోహపడు తున్నారు. ఇలాంటిదే జరుగుట కవకాశం ఇవ్వమని జనసంఘం ప్రజలకు హామీ యిస్తున్నది. అదేవిధంగా ప్రతివారూ తమ విధులను నిర్వర్తించడానికి తగునట్లు సంసిద్ధులై వుండాలని జనసంఘం ఆశిస్తున్నది.

ఇంగ్లీషు భాషా శృంఖలాల నుండి ప్రభుత్వాన్ని విముక్తి చేయడానికి పోరాడటం ప్రజల కర్తవ్యం. ఈ పోరాటంలో జనసంఘం అగ్రగామిగా ఉండటానికి నిర్ణయించుకున్నది. కేంద్ర పరిపాలనా వ్యవహారంలో హిందీని, ప్రాంత ప్రభుత్వాలు తమతమ రంగాలలో ప్రాంతీయ భాషలను ఉపయోగించేటట్లు చేయడం జనసంఘ కార్యకర్తల కర్తవ్యం అని పిలుపునిచ్చింది.

– జాగృతి, 1.2.1965

స్వాగతం

... నేడు జరుగుతున్న ఈ జనసంఘ మహాసభలలో భవిష్యత్తుకు సంబంధించిన అమూల్య కార్యప్రణాళిక ఒకటి రూపొందబోతున్నది.

నేడు దేశంలో అనేక రకములైన రాజకీయ సిద్ధాంతములు వ్యాప్తిలో ఉన్నాయి. జాతీయ సంస్కృతికి సన్నిహితముగా ఉంటూ వచ్చిన గాంధేయ దృక్పథము బలహీనపడిపోవడంతో దేశంలో విదేశీ దృక్పథం, విదేశీ సిద్ధాంతాలు మాత్రమే ప్రధానములుగా కానవస్తున్నాయి. నాడు విదేశీ దాస్యము వ్యాపించియున్నట్లే నేడు విదేశీ భావదాస్యము వ్యాపించి ఉన్నది. ఈ స్థితిలో జనసంఘం ప్రతిపాదిస్తున్న సిద్ధాంత కార్యప్రణాళికలు ప్రత్యేక ప్రాముఖ్యత వహిస్తున్నాయి.

ఈ గడ్డ పుట్టి, వికసించి, ఈ దేశమును శోభింపచేసిన సంస్కృతి ఆధారంగా ఆధునిక యుగ రాజకీయ వ్యవస్థకనుగుణ్యంగా రచించిన సిద్ధాంతమిది. గడచిన వందల సంవత్సరాల చరిత్రలో మన జీవన విధానానుగుణ్యమైన రాజకీయ సిద్ధాంత వ్యాఖ్యానముగాని, క్రోడీకరణ గాని జరగలేదు. మొదటిసారి అట్టి పని ఈ మహాసభలలో జరుగుతున్నది. చతుర్విధ పురుషార్థయుక్త, ప్రగతిశీల, ఏకాత్మ మానవతా వాదము (మొదట ఇలాగే పిలిచారు) ఇక్కడ రూపుదిద్దుకుంటున్నది. నాడు ఇక్కడ స్వరాజ్య సంబంధమైన కార్య ప్రణాళిక అవతరిస్తే (1921లో భారత జాతీయ కాంగ్రెస్ సభలు విజయవాడలోనే జరిగాయి. దాని ప్రస్తావన ఇది) నేడు స్వధర్మ రాజ్య సంబంధమై కార్యప్రణాళిక అవతరిస్తున్నది.

జనసంఘం జన్మించి నేటికి 12 సంవత్సరాలైంది. ఇంతవరకు విశిష్టమైన జాతీయ దృక్పథంతో అనేక తీర్మానాలు, ఎన్నికల ప్రణాళికలు ప్రజల ముందు ఉంచుతూ వచ్చింది. అయితే వీటిన్నిటికి ప్రాతిపదికగా ఉంటున్న భావనా రీతిని, ఆలోచనా విధానాన్ని సిద్ధాంతరూపంగా ప్రతిపాదించడం జరగలేదు. ఆ పని నేడు జరుగుతున్నది. అందువల్ల ఈ మహాసభలు జనసంఘ చరిత్రలో అతి ముఖ్యమైనవి.

జాతీయ జీవన సిద్ధాంతము శూన్యమై ఉన్నదశలో ఆ శూన్యమును విదేశీ శక్తులు ఆక్రమించయత్నించాయి. ఒక మేరకు అమాయక ప్రజల మధ్య కొంత స్థావరం కూడా కల్పించుకున్నాయి. ఈ విషయంలో ఆంధ్రలో– ముఖ్యంగా విజయవాడలో– మరీ నిజం. నేడు విజయవాడ పౌర జీవనాన్ని పరిశీలిస్తే(ఆంధ్ర పౌర జీవనం కూడా) అది ఒక ప్రక్క కొందరు (కాంగ్రెసు) పెత్తందార్ల, రెండవ పక్క కమ్యూనిస్టు మేస్త్రీలకు మధ్య గిలగిల్లాడడం కనిపిస్తుంది. ఈ పెత్తందార్లు ఆదర్శశూన్యులై, అవకాశవాదులై, నిరర్థకులై ఉన్న సమయంలో... విదేశాలకు బంట్ల వలె పని చేసే కమ్యూనిస్టు దళారులదే పైచేయి కావడం కూడా కనిపించక పోలేదు. ఈ మేస్త్రీల చర్యలతో పౌర జీవనం భ్రష్టమై, భీతావహమై పోవడం కూడా జరుగుతూ వచ్చింది. ఇటీవల విజయవాడలో పెకింగ్, మాస్కో ముఠాలు పోటీ పడి జరిపిన దహనకాండ, వారి చర్యలనరికట్టజాలని నగర బలహీన పరిస్థితి ఇందుకు పెద్ద ఉదాహరణ. ఇట్టి స్థితిలో స్వధర్మ నిష్ఠావేశులైన యువశక్తి ధార్మిక భావవ్యాప్తి, ధర్మ రాజ్యానురక్తులగు నేతా గుణముగల జనసంఘపు అఖిల భారత మహా సభలు పౌర జీవనంలో నూతన చైతన్య హేతువులగునని ఆశిద్దాం.

(జాగృతి, 25.1.1965, సంపాదకీయంలోని కొన్ని భాగాలు)

దేశం స్వాతంత్ర్యమైతే రాజకీయ వ్యవస్థలో ఎలాంటి విలువలు? అభివృద్ధికి కొలమానం ఏది?

ఈ మౌలిక ప్రశ్నలకు భారతీయతతో కూడిన స్పష్టమైన సమాధానాలు ఇచ్చిన ద్రష్ట దీనదయాళ్ ఉపాధ్యాయ. ఆయన ఏకాత్మ మానవ దర్శనం దేశానికి సమగ్ర పథం చూపింది. వ్యక్తి, సమాజం, ప్రకృతి, సంస్కృతి ఇవన్నీ విడదీయలేనివని, వీటిలో ఏ ఒక్కటి బలహీనపడినా దేశమూ బలహీన పడుతుందన్న సూత్రం మీద ఆయన తత్వం నిర్మితమైంది.ఇదే దృక్పథం నేడు ప్రధాని నరేంద్ర మోదీ పాలనకు ఆలంబనగా నిలిచింది.

దీనదయాళ్

సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలు ఉండాలన్నది మన ధర్మ శాస్త్రాల మర్మం. ఆ శాస్త్రాల భావనకు నేటి రూపమే, అంటే ప్రతి పౌరుడి జీవితం మెరుగు పరచడమే దీనదయాళ్ సిద్ధాంతసారం. అభివృద్ధిని కొంత మందికి మాత్రమే పరిమితం చేయడం, లేదా వాటి ఫలాలు కొందరికే చెందడం సరైనది కాదని అన్నారు.

అభివృద్ధి అంటే పేదవాడి ఇల్లు వెలుగులు చిమ్మడం.

అభివృద్ధి అంటే ప్రతీ వ్యక్తి గౌరవప్రదంగా జీవించడం.

ఈ మాటలే ఇవాళ నరేంద్ర మోదీ పాలనలోని వివిధ విధానాలలో ప్రతిబింబిస్తున్నాయి.

- జన్‌ధన్ యోజన ద్వారా బ్యాంక్ వ్యవస్థలో చేరని కోట్ల మందికి ఖాతాలు
- ఉజ్జ్వల గ్యాస్ పథకం ద్వారా తల్లి, చెల్లెళ్ల ఆరోగ్య రక్షణ
- ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదలకు అత్యుత్తమ వైద్యసేవల అందుబాటు
- స్వచ్ఛభారత్ ద్వారా గ్రామాల్లో, పట్టణాల్లో పరిశుభ్రతలో భారీ మార్పు
- ఉచిత రేషన్ పంపిణీ ద్వారా ఆహారభద్రత

ఏకాత్మ మానవ దర్శనం @ 60

చింతన – నరేంద్ర మోదీ పాలన

ప్రతి పథకం వ్యక్తి జీవితాన్ని నేరుగా ప్రభావితం చేస్తోంది.

ఇదే దీనదయాళ్ ఆశించినది. ఆయన సిద్ధాంతం ప్రతిపాదించినది.

గ్రామాలు స్వయంసమృద్ధి ద్వారా దేశం నిలబడుతుందనీ విశ్వసించారు దీనదయాళ్, గ్రామాలే భారత్‌కు బలమని అన్నారు. దేశం ముందుకు సాగాలంటే గ్రామం పురోగమించాలని విశ్వసించారు.

నేడు మోదీ ప్రభుత్వం కూడా గ్రామాభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యమిస్తోంది.

- రైతుల కోసం PM కిసాన్
- గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి
- SHG మహిళలకు రుణ సహాయం
- వోకల్ ఫర్ లోకల్ ద్వారా గ్రామీణ ఉత్పత్తులకు మార్కెట్
- డిజిటల్ సర్వీసులు గ్రామాలకే చేరడం....

అన్నీ గ్రామం స్వయం సంపూర్ణంగా ఎదగడానికి దోహదం చేస్తున్నాయి.

దీనదయాళ్ గారి మాటల్లో: 'దేశం హృదయం గ్రామాల్లో ఉంది.'

భారతీయ సంస్కృతిని దీనదయాళ్ దేశ శక్తిగా చూశారు.

మోదీ పాలనలోనూ అదే భావన స్పష్టంగా కనిపిస్తుంది.

- యోగా అంతర్జాతీయ దినోత్సవంగా గుర్తింపు పొందడం
- భారతీయ సంప్రదాయ వైద్య పద్ధతులకు మద్దతు
- ప్రపంచ వేదికలపై భారతీయ విలువలను గౌరవించడం
- జాతీయ భద్రత, సరిహద్దుల రక్షణలో స్పష్టమైన నిర్ణయాలు

ఈ కార్యక్రమాలన్నీ భారతీయతను బలంగా నిలబెడుతున్నాయి.

దేశమంటే ఆర్థికంగా, బలీయంగా ఉండాలన్నదే దీనదయాళ్ దృష్టి. అలాంటి స్వదేశీ భావనకు ఆత్మనిర్భర భారత్ ప్రతిరూపం. ఆర్థికవ్యవస్థలో స్వతంత్రంగా నిలబడి ముందుకు సాగడం ముఖ్యం అన్నారు దీనదయాళ్.

ఆత్మనిర్భర భారత్ కూడా అదే ధోరణికి ఆధునిక రూపం.

- దేశీయ పరిశ్రమలకు ప్రోత్సాహం
- రక్షణ రంగంలో స్వీయ ఉత్పత్తి
- స్టార్టప్‌లకు మద్దతు
- దేశీయ తయారీ కంపెనీల అభివృద్ధి

ఇవి భారత ఆర్థికవ్యవస్థను బలోపేతం చేస్తున్నాయి.

సమాజంలో సమానత్వం – అంతిమ లక్ష్యం

దీనదయాళ్ ఎవరూ వెనుకబడకూడదని చెప్పారు.

నేడు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ముఖ్య ఉద్దేశం కూడా అదే.

- పేదలకు ఇళ్లు
- మహిళలకు ఆర్థిక స్వావలంబన
- యువతకు నైపుణ్యాల అభివృద్ధి
- వ్యాపారం చేయాలని కోరేవారికి ఆర్థిక సహాయం అంటూ ప్రతి వర్గానికి అవకాశాలు అందుతున్నాయి.

దీనదయాళ్ ఆలోచనలంటే ఒక దేశంగా భారత్ నిర్మాణానికి స్తంభాలు.

ఆయన చెప్పిన విలువలు, మార్గదర్శకాలు ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో మరింత బలపడుతున్నాయి.

వ్యక్తి అభివృద్ధి
గ్రామాభివృద్ధి
జాతీయ గౌరవం

స్వీయనిర్భరత ద్వారా నూతన భారతం దిశగా సాగుతోంది జాతి.

ఈ సమీకరణ దీనదయాళ్ కలలకు, ఆశయాలకు నేటి భారతం సమీపిస్తున్నదని స్పష్టంగా చూపిస్తుంది.

ఏకాత్మ మానవ దర్శనం జాతి ముందుకు వచ్చి సరిగ్గా 60 సంవత్సరాలు. ఈ సందర్భంగా ఆనాటి స్ఫూర్తి , మార్గదర్శనం వల్ల సాధిస్తున్న పురోగతి నెమరువేసుకోవలసిన అవసరం ఈ తరానికి ఉంది. తద్వారా జాతి మరింత పురోగమిస్తుంది. అరమరికలు అధిగమించే ఆస్కారం లభిస్తుంది. కాబట్టి ఆనాటి భావన కళ్లకు కట్టినట్లు నేడు అదేరూపంలో, అదే నేల మీద కార్యక్రమం జరుగు తున్నది. ఈ మహత్తర చారిత్రక ఘట్టంలో అందరూ భాగస్వాములు అవ్వాలన్నదే మా ఆకాంక్ష.

నాగోతు రమేష్‌నాయుడు
బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (ఏపీ)

అన్ని విధాలా

ప్రాచీన మహర్షులు మారుమూల అడవులలో నిరాడంబరంగా చెట్ల క్రింద కూర్చొని మానవాళికి మహత్తర సందేశాలిచ్చారని ప్రశంసాత్మకంగా పేర్కొనడం మామూలు.

ఆధునిక యుగంలో మహోన్నత సౌధాలలో. ఆధునిక పరికరాలతో కోట్ల ఖర్చుతో ఆడంబరాలుంటే తప్ప ప్రజారంజకమైన ఆలోచనలు ఉద్భవించడానికి, ప్రజలకు అందీయడానికి సాధ్యంకాదని పలువురి అభిప్రాయం. అది సరికాదని నిరూపించాయి ఈ 23, 24లలో విజయవాడలో జరిగిన 12వ అఖిలభారత జనసంఘ మహాసభలు.

అన్నివిధాల స్వీయ సమాజానుగుణ్యము, స్వదేశీయము, దేశానికి, మానవాళికి కూడా శ్రేయస్కరమైన ఏకాత్మ మానవతావాద ప్రబోధం ప్రవచింపబడ్డది, నిరాడంబరమైన ఆ పందిళ్ళనుండి. జనసంఘానికి ఆర్థిక దృక్పథమే లేదని, రాజకీయంగా కశ్మీర్, దేశరక్షణ మున్నగు విధానాలు తప్ప సమగ్రమైన తత్వమే లేదని దేశంలో ప్రముఖులు విచిత్ర ప్రచారాలు చేస్తుంటారు. వారి ఉద్దేశం ప్రకారం భారతీయ సంస్కృతిలోనే అది లేదని, అందువల్లనే ఏ సోషలిజాన్నో, కమ్యూనిజాన్నో, కాపిటలిజాన్నో – దేనినో ఒకదానిని విదేశాలనుండి అరువు తెచ్చుకుంటే తప్ప గత్యంతరంలేదని వారి విశ్వాసము, ప్రచారాలున్ను. ఈ నిరంతర ప్రచారాలమధ్య నలిగిపోయిన ప్రజానీకానికి కూడా మనస్సుల్లో అవే ప్రభావాలు నాటబడ్డాయి. ఏ ఆర్థిక విషయాన్ని చూచినా వారు సోషలిస్టు, కాపిటలిస్టు కొలబద్దలలో తప్ప అన్యంగా ఆలోచించలేని దుస్థితి. స్వతంత్రంగా ఆలోచించడమే సాధ్యంకాని పరిస్థితి. పైగా మానవ జీవితమనేది సమగ్రము, విస్తారమునైనట్టిదని, అది కేవలము ఆర్థికము కాదని ఊహించడం కూడా విపరీతమని భావించే పరిస్థితి దేశంలో ఉంది. ఈ పరిస్థితుల మధ్య, వీటన్నిటికి అతీతంగా, స్వతంత్రంగా, స్వీయవిజ్ఞానంపై మానవ సుఖానంద లక్ష్యసాధనకు వీలైన మంగళప్రదమగు సిద్ధాంతము ప్రతిపాదించిన ఖ్యాతి జనసంఘానిది. స్వతంత్ర సిద్ధాంతంలో విశ్వాసం సడలినవారికి ఉత్తేజకరమిది. మానవుని సర్వాంగీణ వికాసం ప్రధాన లక్షణంగాగల సిద్ధాంతం కన్న విజ్ఞుడైన మానవుడు స్వాగతించదగిన దేముంటుంది?

అయితే ఒక సిద్ధాంతం ప్రతిపాదించినంత మాత్రాన ప్రజలలో విశ్వాసం నెలకొనడం సాధ్యం కాదు. దానిని అమలుచేయగల నేతృత్వం, జనశక్తి, కార్యదక్షత సమాజం ఆశించడం సహజం. విజయవాడ మహాసభలలో సమాజం దీనిని కూడా ప్రత్యక్షంగా వీక్షించగల్గింది.

అన్నిరకాల చర్చలు ప్రజల సమక్షంలో జరిగాయి. ప్రతినిధుల శక్తి సామర్థ్యాలు, ఆలోచనాశక్తి, ఆసక్తి స్పష్టంగా దర్శించే అవకాశం కల్గింది. రెండురోజుల సిద్ధాంత చర్చలో పద్మాసనాసీనులై చర్చలకు నేతృత్వం వహించిన శ్రీ దీనదయాళ్, శ్రీ బచ్‌రాజ్ వ్యాస్ ప్రభృతులు దేశభవిష్యత్ నాయకత్వానికి సంబంధించి ఆశ, విశ్వాసం కల్గించారు.

సిద్ధాంతము, నేతృత్వము మాత్రమే సమాజంలో విజయసాధనకు చాలవు. కార్యనిర్వహణా శక్తి, సంఘటనా శక్తి గల వ్యవస్థా స్వరూపం కూడా అత్యవసరం. విజయవాడ జనసంఘ మహాసభలు అందుకు గూడా సాక్ష్యంగా నిలచాయి. సాధన సంపత్తి గాని, ప్రభుత్వ యంత్రాంగంగాని, ధనపురాశులుగాని అందుబాటులోలేని జనసంఘం స్వశక్తిమీద ఆధారపడి, కార్యకర్తల కార్యకర్తృత్వం మీద, భక్తిశ్రద్ధల మీద, క్రమశిక్షణమీద ఆధారపడి ఇంతటి బ్రహ్మాండమైన మహాసభలను "సెభాష్" అనిపించుకు నేలా నిర్వహించడం ప్రజలలో విశ్వాసాన్ని ఇనుమడింపజేయడం అత్యంత సహజం. లక్షలు లేనిదే ఆడంబరంలేనిదే ప్రజల నాకర్షించలేమనే ప్రవృత్తికి వీరు సవాలుగా నిలిచారు. రుజువుచేశారు. ప్రశాంత గంభీర వాతావరణానికి లక్షలు అవసరంలేదని నిరూపించారు. కళ, అలంకారము అనేవి అన్నిస్థాయిలలోను అవసరమైనవే. అవి అనువైన వాతావరణం నెలకొల్పుతాయి. అయితే అవన్ని ధనాన్ని విచ్చలవిడిగా వాడినందువల్ల మాత్రమే రావని, పరిమితమైన వ్యయంతో శోభనంతా తెచ్చుకొనవచ్చునని చూపించారు కార్యకర్తలు. శోభకు తరుగులేకుండా, ఆడంబరానికి అవకాశం లేకుండా భారీఎత్తున మహాసభలు నిర్వహించే చాకచక్యం వీరిదేననిపించుకున్నారు.

మహాసభలలో తరచు సౌకర్యంగాని ఇబ్బంది గాని కల్గించేది వ్యవస్థ. కాంగ్రెసు వంటి సంస్థలలో సౌకర్యం కోసం భారీ వ్యవస్థ నెలకొల్పుతుంటారు. కాని తరచు అని ఇబ్బందిగా తయారవడం మామూలు. క్రమశిక్షణ, బాధ్యతాయుతత్వం ఉన్న పక్షంలో పరిమితమైన చక్కని వ్యవస్థ అపరిమిత సౌకర్యాన్ని చేకూర్చగలదని నిరూపించారు కార్యకర్తలు.

ఇవన్నీ ఒక ఎత్తు ప్రజలందరిని భారీ ఎత్తున ఆకర్షించగలగడం ఒక ఎత్తు. విస్తారమైన సంఖ్యలో ప్రతినిధులు వచ్చి, అందరూ అన్ని కార్యక్రమాలలో పాల్గొనడం, ఆ కార్యక్రమాలు సమగ్రంగా ఉండడం ప్రజల నాకర్షించడంలో అత్యవసరం. 8 వేలమంది ప్రతినిధులు ఒకచోట చేరి సున్నితంగా ప్రజావ్యవహారాలు నిర్వహిస్తున్నప్పుడు మరి 40 వేల మంది ఆసక్తితో పాల్గొనడం ఆశ్చర్యమేమీలేదు. ఒక్క నెహ్రూ వస్తే లక్షమంది ప్రజలు గుమికూడవచ్చు. కాని నెహ్రూ వలె అనంత ప్రచారం పొందిన వ్యక్తి లేకుండా ప్రజలింత ఆసక్తితో వచ్చారంటే అందుకు కారణం సభలో కార్యకలాపాలేనవాలి. సభా కార్యకలాపాలలో ఒక్క సిద్ధాంత విషయమేగాక, వివిధ దేశ సమస్యలయెడ ఆ సిద్ధాంతపు అన్వయంతో కూడిన విపులమైన తీర్మానాలు ప్రసంగాలు ప్రజల ఆసక్తిని చూరగొన్నాయి. ఒకప్పుడు ప్రజలకు శక్తి, ఉత్సాహం, సామర్థ్యాల ప్రదర్శనంకూడా అవసరమవుతుంది. 23 మధ్యాహ్నం జరిగిన ఊరేగింపు ద్వారా ఆ పని జరిగింది. అయితే యిలాంటివన్నీ జరుగుతున్నప్పుడు ఇలా జరుగుతున్నాయని ప్రజలకు తెలియడమంటూ జరగనిదే వారు ఇటువైపు చూడడం జరగదు. దేశకార్యకలాపాలకు సంబంధించి నేడు జరుగుతున్నదదే. పత్రికాలోకం కాంగ్రెసు. కమ్యూనిష్టు శక్తులు తప్ప దేశంలో మరే శక్తి లేనట్లు, మరే నేతృత్వమూ లేనట్లు నిత్య వ్యవహారం జరపడం మన దేశంలో మామూలు. కాని ఈ సభల సందర్భంలో పత్రికలు ప్రత్యక్షంగా

(జాగృతి, ఫిబ్రవరి 1, 1965, సంపాదకీయం)

చారిత్రకం

ఏకాత్మ మానవ దర్శనం @ 60

పరిశీలింప నిశ్చయించాయి. ప్రతి చిన్న చర్చను, ఏర్పాటును పరిశీలించాయి. ప్రజల ముందుంచాయి. జనసేవలో పత్రికలు నిర్వహించిన ఈ పాత్ర కూడా ప్రజలు జనసంఘాన్ని పరిశీలించడంలో పేర్కొన దగినట్టిది.

అలా పరిశీలించడానికి జనం ముందుకు వచ్చినప్పుడు సంస్థ మంచిచెడ్డలను గమనించే అవకాశం పూర్తిగా కల్గింది. జనసంఘాన్ని గురించి ప్రజలింతవరకు వ్యతిరేకుల మాటల ద్వారా అర్థం చేసుకొనజొచ్చారు. ఫలితంగా అనేక అపార్థాలు వారి మనస్సుల వ్యాపించడం సహజం. పూర్వాపరములతో నిమిత్తంలేని వార్తలు, శీర్షికలు చదివినప్పుడు కలిగే భావాలు సంస్థ సమగ్ర అవగాహన కాజాలదు. ఈ సభల దర్శనంతో అనేక అపోహలు తొలగే అవకాశం కల్గింది. 'ఆర్థిక విధాన రాహిత్యం, పాక్ చైనాల యెడ యుద్ధోన్మాదం, ముస్లింల యెడ అనహసం, కమ్యూనలిజం, హిందీ పిడివాదం, ఫాసిజం, మూఢాచారాలు ఇత్యాదిగా జనసంఘానికి సంబంధించి వ్యతిరేకులు, ప్రచారాలు చేశారు. కాని ఈ సభలు వీక్షించినప్పుడు, అచటి వాస్తవికత, హేతువాదం, సరసత్వం, విశాలభావన, మేధాశక్తి మున్నగునవి చూచినప్పుడు ఈ దురభిప్రాయాలన్ని పటాపంచలై కనువిప్పుకల్గడం జరిగింది.

అలాగే దీని శక్తి ఉత్తర భారతానికి పరిమితమని, దక్షిణభారతంలో దీనికి అవకాశాలు శూన్యమని కూడా వ్యతిరేకులు ప్రచారాలు చేశారు. ఈ సభలను చూస్తే ప్రతినిధులకుగాని, ఊరేగింపులోగాని అత్యధిక భాగం దక్షిణ భారతీయులది కావడం కనిపిస్తుంది. జనసంఘు ఉత్తర, దక్షిణ విభజనతో ఆలోచించని మాట వాస్తవం. కాని అలా ఆలోచించేవారికి సైతం ఇచట చక్కని సమాధానం లభించింది.

అయితే ఇచట జరిగిన నిర్ణయాలు. ఆలోచనలు, తీర్మానాలు మున్నగునవి అన్నీ విన్న ప్రతివారూ ఏకీభవించారనిగాని, ఏకీభవిస్తారనిగాని భావించడమూ పొరపాటే. ఒక్కొక్క పౌరుడు ఒక్కొక్క స్వయం సంపూర్ణుడైన వ్యక్తి. అనేక కారణాలవల్ల అతడికి నిశ్చితమైన అభిప్రాయాలుండవచ్చు. ఆ అభిప్రాయాలకు ఈ తీర్మానాలు విభిన్నంగా ఉండవచ్చు, ఆ అభిప్రాయ భేదాలు ప్రజాస్వామ్యంలో సహజమైనవి. మన్నింపదగినవిన్నూ. అలాగే జనసంఘాన్ని గురించి పూర్వం అంతకు ఏర్పడిన పొరపాటు అభిప్రాయాలు కొన్ని కొన్ని పటాపంచలై ఉండక పోవచ్చు కూడా. అందులో కూడా విపరీతం లేదు. జాతీయభాషా వికాసం వంటి అంశాల విషయంలోగాని, విదేశీ శక్తులగు కమ్యూనిస్టు, పాక్ ఏజంట్లు, విదేశీ మిషనరీలు మున్నగు అంశాలలో నిర్మొహమాటమైన జనసంఘు వైఖరి విషయంలో గాని కొందరికి ఇంకా అసంతృప్తి

అలాగే దీని శక్తి ఉత్తర భారతానికి పరిమితమని, దక్షిణభారతంలో దీనికి అవకాశాలు శూన్యమని కూడా వ్యతిరేకులు ప్రచారాలు చేశారు. ఈ సభలను చూస్తే ప్రతినిధులకుగాని, ఊరేగింపులోగాని అత్యధిక భాగం దక్షిణ భారతీయులది కావడం కనిపిస్తుంది. జనసంఘు ఉత్తర, దక్షిణ విభజనతో ఆలోచించని మాట వాస్తవం. కాని అలా ఆలోచించేవారికి సైతం ఇచట చక్కని సమాధానం లభించింది.

మిగిలి ఉంటే ఉండవచ్చు. సంతుష్టీకరణే ఉత్తమ విధానమని భావించేవారూ ఉండవచ్చు. అలాగే మారిన ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా సర్వవిధాలా మన రక్షణశక్తిని పెంచుకొనడం అవసరమనేదీ కొందరి హర్షం పొందలేకపోవచ్చు. ఆలోచనా విధానంలో ఈ మాదిరి వైవిధ్యాలలో పెద్ద తప్పు ఏమీలేదు. విశాలమైన జాతిలో, ప్రజాస్వామ్యంలో ఇవి తప్పవు. సహజం కూడా. కాని ఈ మహాసభల సందర్శనంతో సమాజంలో దీనికి సంబంధించిన అవగాహన సామీప్యం పెరిగిందనేది మాత్రం నిస్సంశయం. జాతీయ ప్రజాస్వామ్యంలో కావల్సినదిదే. సమాజంలో ప్రతి ఒక్కరు జాతీయ ప్రజాస్వామ్య పక్షాలను, ఆ జాతీయపక్షాలను విచక్షణచేసి ఆలోచించగల్గడం, జాతీయపక్షాల యెడ ఆత్మీయతను పెంపొందించుకొనగల్గడం జాతీయ ప్రజాస్వామ్య శ్రేయస్సు దృష్ట్యా అత్యవసరం. ఈ అంశంలో జనసంఘము ప్రజలు మరింత సన్నిహితులు కావడంలో ఈ సభలు ఉపకరణాలైనాయనేది నిస్సందేహం.

ఈ విధంగా చూచినప్పుడు ఇలా ప్రతి విషయంలో ఈ మహాసభలు చారిత్రకం అవుతున్నాయి. అయితే ఇది చాలదు. ఈ పునాదులమీద చరిత్రను సృష్టించే బాధ్యత కార్యకర్తల మీద, ప్రజల మీద ఉంది. ★

ఒక కార్యక్రమంలో గురూజీతో పాటు పాల్గొన్న దీనదయాళ్ ఉపాధ్యాయ (మధ్యలో) అటల్ బిహారీ వాజపేయి

దీపకాంతిలో



విజయవాడ మహాసభలలో 'ఏకాత్మ మానవ దర్శనం' ప్రతిపాదిస్తూ..

భారతీయ జనతా పార్టీ నిబంధనావళి (రాజ్యాంగం)లోని 3వ అధికరణం ప్రకారం పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ రూపొందించిన ఏకాత్మ మానవ దర్శనాన్ని సంస్థ తన మౌలిక సిద్ధాంతంగా ప్రకటించుకుంది. కొన్ని శతాబ్దాలు దురాక్రమణదారుల పాలనలో ఉండి, శతాబ్దాల పాటు వాటికి వ్యతిరేకంగా జరిపిన పోరాటాల ద్వారా విముక్తమైన దేశం తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయమిది. దిగుమతి చేసుకున్న సిద్ధాంతాలతో, రాజకీయ ప్రయోగాలతో తల్లడిల్లుతున్న ప్రజానీకానికి ఆ నిర్ణయం గొప్ప సాంత్వన. భారతీయ జనసంఘ్ అనే రాజకీయ పక్షం భారతదేశంలో ఆవిర్భవించడం వెనుక విస్తృత నేపథ్యం ఉంది. తరువాత అదే భారతీయ జనతా పార్టీగా మార్పు చెంది, అధికారం చేపట్టడం వెనుక కూడా ఘనమైన భూమిక ఉంది. వాటి కల ఏకాత్మ మానవ దర్శనం. నాటి జనసంఘ్ గుర్తు దీపం. ఇవాళ్టి బీజేపీ గుర్తు కమలం. దీపం ఇచ్చిన ఏకాత్మ మానవ దర్శనం అనే వెలుగులో కమలం వికసిస్తున్నది.

అటల్ బిహారీ వాజపేయి, నరేంద్ర మోదీల నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అవే దేశంలో గుణాత్మకమైన మార్పునకు నాంది పలికాయి. ఇక్కడ విలసిల్లిన నాగరికత, రాజకీయ చింతన, విలువలు పునాదిగా స్వతంత్ర భారతదేశానికి అభివృద్ధి నమూనాలను స్వీకరించిన తొట్టతొలి ప్రభుత్వాలు అవి. ఆ నమూనాను ఇచ్చినదే ఏకాత్మ మానవ దర్శనం. దాని రూపశిల్పి పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జాతీయ విధానాలన్నింటిని దిగుమతి చేసుకున్న సిద్ధాంతాలు శాసించాయి. సుదీర్ఘ కాలం పాలించినప్పటికీ, తన రాజకీయ ఆదర్శం గాంధీజీయే అని చెప్పుకున్నప్పటికీ కాంగ్రెస్ ఆయన ప్రవచించిన హింద్ స్వరాజ్‌ను తన అభివృద్ధి పంథాకు ఏనాడూ నమూనాగా స్వీకరించలేదు. దేశ పునర్ నిర్మాణంలో భారతీయత పునాదిగా ఉండాలని హింద్ స్వరాజ్ సిద్ధాంతం ఆశించింది. నాటి, నేటి బీజేపీ ప్రభుత్వాలు పాలనకు ఏకాత్మ మానవ దర్శనాన్ని కేంద్ర బిందువుగా ఎంచుకున్నాయి. అభివృద్ధి అంటే ఆర్థికాభివృద్ధి మాత్రమే కాదు, మనిషి నైతిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక పురోగతి కూడా అని నమ్ముతుంది ఈ దర్శనం. ఆధునికత రూపురేఖలను సంప్రదాయమే నిర్దేశించాలని చెబుతుంది. ప్రపంచంతో పోటీ పడడం అనేది స్వావలంబనతోనే జరగాలని అంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే భారతీయ మూలాలతోనే దేశ నిర్మాణం సాగాలని కోరుతుంది. ఆ ఇద్దరు బీజేపీ ప్రధానుల ముఖ్య ఆశయాలు–గ్రామీణ, పట్టణ అంతరాల తొలగింపు; అంత్యోదయ, స్వావలంబన, సమగ్ర దేశ నిర్మాణం– ఏకాత్మ మానవ దర్శనం నుంచి వచ్చినవే. పౌరుడి ఆత్మ గౌరవం, కనీస వసతుల కల్పన ఆ సిద్ధాంతం ఇచ్చిన స్ఫూర్తి ఫలితమే.

భారతదేశం అంటే ప్రపంచ దేశాలకు ఒక కల్పన

పీవీఎన్ మాధవ్
బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ

కమల వికాసం

ఏకాత్మ మానవ దర్శనం @ 60

ఉంది. ఆ కల్పనకు మూలం మన చరిత్ర, సాంస్కృతిక వారసత్వం. ధర్మం పునాదిగా సాగిన జీవనం. విదేశీ పాలనలో సరే, స్వతంత్ర భారతదేశంలోను ఈ కల్పనకు గౌరవం దక్కకపోవడమే ఏకాత్మ మానవ దర్శన జననానికి కారణం. పాశ్చాత్య రాజకీయ చింతనలు– కమ్యూనిజం, సెక్యులరిజం, వ్యక్తివాదం (ఇండివిడ్యువలిజం) వంటి సిద్ధాంతాలను ముందుకు తెచ్చాయి. స్వతంత్ర భారత తొలితరం పాలకులకు ఈ 'ఇజా'ల మీద ఎనలేని భక్తిప్రపత్తులు ఉండేవి. భారత భవితవ్యం వీటితోనే తీర్చిదిద్దాలన్న భ్రమలు కూడా ఉండేవి. కానీ మనం పాశ్చాత్య సామ్రాజ్య వాదాలను నిరాకరిస్తున్నప్పుడు అక్కడి నుంచే దిగుమతి అయిన సిద్ధాంతాలను ఆశ్రయించడంలో అర్థం ఏమిటన్నదే పండిత్ దీనదయాళ్ ప్రశ్న. వాటి అనివార్యత మన భూమి మీద ఏమిటి అని ఆయన నిలదీశారు.

భారతదేశంలోని దాదాపు అన్ని రాజకీయ పక్షాల దృష్టి ఒకే విధంగా ఉండేది. ఆ పాశ్చాత్య ఇజాలను మనం ఆమోదించి తీరాలి. అంతకు మించిన ప్రత్యామ్నాయాలు లేవు. పాశ్చాత్యుల రాకతోనే మనలో జాతి భావన అంకురించింది. కాబట్టి మనది ఒక కొత్త జాతి. లేదా రూపొందుతున్న జాతి అనే ఆయా పార్టీల నిశ్చితాభిప్రాయం. కానీ చరిత్రను సమ్యక్ దృక్పథంతో చూసిన, సంస్కృతిని గౌరవ దృష్టితో వీక్షించిన భారతీయ జనసంఘ్, తరువాత భారతీయ జనతా పార్టీ ఈ సమాజాన్ని ఒక అజరామర, పురాతన వారసత్వం ఉన్న జాతిగా భావించాయి. నిజానికి భారతదేశంలోని సాంస్కృతిక జాతీయవాదం పాశ్చాత్యులు నిర్వచించే జాతిరాజ్యం కంటే పురాతనమైనదే కాదు, భిన్నమైనది. కాబట్టి వర్తమాన తరం చేయవలసినది, గుర్తించవలసినది మన పురాతన సంస్కృతీ సంప్రదాయాలు ప్రసాదించిన జ్ఞానంతోనే భావి భారతదేశాన్ని నిర్మించుకోవాలి. ఆ జ్ఞానమే భావిని తీర్చిదిద్దాలి.

జాతిని ఆవరించిన ఆత్మవిస్మృతి కారణంగా భావి భారత నిర్మాణానికి అనుసరించవలసిన చాలా పంథాలలో తడబాటు కనిపిస్తుంది. లోతుగా ఆలోచించకుండానే పాశ్చాత్య ఇజాలను స్వీకరించడం దాని ఫలితమే. కానీ అవి ఒకదానితో ఒకటి సంఘర్షిస్తూ ఉంటాయి. ఒక దేశంలో ఒక ఇజానికి ఉన్న అర్థం వేరొక దేశంలో మారిపోతూ ఉంటుంది.

కమ్యూనిజం చూడండి! ఇది ఒక దశలో ప్రపంచాన్ని శాసించింది. కానీ మనిషి ఆలోచనలను మొరటుబార్చింది. సాటి మనిషి మీద సమాజాల మీద ఉండవలసిన దృష్టిలో సున్నితత్వాన్ని నాశనం చేసింది. కారణం– హింసాపథమే పునాదిగా ఉన్న సిద్ధాంతమది. అదొక వైరుధ్యాల పుట్ట. దత్తోపంత్ ఠేంగ్డీ ఒక ఉపన్యాసం (కమ్యూనిజం– అపనీ హి కసౌటీ పర్)లో ఇలా చెప్పారు. అసలు కమ్యూనిజం అంటే ఏమిటో కమ్యూనిస్టులు తమతో తాము చర్చించుకోవాలన్నారు. చైనా వాళ్లది నిజమైన కమ్యూనిజం కాదంటుంది (నాటి) రష్యా. రష్యాది తప్పుడు తోవ అంటుంది చైనా. యుగోస్లోవియాది నిజమైన కమ్యూనిజం కాదని ఎలుగెత్తడానికి వీళ్లిద్దరూ ఏకమవుతారు. మన దేశంలో నంబూద్రిపాద్‌ను దారి తప్పిన కమ్యూనిస్టు అని డాంగే భావిస్తారు. ఈ ఇద్దరు చారు మజుందార్ నిజమైన కమ్యూనిస్టు కాదనడానికి ఏకమవుతారు. ప్రపంచ కార్మికుల ఐక్యతకు పిలుపునిచ్చిన కమ్యూనిస్టులు పార్టీలు రెండు కూడా ఏకం కాలేవు.

వీటన్నిటి సిద్ధాంతాలు కలిపిన పంచకూళ్ల కషాయాన్ని జాతి గొంతులో పోసే ప్రయత్నం మన తొలితరం స్వతంత్ర భారతదేశ రాజకీయ పక్షాలు చేశాయి. మానవుడి మీద వ్యక్తివాదం, సోషలిజాల దృష్టి ఏమిటి? ఆ దృష్టి పరస్పరం సంఘర్షిస్తుందన్నది వాస్తవం. వ్యక్తివాదాన్ని సోషలిజం శత్రువుగా చూస్తుంది. సోషలిజాన్ని వ్యక్తివాదం ప్రజా వ్యతిరేకిగా భావిస్తుంది. ఆ సిద్ధాంతాలు ప్రకృతి మీద మనిషి విజయమే ప్రధానంగా ఆశించాయి. కానీ మనం మనిషికీ, ప్రకృతికీ నడుమ పరస్పర గౌరవాన్ని ఆశిస్తాం. సమతౌల్యం అనివార్యమని అంటాం. అక్కడ రూపుదిద్దుకున్న సెక్యులరిజం ప్రజాజీవితానికి, దైవభావనకు సయోధ్య తేవడానికి బదులు భౌతిక వాదానికీ–మతానికీ, చర్చ్‌కీ– రాజ్యానికీ, మతానికీ– విజ్ఞానశాస్త్రానికీ మధ్య యుద్ధ వాతావరణాన్ని సృష్టించింది. ఇలాంటి వాతావరణాన్ని ఏనాడూ చూడని భారతదేశం మీద సెక్యులరిజాన్ని రుద్ది నిరర్థకమైన, అవాంఛనీయమైన వాతావరణాన్ని తెచ్చి

జ్యోతిప్రజ్వలన

ఆంధ్ర నాయకులు : గోపాల్ రావు ఠాకూర్, జూపూడి యజ్ఞనారాయణ, డీఎన్‌పీ రెడ్డిలతో దీనదయాళ్ జీ

పెట్టారు. వాళ్లు మధ్య పెట్టిన తీరులో ఆ సెక్యుల రిజంలో సర్వమత సమ భావన కూడా కనిపించదు. సరికదా, సాంస్కృతిక వారసత్వంతో వర్తమానానికి ఉన్న, ఉండవలసిన బలమైన బంధాన్ని అది నీరసపరిచింది. ఆఖరికి సెక్యులరిజం బుజ్జగింపు రాజకీయాలకు రాజపోషకురాలైంది.

ఈ తమాషాలోని విధ్వంసాన్ని, శుష్క విన్యాసాన్ని గమనించి ప్రతిఘటించడానికి ఉద్యమించిన సంస్థ ఆర్ఎస్ఎస్. ఆ సంస్థ అందించిన మహత్తర మేధావి దీనదయాళ్ ఉపాధ్యాయ మన చరిత్ర, మనదైన దృక్పథం ఆధారంగా ఒక ప్రత్యా మ్నాయం కోసం ఆలోచించారు. అందుకు ఆయనను సంకల్పించే టట్టు చేసినది భారతీయ జనసంఘ్. దీనదయాళ్ స్వీకరించిన ఈ మహత్తర కర్తవ్యంలో సహకరించ డానికి నాటి జనసంఘ్ నాయక శ్రేష్టులు, సోదర సంస్థల నేతలు, ఎందరో సాధారణ కార్య కర్తలు ముందుకు వచ్చారు. వారిలో దత్తోపంత్ ఠేంగ్డీ, ప్రభాకర్ పంత్, పట్వర్ధన్, ప్రొఫెసర్ జీబీ కానిట్కర్, రామదాస్‌జీ కలాస్కర్ వంటివారు ప్రముఖులు. ఈ కృషిని స్మరించుకునేటప్పుడు పూనా అభ్యాసవర్గ, (1959), గ్వాలియర్ అభ్యాస వర్గ (1964), సంఘ శిక్షావర్గ (1964) ప్రస్తావనకు రావాలి. ఆయా సమావేశాలలో దీనదయాళ్ తన సిద్ధాంత ముసాయి దాను ఏకాత్మ మానవతావాదం (ఇంటెగ్రల్ హ్యూమనిజం) పేరుతో చర్చకు పెట్టారు. తరువాత 1965 నాటి విజయవాడ జనసంఘ్ మహా సభలు పార్టీ మౌలిక రాజకీయ సిద్ధాంతంగా స్వాగతించాయి. తాను ఈ సిద్ధాంతంలో కొత్తగా ప్రవేశపెట్టినదేమీ లేదని విజయవాడలో పండిత్ దీనదయాళ్ సవిన యంగా చెప్పుకోవడం కనిపిస్తుంది. కానీ మన ధార్మికధారలోని, సాంస్కృతిక వారసత్వంలోని విషయాలను ఎలా ఒక ఆధునిక సమగ్ర రాజకీయ చింతనగా వారు ఆవిష్కరించారో, బానిసత్వం నుంచి బయటపడిన దేశానికి మార్గదర్శకంగా మలిచారో గమనించాలి.

విజయవాడ (1965) సభల తరువాత ఆ సిద్ధాంత మూలాల గురించి బొంబాయిలో

ఈ కృషిని స్మరించుకునేటప్పుడు పూనా అభ్యాసవర్గ, (1959), గ్వాలియర్ అభ్యాస వర్గ (1964), సంఘ్ శిక్షా వర్గ (1964) ప్రస్తావనకు రావాలి. ఆయా సమావేశాలలో దీనదయాళ్ తన సిద్ధాంత ముసాయిదాను ఏకాత్మ మానవతావాదం (ఇంటెగ్రల్ హ్యూమనిజం) పేరుతో చర్చకు పెట్టారు.

దీనదయాళ్ నాలుగు ఉపన్యాసాలు ఇచ్చారు. అవి చరిత్రాత్మకమైనవి. స్వతంత్ర భారత రూపురేఖల గురించిన కల్పన బాలగంగాధర తిలక్ 'గీతారహస్య', గాంధీజీ 'హింద్ స్వరాజ్'లలో చూడవచ్చు నంటారా యన. భారత జాతీయ కాంగ్రెస్, ఇతర పార్టీలు చేసిన తీర్మానాలలోను ఈ భావన కనిపిస్తుంది. కానీ అవి శతాబ్దాల బానిసత్వంలో భారతావనికి తగిలిన గాయాలను మాన్పడానికి ఉపకరించే స్థాయిలోనివి కావు. నాడు మొదట దేశాన్ని విదేశీ పాలన నుంచి విముక్తం చేయడమే ప్రధాన నినాదమైంది. తీరా స్వరాజ్యం వచ్చింది. ఒకటిన్నర దశాబ్దం గడిచినా పునర్నిర్మాణానికి మూల సూత్రం ఏదీ అవతరించ లేదు. పైగా విదేశీయులను పోరాడి పంపించేశాం. కాబట్టి జీవితాల మీద, ఆలోచనల మీద వాళ్ల ప్రభావం తగ్గిపోవాలి. అందుకు విరుద్ధంగా, పెరిగింది. అంధానుకరణ ఎక్కడికీ పోలేదు. వేదాలు, ఉపనిషత్తులు, గీత, పురాణాల సంగతి, కౌటిల్యుడి గురించి విస్మరించి, మిల్, హెగెల్, ఆడమ్ స్మిత్, మార్క్స్, ఏంగెల్స్ అంటూ పాశ్చాత్య తత్వవేత్తలను జపించారు. ఈ అసంబద్ధత గురించే దీనదయాళ్ జీవితమంతా మథించారు. ఏకాత్మ మానవ దర్శనాన్ని ప్రతిపాదించడానికి ముందు పాంచజన్య, రాష్ట్రధర్మ పత్రికలకు రాసిన వ్యాసాలలోను, రాష్ట్ర చింతన్, రాష్ట్ర జీవన్‌కి దిశా పుస్తకాలలోని వారి వ్యాసాలలోను, ఆర్ఎస్ఎస్ శిబిరాలలో ఇచ్చిన ప్రసంగాలలోను ఈ సిద్ధాంతం ఛాయామాత్రంగా దర్శనమిస్తూనే ఉంటుంది. దీనదయాళ్‌జీకి ప్రీతిపాత్ర మైన దైశిక్ శాస్త్ర (బ్రిషా తుల్ధారియా రచన) పుస్తకంలోను ఆ సిద్ధాంత ఛాయలు కనిపిస్తాయి.

1975-77 మధ్య దేశాన్ని అతలాకుతలం చేసిన దేశ రాజకీయ పరిస్థితుల దృష్ట్యా భారతీయ జనసంఘ్ పాత రూపాన్ని త్యాగం చేసి, కొత్త పాత్ర ధరించవలసి వచ్చింది. దేశమే సర్వోత్కృష్టం అని మనసావాచా నమ్మే జనసంఘ్ భారతీయ జనతా పార్టీగా అవతరించింది అందుకే. జనసంఘ్‌కు, బీజేపీకి నడుమ స్వల్ప మార్పులు ఉన్నా, ఏకాత్మ మానవదర్శనం విషయంలో దృష్టి మారలేదు. 1980లో ఏర్పడిన బీజేపీ 1985లో ఏకాత్మ మానవ దర్శనమే తమ మౌలిక రాజకీయ చింతనగా ప్రకటించుకుంది.

సిద్ధాంతానికి పెట్టిన పేరే ఆ చింతనలోని ఆత్మను మన ముందు ఉంచుతుంది. అది ఏకాత్మ మానవ దర్శనం. అది వ్యవస్థకీ, వ్యక్తికీ నడుమ సంఘర్షణను ఊహించదు. సృష్టించాలనీ అనుకోదు. వ్యవస్థకీ-వ్యక్తికీ; మనిషికీ-ప్రకృతికీ నడుమ కూడా ఏకాత్మను దర్శిస్తుంది. ఈ దృష్టినే మన సంస్కృతిలో ధర్మం అని గౌరవించుకుంటున్నాం.

అటల్‌జీ, మోదీజీ అందించిన ఎన్నో పథకాలు ఏకాత్మ మానవ దర్శనం స్ఫూర్తితో రూపు దిద్దుకున్నవే. ఆ సిద్ధాంతం వారి పాలన మీద చూపిన ప్రభావం నిరుపమానమైనది. అంత్యోదయ అన్నయోజన, సర్వశిక్ష అభియాన్, ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, జాతీయ రహదారుల అభివృద్ధి, కిసాన్ క్రెడిట్ కార్డ్స్, గిరిజన అభివృద్ధి మంత్రిత్వ శాఖ, వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన, సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన, ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన, పీఎం ఉజ్జ్వల్ యోజన, ఆయుష్మాన్ భారత్, ముద్రా యోజన, స్వచ్ఛభారత్, అటల్ పెన్షన్ యోజన, దీనదయాళ్ అంత్యోదయ యోజన, పీఎం కిస్మాన్ సమ్మాన్ నిధి, ఆత్మ నిర్భర భారత్, జల్‌జీవన్ మిషన్, విశ్వకర్మ యోజన.. ఇంకా ఎన్నో! ఇవన్నీ భావి భారతాన్ని క్రమపద్ధతిలో నిర్మిస్తున్న సంగతి తిరుగు లేని వాస్తవం. అందుకు నిదర్శనమే పార్టీకి దక్కుతున్న విజయాలు.

ఫోటోలు: 'జాగృతి' 19.02.1968 నుంచి

‘మానవ దర్శనం’ చేసిన మహనీయుడి దుర్మరణం

ఏకాత్మ మానవ దర్శనం @ 60

ఏకాత్మ మానవ దర్శనం చేసిన మహనీయుడి జీవితం విషాదాంతం కావడమే గొప్ప విషాదం. ఫిబ్రవరి 11, 1968న ఆ మహనీయుని భౌతిక కాయం వారణాసి సమీపంలోని మొగల్‌సరాయ్ రైల్వే స్టేషన్ వద్ద లభించింది. ఇప్పుడు ఆ స్టేషన్‌ను పండిత్ దీనదయాళ్ జంక్షన్ అని పిలుస్తున్నారు. ఆయన సీల్దా ఎక్స్‌ప్రెస్ రైలులో లక్నో నుంచి పట్నా వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. అప్పుడు ఆయన వయసు 51 సంవత్సరాలు. భరత్‌లాల్, రామ్ అవధ్ అనే ఇద్దరు ఆయన వద్ద నుంచి విలువైన వస్తువులు లాక్కుని బోగీ నుంచి నెట్టివేశారని నమ్ముతు న్నారు. ఆ రాత్రి 2.10కి ఆయన కనిపించకుండా పోయారు. తరువాత ఆయన భౌతికకాయం కనిపించింది. 58 ఏళ్లు గడిచినా ఆయన మరణ కారణాలు ఇంతవరకు స్పష్టం కాలేదు. ఈ హత్యో దంతం మీద నాటి కేంద్రం సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. వాళ్లు తేల్చినదేమిటంటే, చిల్లర దొంగలు ఆయన వద్ద ఏదో ఆశించి, ప్రతిఘటించే సరికి బోగీ నుంచి గెంటివేశారు. అప్పటికి ఆయన జనసంఘ్ అధ్యక్షుడు. అరెస్టయిన భరత్‌లాల్, రామ్ అవధ్‌లను కూడా సరైన సాక్ష్యాలు లేక హత్య ఆరోపణలను కోర్టు కొట్టి వేసింది. తరువాత ప్రజాగ్రహం, 70మంది పార్లమెంటు సభ్యుల డిమాండ్ మేరకు ప్రభుత్వం జస్టిస్ వైవీ చంద్రచూడ్ నాయకత్వంలో కేసును మరింత లోతుగా పరిశీలించేందుకు నియమించింది. ఈ కమిటీ నివేదిక కూడా సీబీఐ దర్యాప్తు నివేదికనే పోలింది.

దీనదయాళ్ స్వతంత్ర భారతదేశంలో చింతనా పరులని చెప్పదగిన కొద్ది మంది రాజకీయవేత్తలలో ఒకరు. ఆయన ప్రజా జీవితం ఆర్ఎస్ఎస్ నుంచి ప్రారంభమైంది. 1951లో శ్యామాప్రసాద్ ముఖర్జీతో కలసి భారతీయ జనసంఘ్ స్థాపనలో భాగస్థు లయ్యారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ తరువాత స్వయంసమృద్ధి, సాంస్కృతికవాదం, గ్రామీణ ప్రజల వికాసం అనే అంశాలు ప్రాతిపదికగా ఆయన జనసంఘ్‌ను నడిపించారు. 1953 నుంచి 1968 వరకు అంటే తుదిశ్వాస వరకు ఆయన ప్రయాణం ఆ పార్టీలోనే సాగింది. ఇప్పుడు బీజేపీ ఆశ్రయించిన ఆత్మనిర్భర భారత్ నినాదం ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవ దర్శనంలోనిదే. ఆయన పేరుతోనే పిలుస్తున్న పథకాలు– దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల యోజన, దీనదయాళ్ గ్రామజ్యోతి యోజన. గ్రామీణ యువత సాధికారత గురించి దీనదయాళ్ యోచించారు.

(జాగృతి, ఫిబ్రవరి 19, 1968)

సెప్టెంబర్ 25, 1916న మధుర జిల్లా (ఉత్తరప్రదేశ్) నాగ్లాచంద్ర భాను దీనదయాళ్ జన్మించారు. సికార్‌లో ప్రాథమిక విద్యను అభ్యసించారు. సికార్ మహారాజా ఉపాధ్యాయకు బంగారు పతకం, రూ. 250 విలువ చేసే పుస్తకాలు, నెలకు పది రూపాయలు విద్యార్థి వేతనం ఇచ్చారు. పిలానీలో ఇంటర్మీడియెట్ డిస్టిక్షన్‌లో ఉత్తీర్ణులయిన దీనదయాళ్ బీఏలో చేరడానికి కాన్పూర్ వెళ్లారు. అక్కడి సనాతన ధర్మ కళాశాలలో చదువుతుండగానే ఆయన మిత్రుడు బల్వంత్ మహాశబ్దే ప్రోద్బలంతో 1937లో ఆర్ఎస్ఎస్‌కు చేరువయ్యారు. అదే సంవత్సరం బీఏలో బంగారు పతకం సాధించిన దీనదయాళ్ తరువాత ఎంఏ చేయడానికి ఆగ్రా వెళ్లారు. ఇక్కడే ఆయనకు నానాజీ దేశ్‌ముఖ్, భావూ జుగాడే పరిచయ మయ్యారు. అక్కడ ఉండగానే సోదరి వరస అయిన రమాదేవి అనారోగ్యంతో మరణించారు. దీనితో ఆయన ఎంఏ పరీక్షకు హాజరు కాలేకపోయారు. దీనితో సికార్ మహారాజా విద్యార్థి వేతనం రద్దయింది. చదువు ఆగిపోయింది. తరువాత పోటీ పరీక్షలలో ఉత్తీర్ణులై బీటీ కోసం ప్రయాగ వచ్చారు. అక్కడ నుంచి ఆయన పూర్తి సమయం ప్రచారక్‌గా మారారు. ఆయన లక్నోలో రాష్ట్రధర్మ పత్రిక స్థాపించారు. తరువాత పాంచజన్య వారపత్రిక ప్రారంభించారు.

నెహ్రూ–లియాఖత్ అలీ ఒప్పందానికి నిరసనగా డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారు. తరువాత గురూజీ సహకారంతో దీనదయాళ్ తదితరులతో కలసి భారతీయ జనసంఘ్‌ను స్థాపించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ముఖర్జీ కశ్మీర్‌లోను (1953), పదో అధ్యక్షుడు దీనదయాళ్ ఉత్తరప్రదేశ్‌లోను (1968) హత్యకు గురయ్యారు.

– జాగృతి డెస్క్

Bheeram Subba Reddy
Correspondent

BHEERAM SREEDHAR REDDY INSTITUTIONS

BHEERAM SREEDHAR REDDY
INSTITUTIONS

INTERNATIONAL SCHOOL
JUNIOR COLLEGE
IIT & MEDICAL ACADEMY

info@sreedharreddy.com www.sreedharreddy.com

Bheeram Sreedhar Reddy Nagar, Khajipet, YSR Kadapa– 516163 +91 7036666777

ఏకాత్మ మానవ దర్శనం @ 60

విజయవాడ జనసంఘ మహాసభలు ప్రజానీకానికొక నూతనానుభవం. రాజకీయ మహాసభలంటే ప్రజానీకానికి కొన్ని నిశ్చితాభిప్రాయాలున్నాయి. కాంగ్రెసు మహాసభలంటే లక్షలాది వ్యయం, అధికార వినియోగం, పోలీసుమయమైన వాతావరణం. కమ్యూనిస్టు మహాసభలంటే తడికల మాటున ఏవేవో చర్చలు, బహిరంగంగా భారీ ఎత్తున సభ. కాంగ్రెసు ఊరేగింపంటే ఎడ్లబండ్ల ఊరేగింపు, ఊరంతా కాగితాల అంటింపు. లేదా జనం రోడ్ల ప్రక్కన మూగి ఉంటే ఏ ప్రధానమంత్రో కారులో నమస్కరిస్తూ వెళ్లిపోవడం. కమ్యూనిస్టుల ఊరేగింపంటే పార్టీకి చెందినవారు, చెందనివారు కూలీకి నినాదాలు చేసుకుంటూ వెళ్లడం. ఇవీ సర్వసామాన్యంగా ఉన్న అభిప్రాయాలు.

భారత రాజకీయ రంగంలో నూతనాధ్యాయానికి శ్రీకారం

1965 నాటి విజయవాడ జనసంఘ్ మహాసభలపై జాగృతి 08.02.1965 వెలువరించిన సమీక్ష

జనసంఘ మహాసభలు, ఊరేగింపు ఎలా ఉంటాయనేది ఇంతకు పూర్వం స్థానిక ప్రజానీకానికి ఊహలో లేని విషయమేగాని, నేడు వారి అనుభవం లోకి వచ్చిన విషయమది.

అధికార వినియోగం అనేది లేకుండా కేవలం స్వశక్తి మీద ఆధారపడి జనసంఘ నాయకుల సంచాలకత్వం, యువకుల కార్యశక్తి, ప్రజల సహకారం మీద ఆధారపడి నిర్వహించుకున్న కార్యక్రమమిది. తంతితపాల, విద్యుచ్ఛక్తి, రైల్వే మున్నగు ప్రభుత్వ శాఖలు, మున్సిపల్ అధికార్లు తమ బాధ్యత మేరకు పరిమిత సహకారం ఇచ్చారు. ఆయా శాఖల వారు కాంగ్రెసు సభలకు వళ్లు విరుచుకున్నంతగా వళ్లు విరుచుకొనడం, బలవంతాన పని చేయవలసి రావడం ఇత్యాదులు లేకుండా ప్రాణానికి హాయిగా పనిచేసి, 'మనం ఒకరికి సహకరించాం' అనే సంతృప్తితో, సంతోషంతో వెళ్లే అవకాశం కల్గింది. పోలీసు శాఖ అనుభవం కూడా అదే. ఆ విషయాన్ని కొందరు అధికార్లు స్వయంగా వ్యక్తంచేశారు కూడా.

ఆసియాలో పరిఢవిల్లిన భారతీయ సంస్కృతిని ప్రతిబింబించే వస్తు ప్రదర్శన విజయవాడ సభలలో ఏర్పాటైంది. అందులోని ఒక కళాఖండం

రాజకీయ మహాసభలంటే లక్షల ఖర్చుండాలనే దుబారా భావనకు సవాలు ఈ మహాసభ. కనీసం ఒక లక్ష కూడా ఖర్చు లేకుండా అత్యంత నిరాడంబరంగా, కాని వైభవంగా అందంగా, శోభాయమానంగా, ప్రయోజనాత్మకంగా జరిగిన సభలివి. కేవలం అరే ఆరు రూపాయలతో స్వంతంగా భోజన పుటేర్పాట్లు జరిగాయి. వడ్డన కూడా ప్రతినిధులే నిర్వహించారు. ఎం.ఏ.లు, ఎం.ఎల్.ఏ.లు నాయకులు నైతం నడుం బిగించి వడ్డన చేస్తుంటే కలిగే ఆ సంతృప్తి, ఆ అనందం, ఆశ్చర్యం, ఆదర్శం అనుభవించవలసినట్టివి. నేతృత్వం వహించడం, అనుసరించడం అనే అంశంలో తప్ప మిగిలిన వ్యవహారాలలో నాయకులు, అనుచరులు అనేక అంతస్థులు లేని శిబిర జీవితం ఆది. కాంగ్రెసు సభలలో ఒక్కొక్క నాయకుడు స్వంత వంట మనుషులతో సభలకు విచ్చేసిన సందర్భాలుండగా ఇక్కడ జనసంఘ అధ్యక్షులు సైతం శిబిరంలో ఒక విభాగంలో నివసించారు. గౌరవం, హోదా, అంతస్థులనేవి ప్రతినిధులకు దూరంగా ఉండటం లేదని ప్రతినిధులతో కలిసిమెలసి ఉంటూనే వారికి నేతృత్వం వహించడంలా ఉంటుందనిపించింది.

సభామంటపం విషయానికి వస్తే అది నిరాడంబరమైన విశాలమైన పందిరి. ప్రశాంత వాతావరణం కల్గిస్తూ స్వచ్ఛమైన తెల్లగుడ్డ పందిరి నిండా వేశారు. వేదిక వెనుక భాగాన భారతీయ మహిళామణి చంకన బిడ్డతో నిలచి ఉంటుంది. ఆమెకు ఇరు పార్శ్వములందు గల విశాల మైదానంలో మన వ్యవసాయము, పరిశ్రమల రంగాలను సూచించారు. 23వ తేదీ నేతాజీ, వివేకానందల జన్మదినం కావడాన వారి పెద్ద తైలవర్ణ చిత్రాలు రెండు వేదిక ముందుభాగాన ఉంచారు. జనసంఘ నాయకులైన కీ.శే. డా. ముఖర్జీ, డా.రఘువీరల పెద్ద తైలవర్ణ చిత్రాలు వేదిక వెనుక భాగంలో ఉంచారు.

23వ తేదీ ఉదయం వేదమంత్రోచ్చారణల మధ్య అఖండ జ్యోతిని అధ్యక్షుడు వెలిగించడం, ఆ తర్వాత వందేమాతరం ప్రార్థనతో ప్రారంభమైన సమావేశాలు ఆ వేదికపై 28 సాయంత్రం వరకు జరిగాయి. 23, 24 మహాసభలు జరిగాయి, 25, 26 ప్రతినిధుల చర్చలు జరిగాయి. మహాసభలలో దేశాన్ని ప్రభావితం చేసే ప్రతి ముఖ్య సమస్య చర్చకు వచ్చి, తీర్మానాలు వెలువడ్డాయి. అంతకుపూర్వం 21,22 తేదీలలో ఆఖిల భారత కార్యవర్గం.. ఆర్థిక విధానం, విదేశాంగ విధానం, భాషా విధానం, ఆంతరంగిక పరిస్థితి

25, 24 తేదీలలో జరిగిన ప్రతినిధుల సమావేశం చూసే మరింత ఆశ్చర్యము, ఆనందమూ కలుగుతుంది. సభల మొత్తంలో అతి ముఖ్య మైన, చారిత్రకమైన భాగం ఇది. భారత రాజకీయరంగంలో ఈ సంస్కృతిపై ఆధార పడిప ఏకాత్మ మానవతావాదం (Intelgral Humanism) (మొదటి పేరు) జనసంఘం ప్రతిపాదించిన మహోక్షణాలని, అంతకు పూర్వం అది వివిధ స్థాయిలలో ఏడాదిగా చర్చించి నేడు ప్రతినిధుల స్థాయిలో మళ్లీ చర్చకొచ్చి ఆమోదించిన మహా సిద్ధాంతమిది. 51 పుటలు గల ఈ సంపూర్ణ సిద్ధాంతం మొదటి నుండి చివరివరకు పరిశీలించాక ఆమోదానికి నోచుకుంది. సభలోవున్న 450 మంది ప్రతినిధులలో 150మంది వరకు చర్చలో పాల్గొన్నారు. దాదాపు 15 గంటలు చర్చ జరిగింది. చర్చల నిర్వహణ శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ చేశారు. ఈ సిద్ధాంతాన్ని మొదట రచించినది కూడా వీరే. ఈ చర్చల వారి రాజకీయ పక్షాల చరిత్రలో అపూర్వం. నెహ్రూ బంట్లు కాంగ్రెస్ వంటి సంస్థలలో సోషలిస్టిక్పటర్న్ వంటి ప్రతిపాదనలు చేసినప్పుడు కేవలం గద్దించి, సవరణలను టెక్నికల్ కారణాలవల్ల కూడా త్రోసివేసి ఎలాగోలా ఆమోదం పొందడం

మున్నగు ముఖ్య విషయాలన్నిటిపైన తీర్మానాలు చేసింది. వాటిని మహానభవారు చర్చించి ఆమోదించారు. కార్యవర్గం ప్రతిపాదించింది కనుక మిగిలినవారు కేవలం చేతులెత్తే ఆమోదంకాదది. ప్రతి విషయాన్ని సమగ్రంగా చర్చించి ఆమోదించడం. అలాగే కార్యవర్గం కూడా తాను చెప్పిందే తీర్మానంపై ప్రసంగించిన వారిలో స్వామి రామేశ్వరానంద ఒకరు. ఇంతకు పూర్వం జరిగిన ప్రచారాలను బట్టి ఆయన హేతువాదంలేని పట్టుదల మనిషిగా పేరుపడ్డారు. కాని ఆయన ప్రసంగం విన్న తర్వాత ఆభావం మారిపోయింది. తాను లోక్సభకు వెళ్లిన మొదటిసారి సభాకార్యక్రమాలను మహిళాసభకు వినియోగమైంది. ఆ సమయంలో ఇటు ప్రధాన వేదిక వద్ద ఈ సమావేశం అవతల భోజన మండపంలో ప్రతినిధుల చర్చలు జరిగాయి. ఇదంతా చూచినప్పుడు కార్యక్రమాలు ఎంత నిర్విరామంగా జరిగిందీ, సమయం ఎంత పొదుపుగా, చురుకుగా వినియోగమైందీ అర్థమవు తుంది. చర్చల సరళిని

మహాసభల వెనుక.. కొందరు కార్యకర్తలు

టి.ఎస్. రామారావు

డా॥ బి.వి. రంగారావు

నూనె కాశీవిశ్వనాథం

శిష్ట భరతశాస్త్రి


కాజ ఆంజనేయులు

వేదవాక్కు అన్నట్లు వప్పించే పరిస్థితి కూడా కాదు. ప్రతినిధులనుండి చక్కని సూచనలు వచ్చినప్పుడు అవి కార్యవర్గ తీర్మానాన్ని మరింత అందం చేసే అవకాశం ఉన్నప్పుడు దానిని స్వీకరించే ప్రజాస్వామిక ధోరణి అది. భాషా తీర్మానానికి సంబంధించి సంస్కృతానికి మానవీయ స్థానం ఇవ్వాలనే సవరణను స్వీకరించారు. ఈ ప్రతిపాదన అనధికార తీర్మానంగా మొదట వచ్చింది. దానిలోని విజ్ఞతను కార్యవర్గం, అన్యులు గుర్తించారు. అందుకే మూల తీర్మానంలో భాగంగా ఆమోదించి, ఏకగ్రీవంగా ఆమోదించారు. హిందీభాషకు సంబంధించిన సవరణను స్వీకరించారు. భాషావిధానం విషయంలో దేశంలో జనసంఘాన్ని అనేకమంది అపార్థం చేసుకున్నారు. కొందరు వ్యతిరేక ప్రచారం చేశారు. కాని జనసంఘ భాషా తీర్మానాన్ని సమగ్రంగా ప్రశాంతంగా తదివితే స్వభాషా వికాసానికి జనసంఘం ఎంత ఆతృత పడుతున్నదో అంత ప్రశాంతంగా కూడా ఆలోచిస్తున్నదని అర్థమవుతుంది. రాజకీయ జాతీయభాషలో నిర్వహించాలని కోరితే సభావతి స్థానంలో కూర్చున్న సేఠ్ గోవింద దాస్ "స్వామి, నేడున్నస్థితిలో అది కష్టం. అందుకు మీరు పోరాడక తప్పదు". అన్నారట. దానిమీద స్వామి తను చమత్కరిస్తూ "నాకు జీవితమంతా పోరాటం తప్పలేదు. ఇక్కడ వచ్చి హాయిగా కూర్చుంటా ననుకుంటే ఇక్కడా తప్పలేదు" అన్నారు. విదేశాంగ తీర్మానం విషయంలో కూడా మలేసియా రక్షణ విషయంలో దానిలో భారత్ ఏకీభవిస్తున్న విషయాన్ని బహిరంగంగా వ్యక్తపరచాలని ప్రభుత్వాన్ని కోరే సవరణ కూడా స్వీకరించారు. ఈ విధంగా ప్రతి చిన్న విషయాన్ని సమగ్రంగా చర్చిస్తూ రెండురోజుల వ్యవధిలో చక్కని పది తీర్మానాలు చేశారు. మొత్తం రోజున్నరలో 14 గంటలు దీనిపై చర్చ జరిగింది. ఇదే రెండు రోజుల సమయంలో మొదటిరోజు మధ్యాహ్నం నుండి రాత్రి 11 గంటల వరకు ఊరేగింపు, అధ్యక్షోపన్యాసం వగైరాలు జరిగాయి, అంతేకాదు, రెండురోజు మధ్యాహ్నం 2 గంటలు

కొల్లిపర ప్రసాద్

ఆకి ఆంజనేయులు

చూస్తే విసుగు అనే ప్రశ్న లేకుండా ముఖ్యులైన ప్రతి ఒకరు భాగం వహించారు. ఇది రాజకీయ మహాసభలలో అద్భుత విషయం. గుంటూరులో ఇటీవల జరిగిన ఎ.ఐ.సి.సి. సభలలో రెండు రోజులలో ఈ తీర్మానాలు మాత్రం సాధ్యం కావడంతో దీనిని పోలిస్తే ఇది ఎంత ప్రశంసనీయ మైన విషయమో అర్థమవుతుంది.

25, 24 తేదీలలో జరిగిన ప్రతినిధుల సమావేశం చూసే మరింత ఆశ్చర్యము, ఆనందమూ

ఏకాత్మ మానవ దర్శనం @ 60

కలుగుతుంది. సభల మొత్తంలో అతి ముఖ్య మైన, చారిత్రకమైన భాగం ఇది. భారత రాజకీయరంగంలో ఈ నంస్కృతిపై ఆధార పడిన ఏకాత్మ మానవతావాదం (Intelgral Humanism) (మొదటి పేరు) జనసంఘం ప్రతిపాదించిన మహోక్షణాలని, అంతకు పూర్వం అది వివిధ స్థాయిలలో ఏడాదిగా చర్చించి నేడు ప్రతినిధుల స్థాయిలో మళ్లీ చర్చకొచ్చి ఆమోదించిన మహా సిద్ధాంతమిది. 51 పుటలు గల ఈ సంపూర్ణ సిద్ధాంతం మొదటి నుండి చివరివరకు పరిశీలించాక ఆమోదానికి నోచుకుంది. సభలోవున్న 450 మంది ప్రతినిధులలో 150మంది వరకు చర్చలో పాల్గొన్నారు. దాదాపు 15 గంటలు చర్చ జరిగింది. చర్చల నిర్వహణ శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ చేశారు. ఈ సిద్ధాంతాన్ని మొదట రచించినది కూడా వీరే. ఈ చర్చల వారి రాజకీయ పక్షాల చరిత్రలో ఇక రెండవ భాగంలో వివరాలపై చర్చలు. సవరణల స్వీకారాలు జరిగాయి. సవరణలు అన్నీ 20వ తేదీ లోపునే రావాలని నిర్ణయించారు. కాని సమయంలో తమ ఆలోచనలను ప్రతిపాదించదల్చినవారు కొందరు ఉన్నారు. మరికొందరు సభ్యులు అలా నిబంధనలకు భిన్నంగా వారి సవరణలు స్వీకరించ రాదని భావించారు. వారందరికి శ్రీదీనదయాళ్‌జీ ముక్తసరిగా ఇలా సమాధానం ఇచ్చారు. "నిబంధనల ప్రకారం మనం ఉండడం అవసరం. అయితే నిబంధనల పేరుతో, టెక్నికల్ కారణాలవల్ల ఆయా అంశాలను మనం వదలి వేయడం కన్న పరిగణించడం మంచిది. ఇది మనకే ఉపయోగకరం. మనదొక నిబంధనలతో కూడిన పార్టీ మాత్రమే కాదు. ఒక సహజమైన కుటుంబం కూడా. ఇంతవరకు వచ్చిన సవరణలు. కొత్తగా వచ్చే సలహాలు అన్నీ జోడించుకొని ఈ సిద్ధాంతాన్ని పరిశీలిద్దాం. అయితే చర్చించడం పద్ధతికాదు. దీనదయాళ్‌జీ ఈ విషయం గుర్తుచేస్తూ కూడా వారూ స్వేచ్ఛగా పాల్గొనడాన్ని ఆహ్వానించారు. అనేక సలహాలు వచ్చాయి. కాని ఎక్కడా ఉద్రేకాలు, పట్టుదలలు లేవు. చెప్పుకొనదగిన చర్చ అది.

శ్రీమతి పర్వతవర్ధని | దివ్వెల పిచ్చయ్య | వి. కోటేశ్వరరావు | నిడుముక్కల నాగభూషణం | బాయన అప్పారావు

ఎం. పాండురంగారావు | కె.నారాయణ

ఈ చర్చకు పూర్వం ఒక ప్రతిపాదన వచ్చింది. శ్రీ రామేశ్వరానంద అసలీ చర్చను వాయిదా వేసి ఈ సిద్ధాంతాన్ని నిపుణుల ముందుంచాలన్నారు. మరి ఒకరిద్దరు వాయిదా వేయడం, సమయం తీసుకొనడం మనకే మంచిదన్నారు. ఆ విషయంలో కూడా శ్రీ దీనదయాళ్‌జీ "మీరే బాధ్యతాయుతంగా ఆలోచించి చెప్ప"మన్నారు. ఇది నిపుణులతో సంప్రదించకుండా వచ్చిన ప్రతిపాదన కాదు. మొదటి ముసాయిదా కొత్తగా సలహాలిచ్చేవారు తమ ప్రతిపాదనలలోని యోగ్యతను గురించి ఒకటికి రెండుసార్లు యోచించుకుని, క్లుప్తంలో ప్రతిపాదించాలి. ఆ బాధ్యతను వారికే వదలివేస్తున్నాను" అనేసరికి సభవారు ముగ్ధులైపోయినారు. సభికులపై అద్భుతమైన బాధ్యత పడ్డట్లయింది. కార్యవర్గ సభ్యులు కూడా కొందరి చర్చలలో పాల్గొనడం కనిపించింది. నిజానికిది కార్యవర్గం ఆమోదించిన ముసాయిదా కనుక వారు అపూర్వం. నెహ్రూ బంట్లు కాంగ్రెస్ వంటి సంస్థలలో సోషలిస్టిక్పటర్న్ వంటి ప్రతి పాదనలు చేసినప్పుడు కేవలం గద్దించి, సవరణలను టెక్నికల్ కారణాలవల్ల కూడా త్రోని వేసి ఎలాగోలా ఆమోదం పొందడం పరిపాటి. ఇక్కడ జరిగినదందుకు పూర్తి విభిన్నం. ప్రారంభంలో శ్రీ దీనదయాళ్‌జీ ఈ సిద్ధాంతంపై స్థూలంగా అభిప్రాయబేధాదులు వుంటే ముందు చర్చిద్దామన్నారు. కొందరు కొన్ని ప్రసంగాలు చేశారు, కాని అవి స్థూలంగా దీనిని సమర్థిస్తూ జరిగాయి!

వారందరికి శ్రీదీనదయాళ్‌జీ ముక్తసరిగా ఇలా సమాధానం ఇచ్చారు. "నిబంధనల ప్రకారం మనం ఉండడం అవసరం. అయితే నిబంధనల పేరుతో, టెక్నికల్ కారణాలవల్ల ఆయా అంశాలను మనం వదలి వేయడం కన్న పరిగణించడం మంచిది. ఇది మనకే ఉపయోగకరం. మనదొక నిబంధనలతో కూడిన పార్టీ మాత్రమే కాదు. ఒక సహజమైన కుటుంబం కూడా. ఇంతవరకు వచ్చిన సవరణలు. కొత్తగా పచ్చే సలహాలు అన్నీ జోడించుకొని ఈ సిద్ధాంతాన్ని పరిశీలిద్దాం. అయితే కొత్తగా సలహాలిచ్చేవారు తమ ప్రతిపాదనలలోని యోగ్యతను గురించి ఒకటికి రెండుసార్లు యోచించుకుని, క్లుప్తంలో ప్రతిపాదించాలి. ఆ బాధ్యతను వారికే వదలివేస్తున్నాను" అనేసరికి సభవారు ముగ్ధులైపోయినారు. సభికులపై అద్భుతమైన బాధ్యత పడ్డట్లయింది.

ఏడాది క్రితం గ్వాలియర్లో ప్రతినిధుల ముందుకు వెళ్లింది. స్థూలమైన వారి అనుమతితో ప్రజల ముందుకు వచ్చింది. పత్రికలలో పూర్తిగా ప్రచురితమైంది. ప్రజల నుండి (జనసంఘీతరులు) కూడా అభిప్రాయం సేకరించారు. వివిధ జనసంఘ జిల్లా శాఖలు తీర్మానాల రూపంలో తమ అభిప్రాయాలు పంపారు. ఆ తర్వాత ప్రత్యేక ఉపసంఘం వాటన్నిటిని పరిశీలించి రూపం ఇచ్చింది. దేశంలోని నిపుణుల అభిప్రాయాలు ప్రత్యేకంగా స్వీకరించాం. చివరకు అఖిల భారత కార్యవర్గం అంతిమ రూపం తీరిన ఈ రూపం గురించి చర్చించి నిర్ణయించకుండా మళ్లీ నిపుణుల సంఘం ముందుంచాలనడం లేదా ఇంకా సమయం తీసుకుందామనడం సభలో ఎవరికీ నచ్చలేదు. ఒకరు "అంతా తయారైన తరువాత ముగిసేవరకు కూర్చున్న స్థానాలు వదిలేవారు కాదు. అత్యవసరమయితే తప్ప, తమ ప్రసంగాలలో క్లుప్తంగా ఉండడం సమయానికి తగిన అంశాలు మాత్రమే ప్రస్తావించడం, చర్చలలో ఉద్రేకం లేని గాంభీర్యం ఇత్యాదులు అధిక భాగం కానవచ్చాయి. అయితే ఇందుకు భిన్నంగా అన్య రాజకీయ పక్షాలవలె ముందుగా ఆలోచించుకొనకుండా అక్కడ అవసరంలేని విషయాలపై సమయం తీసుకున్నవారు చెప్పిందే చెప్పడం చేసినది చాలా చాలా తక్కువమంది. దీనదయాళ్‌జీ చర్చ నిర్వహించిన తీరు జనసంఘ నేతృత్వంపై విశ్వాసం పెంచింది. చర్చ ముగిసిన తరువాత 'వందేమాతరం' నినాదంతో ఆమోదం తెలియచేశారు.

ప్రజానీకానికి, పత్రికలవారికి ఈ సభలు, చర్చలు

మహిళా విభాగం సదస్సు

వాయిదా కోరడం అర్థంలేదు. అది ఆత్మవిశ్వాసం చాలక తప్పించుకోవడంవంటిదే. వ్యవధి చాలక పోతే రాత్రంతా కూడా సమావేశం జరుపుకుందాం. ఈ చారిత్రక సిద్ధాంతాలపై ఈ చారిత్రక సమావేశంలో నిర్ణయం తీసుకుని తీరుదాం. అందుకు సిద్ధంగా వచ్చారు ప్రతినిధులందరూ" అనేసరికి సభికులు కరతాళధ్వనులు చేశారు. ఆ తర్వాత చర్చ ప్రారంభమైంది. శ్రీ దీనదయాళ్‌జీ కూర్చొనే చర్చకు సారథ్యం వహించవలసిందిగా అధ్యక్షులు చేసిన సూచనపై వారు రెండు రోజులూ చర్చాకాలమంతటా పద్మాసనంలో ప్రత్యేకమైన మైకు ముందు ఉపవిష్టులై చర్చను నడిపారు. అధ్యక్షులు శ్రీ బచ్‌రాజ్ వ్యాస్ ఈ నాలుగురోజులపాటు నిమిషమైనా తెరపిలేకుండా తమ ఆసనంలోనే కూర్చొని సభా వ్యవహారాలను నిర్వహించారు. ఇక ప్రతినిధుల సంగతి వారు మామూలు రాజకీయపక్షాల ప్రతినిధులవంటి వారు కాదు. సభ ప్రారంభమైన క్షణం నుండి ఆ సమావేశం జననంఘాన్ని అర్థం చేసుకొనడానికి గొప్ప అవకాశంగా ఇచ్చాయి. అంతకు పూర్వం జన సంఘాన్ని గురించి వ్యతిరేకులు చేసే ప్రచారపు ప్రభావన పొరపాటు భావనలు కల్గినవారు చాలా మంది తమ అభిప్రాయాలు మార్చుకున్నారు "ఏమో అనుకున్నాం. చాలా గట్టివారే"!, "వీరికేమిశక్తి ఉందనుకున్నాం. అబ్బ చాలామంది వచ్చారే" అ ప్రతి చిన్న విషయంలోను నైపుణ్యం''. ''ఆ దీనదయాళ్ చర్చను ఎంత చక్కగా నడిపారు", "ఇంతకుపూర్వం మనకిది తెలిసింది కాదు", "కాంగ్రెసు కమ్యూనిష్టులకు జవాబీయగలిగితే వీరే ఇవ్వాలి" – ఇది ప్రజలమధ్య పత్రికలవారి మధ్య విన వచ్చిన వ్యాఖ్యల ధోరణి.

చర్చలలో అధికభాగం హిందీలో జరిగాయి. ఇంగ్లీషులో మాట్లాడినా (పత్రికలవారికి మినహా) మరికొందరికి ఈ చిక్కు తప్పనిసరి అయ్యేదే. తెలుగులో కూడా కొందరు మాట్లాడారు. అవకాశ మున్నంతవరకు క్లుప్తమైన తర్జుమా ఏర్పాటు చేశారు. పత్రికలవారి సౌకర్యార్థం తెలుగులో వివిధ కార్యక్రమాలు రాసి అందించారు. ఇంగ్లీషులో కూడా రాసి ఇవ్వడం అనేది తీర్మానాల వరకు జరిగింది.

25 మధ్యాహ్నం జరిగిన మహిళాసమా వేశం అక్కడి ప్రముఖుల మాటల్లో చెప్పాలంటే... విజయవాడలో అపూర్వం. భారతీయ సంస్కృతి ఆధారంగా వేలమంది మహిళలు సమావేశమై భారతీయ సంస్కృతి ఆధారంగా నవయుగ నిర్మాణాన్ని గురించి యోచించడం ఎప్పుడు జరిగింది కనుక? రెండుగంటలపాటు స్త్రీలే స్వయంగా నిర్వహించుకున్న ఈ కార్యక్రమంలో పురుషులు సైతం అతిథులుగా పాల్గొన్నారు. 3 వేల మందివరకు పురుషులున్నారు. మూడు తీర్మానాల గురించి చర్చించారు. శ్రీమతి శకుంతలానయ్యర్, డా. శారదారాణి, శ్రీమతి హైమవతి ప్రభృతులు చక్కని ప్రసంగాలు చేశారు. శ్రీమతులు పర్వతవర్ధని విజయలక్ష్మి ప్రభృతులు ప్రాంతంలో మహిళా కార్యకలాపాల నేతృత్వానికి మచ్చుతునకలనిపించుకున్నారు.

డా. రఘువీర జీవితమంతా వివిధ దేశాలలోను భారతీయ సంస్కృతీ వ్యాప్తికి సాక్ష్యమిచ్చే చిత్రాదులు సేకరించారు. వాటిలో కొన్ని ఈ ప్రదర్శనలో ఉంచారు. ప్రదర్శనను డా. రఘువీర కోడలు శ్రీమతి డా. శారదారాణి నిర్వహించారు. వివరణతో చూడవలసిన చిత్రాలివి. ఆ వివరం విన్నప్పుడు వివిధ దేశాలలో భారతీయ సంస్కృతి వ్యాప్తిని గురించి ఎంతో చదివినంత విజ్ఞానం లభిస్తుంది.

సభ ఏర్పాట్లకు సంబంధించి కార్యకర్తల శ్రద్ధాభక్తులు స్పష్టంగా కానవచ్చాయి. ఏర్పాటులన్ని పకడ్బందిగా జరిగాయి. అన్ని పనులూ కార్యకర్తలే నిర్వహించారు. కాంగ్రెసు సభలకూ దానికీ హస్తిమశకాంతరం కనిపించింది. పోలీసులు కొందరు మహాసభల వద్ద ఉండక తప్పదు. వారికి మహాసభల వెలువల తప్ప, గేట్లవద్దగాని, లోపలగాని పని చేయవలసిన అవసరం కలుగలేదు.

మహాసభలంతా ఒక ఎత్తు – 23 మధ్యాహ్నం జరిగిన ఊరేగింపు ఒక ఎత్తు. నగరాన్ని కదలించి వేసిన కార్యక్రమమది. ఊరేగింపు చూచిన తరువాత వృద్ధులైన కాంగ్రెసు ప్రముఖులొకరు ఇలా అన్నారు. "నా జీవితం ధన్యమైనట్లు భావిస్తున్నాను. దేశభక్తులైన యువశక్తిని మళ్లీ ఒక్కసారి భారీ ఎత్తున చూడగలిగాను. ఇక నాకు నిశ్చింత" ఈ మాటలు ప్రజావాణికి సంకేతంగా స్వీకరించవచ్చు. ఇటీవలికాలంలో దేశభక్తి శక్తులకు భారీ ఎత్తున చక్కని ఊరేగింపు నిర్వహించడం కూడా అసాధ్యమై పోయినట్లయింది. భారీఎత్తు ఊ రేగింపు నిర్వహించేశక్తి ఉండవలసిన కాంగ్రెసు "బుడ్డా" అయిపోయింది. మిగిలిన పార్టీలలో ఊరేగింపు తీయగల్గుతున్నది కమ్యూనిస్టు పార్టీ. అది దేశద్రోహ పార్టీ. కూలీకి జనాన్ని తోలుకువచ్చి, విదేశీ

జండాలు చేతికిచ్చి, జాతీయశక్తులకు, జాతీయ పక్షాలకు వ్యతిరేకంగా నినాదాలిస్తూ, తామూ ఒక దేశసేవక శక్తేనన్నట్లు కపటంగా ప్రవర్తిస్తుండడం చూచినప్పుడు అసహ్యం కల్గుతుందేగాని సానుభూతి కలుగదు.

ఊరేగింపు 23 మధ్యాహ్న 3.30 గంటలకు పి.డబ్ల్యు.డి. గ్రౌండ్సులో ప్రారంభమైంది. అంతకు పూర్వమే నగరమంతా జనసంఘ అభిమానులు తమతమ ఇండ్లలపై దీపికాధ్వజాల (జనసంఘ్ చిహ్నం ఉన్న దీపం జెండాలు) నావిష్కరించారు. వీధివీధినా మహానాయకుల పేర్లు మీద ద్వారము లమర్చారు. పెద్దబజారులో అడుగడుగునా అమర్చారంటే అతిశయోక్తి కాదు. వివేకానంద, రఘువీర, శ్యామాప్రసాద్ ముఖర్జీ, గాంధీజీ మున్నగు వారి ఫొటోలతో కొత్తపద్ధతిలో నిర్మించారు. ఊరేగింపులో డా. ముఖర్జీ, డా. రఘువీర, సుభాశ్ చంద్రబోస్. వివేకానంద మున్నగు వారి పెద్దచిత్రాలు పట్టుకున్నారు. భారతమాత, కృష్ణదేవరాయ, ఝాన్సీ లక్ష్మీబాయ్, శివాజీ, రాణా ప్రతాప్ మున్నగు వేషధారులను వేర్వేరు బండ్లపై కూర్చోపెట్టారు. మరొక శకటంపై అధ్యక్షులు శ్రీబచ్‌రాజ్ వ్యాస్ ఉన్నారు. వారికి ఇరుప్రక్కల స్వాగత సమితి అధ్యక్షులు శ్రీ టి. ఎస్. రామారావు, మాజీ అధ్యక్షులు శ్రీ ఘోష్‌బాబు ఉన్నారు. వారికి ముందు సారథి స్థానంలో శ్రీ గోపాలరావు ఠాకూర్ ఆసీనులైనారు. అధ్యక్షునికి ముందు అశ్వారూఢుడైన యువకులొకరు గంభీరంగా దీపికా ధ్వజాన్ని చేత ధరించారు. ఊరేగింపుకు పూర్తిగా ముందు కవ్వాతుచేసే యువకులు కోలాహలం చేశారు. అధ్యక్షుని వాహనం ముందు మంగళవాయిద్యం, ఇతరచోట్ల బ్యాండు వగైరా వాయిద్యాలు ఉన్నాయి. అధ్యక్షుని వాహనానికి వెనుకనే 1500 మందితో స్త్రీ విభాగం నడచింది. ఊరేగింపు పొడుగునా అధ్యక్షునికి హారతులు, పూలమాలల అలంకరింపులతో సాగి వెళ్లింది, పెద్దబజారులో పలుపురు దుకాణాదార్లు ఊరేగింపునకు స్వాగత సూచకంగా నినాదాలిస్తున్నవారికి డబ్బాలకు డబ్బాలు పిప్పరమెంట్లు, నిమ్మతొనలు దాహం తీర్చుకునేందుకు అందించ నారంభించారు.

ఇక పాల్గొన్నవారి ఉత్సాహం, కోలాహలం చూచి తీరవలసిందేగాని వర్ణించ సాధ్యం కాదు. వివిధ ప్రాంతీయులకు చెందిన ప్రతినిధులు వివిధ దళాలు తమతమ భాషలలో నినాదాలిచ్చు కుంటు, అట్టలను, ధ్వజాలను చేత ధరించి సాగివెళ్లారు. ఢిల్లీ, పంజాబ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ అనేక ప్రాంతాల వారు తమ తమ భాషలలో హలంతములగు నినాదాలిస్తుంటే వీనులవిందైన సంగీతం వినవచ్చింది. ఆ సంగీతంలో తన్మయులై నృత్యాలు చేశారు. ప్రతినిధులు, డాక్టర్లు, లాయర్లు, లెక్చరర్లు, ఇతర ఉద్యోగస్తులు, విద్యాధికులునైన యువకులు జానపద నృత్యాలు స్వీకరించి తన్మయులై ఊరేగింపులో పాల్గొనడం ప్రజానీకానికి ఊహకందని విషయమైంది. నాయకులు అనుచరులూ కలసి ఊరేగింపులో సాగి వెళ్లడం ప్రజలకు కొత్త విషయమైంది.

నికి ప్రతిధ్వని అది. ఉత్తరప్రదేశ్ జాగృతి గీతాలు మరొక వీనుల విందు. ఈ ప్రకారం 5 గంటల సేపు సాగింది. మైలున్నర పొడవున ఉన్న ఆ ఊరేగింపు, త్వరగా నడచిన ఒక గవర్నరుపేట కేంద్రంలో 40 నిముషాలు పట్టింది. సగం దూరం వెళ్లేసరికే ప్రొద్దుగుంకి పోయింది. రాత్రి 8 గంటలకు సభాస్థలిని చేరారు. ఆ వెంటనే స్వాగతాధ్యక్షుని

జనసంఘ్ మాజీ అధ్యక్షుడు డా. రఘువీర సేకరించిన కళాఖండాలను సభలలో ప్రదర్శించారు. రఘువీర కోడలు డా. శారదారాణి దీనిని నిర్వహించారు

"నాయకులందరు ఎక్కడ? అన్నాడొక ప్రేక్షకుడు "అరుగో శ్రీ యజ్ఞదత్తశర్మ" అన్నాను. "అఖండ భారత్ అమర్ రహే" అంటూ నినాదం ఇస్తున్నారప్పుడాయన. "ఇదుగో కేదారనాథ్ సహాని, ఢిల్లీ నగరానికి మాజీ డిప్యూటీ మేయరు" అన్నా. చేయెత్తి జైకొడ్తున్నారాయన ఉత్తమరావ్ పాటిల్ను చూచావా? వారు పార్లమెంటు సభ్యులుగా పనిచేశారు" అన్నాను చిరునవ్వుతో చప్పట్లు చరుస్తూ. గీతం పాడుతున్నవారిని చూపి. ఆ మైకు ముందు "ఎద్దుల్ రాజ్యం వద్దుర బాబు అంటున్నారు మన ఆంధ్ర ఎం.ఎల్.సి. శ్రీ రంగారెడ్డి" అన్నాను, ఆయన ప్రశాంతంగా నిరాడంబరంగా వివాదాలు అంటూ సాగివెళ్తున్నారు. ఈ ప్రకారం నాయకులంతా పాదచారులై, పూర్తిగా ఊరేగింపులో మునిగిపోవడం ఆశ్చర్యం వేసింది ప్రేక్షకులకు. 'పద్దుర బాబు ఎద్దుల రాజ్యం' అంటూ తెలుగు జట్టు ప్రారంభించిన వివాదం తరతర అన్ని ప్రాంతాల జట్లలోకి ప్రాకి పోయింది. వినేవారికి వినోదం అది. ప్రజాహృదయా

ఉపన్యాసం, అధ్యక్షుని ప్రసంగం మున్నగు కార్యక్రమాలు రాత్రి 11 గంటలవరకు సాగాయి.

క్లుప్తంలో ఈ మహాసభలు దక్షిణ భారతంలో స్వీయ సంస్కృతీ శంఖారావం. ఇక్కడ జనసంఘానికి బలంలేదని గాని, బలపడే అవకాశం లేదనిగాని వాదించేవారికి గట్టి జవాబు. కాంగ్రెసు, కమ్యూనిస్టులు తప్ప వేరే బలవత్తరమైన పక్షం లేదని నిరాశ చెందుతున్నవారికి ఉత్తేజకరం ఇది. తమ ఆటలకు తిరుగులేదని భావించేవారికి సింహస్వప్నం. ఈ మహాసభలు ఈ ప్రాంతంలో ఒక అద్భుత విజయం. శ్రీ దీనదయాళ్‌జీ సభల ఆఖరున చేసిన ప్రసంగంలో అన్న ప్రకారం "ఇది ఊహించినదానికన్న ఎక్కువ విజయం. అయితే దీనితోపాటు కార్యకర్తలపై పెద్ద బాధ్యత కూడా వచ్చింది. దీనితోపాటు ఈ విజయానికి తగినస్థాయిలో కార్యవిస్తరణ జరగడంలో ఈ మహాసభల సంపూర్ణ సార్థక్యం ఉంటుంది."

– జాగృతి విలేఖరి

మార్క్సిజం-శ్రీరామరాజ్యం

ప్లేటో – అరిస్టాటిల్

గ్రీకు తత్వవేత్తలలో ప్లేటో, అరిస్టాటిల్ ప్రసిద్ధి పొందినవారు. ప్లేటో ఆదర్శరాజ్యాన్ని గురించి వివరించాడు. అరిస్టాటిల్ దానికి మెరుగులు దిద్దాడు. ఆదర్శవంతమైన నాగరికత నిర్మాణానికి వారిద్దరూ కృషి చేశారు. వారి బోధల సారాంశం...

ప్లేటో బోధించిన తత్వశాస్త్రం ఆదర్శం – వాస్తవికత అని రెండు భాగాలుగా ఉంటుంది. తన కాలంనాటి సమాజ స్వరూపాన్ని బాగా అధ్యయనం చేసిన తరువాత, 'ప్రజలు శీలాన్ని కోల్పోయిన స్థితిలో ఉన్నారు' అనే నిర్ణయానికి వచ్చాడు. గ్రీసులో అంతటా అమానవీయ ఘటనలు జరుగుతున్న కారణంగా... అతడు తన 'రిపబ్లిక్' అనే గ్రంథంలో ఒక ఆదర్శరాజ్య చిత్రణ చేశాడు. దానిని అనుసరించి, 'ఆదర్శం' నుంచి పక్కకు తప్పుకోకుండా ఎంతవరకు ఉండగలరో... అంతవరకూ రాజ్యానికి శుభాలు చేకూరగలవని ఆశించాడు. అందువల్ల అతడు ఆదర్శవాద పితామహుడు అయ్యాడు. సామ్యవాదానికి... ఫాసిస్టు సిద్ధాంతానికి కూడా ప్లేటో తత్వశాస్త్రమే మూలమైంది.

ప్లేటోకి తన గురువైన అరిస్టాటిల్ చెప్పిన 'సద్గుణమే జ్ఞానానికి ఆలంబనం' అన్న మాటపై విశ్వాసం ఉంది. అందువల్ల రాజ్యవవస్థలో సద్గుణాలకు ప్రాధాన్యం ఇచ్చాడు. అతని కాలంలో సమాజం మూడు విధాలుగా ఉంది... సంరక్ష కులు – సహాయ సంరక్షకులు – కర్షకవర్గానికి చెందినవారు. అతడు జ్ఞానాన్ని స్వర్ణంగా, విలువలను వెండిగా, వాసనలను (ఇహలోక సంబంధమైన కోరికలు) ఇనుముగా భావించాడు. ఇవి ఒకే శరీరానికి చెందిన మూడు విశేషణాలుగా స్వీకరించాడు.

సద్గుణాలతో నిండిన సంఘజీవనాన్ని స్థాపించడం కోసం అతడు ముందుగా సామ్యవాదాన్ని స్థాపించడం ముఖ్యం అని భావించాడు. సామ్యవాద రాజ్యంలో సామాన్యుల ఆస్తులను సంరక్షించడమే ప్రధానం అవుతున్నది. ప్లేటో వాస్తవిక స్వరూపమందు... వైయక్తిక సంపత్తి, పరివారం – నియమాల ప్రాధాన్యం కొన్ని అంశాలలో అవశ్యమని భావించాడు. అతని అభిప్రాయంలో స్త్రీ – పురుషుల స్థితి (జీవన పర్యంతమూ) శృంగార భావనలు, లౌల్యంలోనే మునిగి ఉంటాయి. పసిపిల్లల ఆలనా పాలనా, వారికి జవాబుదారీతనం రాజ్యంపైనే ఉంటా యన్నాడు. ఎందుకంటే ఆదర్శ రాజ్యంలో ఆదర్శ నాగరికతను కూడా స్థాపించవలసి ఉంది. కనుక అతడు తన సిద్ధాంతంలో స్త్రీల పాత్రను ఇంటికి పరిమితం చేయలేదు. నాగరిక జీవనం వారికి కూడా అవసరం అన్నాడు. వారికి సమాజంలో సమాన హక్కులు – అధికారాలు ఉంటాయన్నాడు.

ఆదర్శ స్థితి కోసం ఆదర్శవంతమైన విద్యా విధానం ఉండాలన్నాడు. అతని ప్రకారం 18 సంవత్సరాల ప్రాయం వచ్చేవరకూ పిల్లలందరికీ విద్య, వ్యాయామం అవసరం. దానివల్లనే ధైర్యం, సహనశీలత, మానసిక ఎదుగుదల వాటివల్లనే ఏర్పడతాయన్నాడు. దీనితోపాటు సంగీతాన్ని అభ్యసించడం వల్ల అది మనసుపై ప్రత్యక్ష ప్రభావం చూపిస్తుంది. దాని ప్రభావంతోనే ఆత్మసంయమ స్థితి సాధ్యమవుతుందని చెప్పాడు. 18 నుంచి 20 ఏళ్లు వచ్చేవరకూ సైనిక శిక్షణ, 20 నుంచి 30 ఏళ్లు వచ్చేవరకూ బుద్ధిని పెంపొందించే అంశాలైన గణితం, తర్కం, జ్యోతిషం వంటివాటిని, 30 నుంచి 35 ఏళ్లు వచ్చేవరకూ తత్వశాస్త్రాన్ని, 35 నుంచి 40 ఏళ్లు వచ్చేవరకూ సమాజ సేవను, 40 ఏళ్ల వయసు వచ్చిన తరువాత సత్యాన్వేషణలో భాగంగా సన్యాసం... ఇది ప్లేటో చెప్పిన బోధనా క్రమం. ఇటువంటి విద్యావిధానం వల్లనే వ్యక్తులు సద్గుణ సంపన్నులు అవుతారన్నాడు.

అరిస్టాటిల్ యదార్థవాది అయిన దార్శనికుడు. తన కాలానికంటే ముందుగా ఉన్న దాదాపు 150 వ్యవస్థలు, రాజ్యాంగ శాసనాలను అధ్యయనం చేసిన తరువాత, 'పాలిటిక్స్' అనే పేరుతో ఒక గ్రంథాన్ని రచించాడు. రాజతంత్రం, ఉచ్చజన తంత్రం, లోకహితాన్ని చేకూర్చే జనవాదాలను అతడు ప్రాకృత (ప్రాచీన) రూపాల లోనే స్వీకరించాడు. అత్యాచారం, సామంత తంత్రం, జనవాదం (ప్రజాస్వామ్యం)... అనేవి మొదటి మూడింటి వికృతి రూపాలుగా పేర్కొన్నాడు. ఈ విధంగా నియమ నిర్ధారణ – సంవిధాన వర్గీకరణ అనే రెండు పద్ధతులూ అతని నుంచే ప్రారంభమయ్యాయి. అతడు బోధించిన వాటిలో మూడోది... శక్తి పృథక్కీకరణ (వేరు పరచడం) అనేది. వ్యవస్థాపన, శాసనం, న్యాయం... ఈ మూడింటినీ అతడు విడివిడిగా పేర్కొన్నాడు.

4వ అంశంలో వివేకమే ముఖ్యమన్నాడు. దేశం ఎంతగా ప్రగతిని సాధించినప్పటికీ... వివేకం కూడా ఉండాలనే నియమాన్ని తప్పకూడ దన్నాడు.. నియమాలలో మళ్లీ పరంపరాగత నియమాలు, నైసర్గిక నియమాలు ముఖ్యమన్నాడు. సత్తాను సాధించుకోవడానికి నియమ పాలన అవసరం అన్నాడు. 5వ అంశం... అత్యంత సంపన్నులు, కటిక నిరుపేదలు లేకుండా మధ్యేమార్గంలో ఏర్పడిన వ్యవస్థనే అరిస్టాటిల్ ఆదర్శరాజ్యం అన్నాడు. ప్లేటో కనీసంగా 5,040 మంది వ్యక్తులతో ఏర్పడిన రాజ్యాన్నే ఆదర్శ రాజ్యమన్నాడు. కానీ అరిస్టాటిల్ ఆదర్శ రాజ్యమనేది గుణాత్మక – మంత్రాత్మకాలనే రెండింటి చేత సంతులితం కావాలని తలచాడు.

6. రాజనీతి శాస్త్రాన్ని అతడు రాజధర్మాల నుంచి వేరు పరిచాడు. అయితే ప్లేటో మాత్రం ఆచారం – శాస్త్రాలపైన ఆధారపడిన రాజనీతినే శ్రేష్ఠమని, ఉపయుక్తమని భావించాడు. అరిస్టాటిల్ అభిప్రాయంలో సద్గుణాలతో నిండిన నాగరికతను సాధించడానికి సద్గుణవంతమైన పాలనావిధానం ఉండడం ఆవశ్యకం. అరిస్టాటిల్ రాజనీతికి ప్రాధాన్య మిచ్చాడు. అయితే అతని లక్ష్యం మాత్రం ఆదర్శ నాగరికతా నిర్మాణమే అయి ఉన్నది. అతడు రాజనీతి శాస్త్రంగానే కాకుండా కళగా కూడా చూశాడు.

(వచ్చేవారం... అరిస్టాటిల్ బోధించిన రాజనీతి)

హిందీమూలం : కరపాత్రీ స్వామి
అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ

INTO YOUR LIFE, WE BRING LIGHT, WARMTH, & STRENGTH.

INTO YOUR LIFE, WE BRING SURYA ROSHNI.

Surya Roshni is the trusted companion bringing light, warmth, and care to every moment.
From purity in every sip to safe spaces, we bring innovation and reliability into your life.
Let's brighten up your world together!

Consumer Lighting | Steel & PVC Pipes | Fans | Appliances | Professional Lighting

I am SURYA | 50 YEARS OF TRUST | DURABLE PRODUCTS | ASSURED QUALITY

SURYA ROSHNI LIMITED | www.surya.co.in | surya | surya_roshni | surya.roshni | surya-roshni

Email: info@surya.in Tel.: +91-11-47108000

గణపతిదేవుడు

19

అనంతరం చింతనా శిబిరానికి ముగింపు ఉపన్యాసం చేశాడు గణపతిదేవుడు.

"రాజ్ఞి ధర్మిణి ధర్మిష్ఠాః
పాపే పాపః సమే సమః
లోకాస్తా మనువర్తనీతే
యథా రాజా తథా ప్రజాః

ఇది మహాపురుషులు శ్రీ తిక్కనామాత్యులు శిబిరం మొదటి రోజు చెప్పిన ధర్మశాస్త్రాలలోని సుభాషితం. నేను ఈ శిబిరం అనంతరం నా అవగాహన ఏమిటంటే యథా రాజాః.. తథా ప్రజాః కాదు. యథాప్రజాః.. తథా రాజా ః అని. ఇకపై తదనుగుణంగా పాలిస్తానని, తెలుగు ప్రజలందరినీ ఏకం చేస్తానని దృఢనీగా నమ్ముతున్నాను.."

శిబిరానికి హాజరయిన మేధావులు, శాస్త్రవేత్తలు, నిపుణులు, ప్రవీణులు, వణిజులు.. సమస్త కాకతీయ నియోగాధికారులు, సైన్యాధ్యక్షులు.. ఉద్వేగంతో నిలబడి చేతులెత్తి నమస్కరిస్తుండగా గణపతిదేవుడు నిలబడి వినమ్రంగా తలవాల్చి నమస్కరించాడు.

* * *

రెండు మాసాలపాటు సాగిన మేధోమథన చింతనాశిబిరం ముగింపునకు వచ్చింది. రాజ్య పాలనకు, ప్రజాశ్రేయస్సుకు, రాజ్యంలోని భౌగోళిక అంశాలు ముఖ్యంగా ఏయే ప్రాంతాలలో ఏయే సహజ వనరులున్నాయి. ఏయే ప్రాంతాలలో ప్రజలు అత్యంత సుఖవంతులుగా వైభోగాలను అనుభవిస్తున్నారు అదే సమయంలో ఏయే రాజ్యాలలో ప్రజలు అత్యంత పేదరికాన్ని అను భవిస్తున్నారు.. వంటి సమస్త అంశాలను కూలంకషంగా చర్చించారు.

ఇకపై తెలుగురాజ్యాలన్నింటిని ఏకం చేయడం ఎలా? తెలుగు ప్రజలంతా ఏకత్వభావంతో అన్ని ప్రాంతాలవారు ఒకే స్థాయి సాంఘిక ప్రమాణాలతో జీవించాలంటే.. ఒకే స్థాయి ఆర్థిక ఫలాలు పొందాలంటే ఏం చెయ్యాలి? అని ముగింపునాడు చర్చించారు.

"అద్భుతమైన చర్చలో ఎన్నో విషయాలు తెలుసుకున్నాను, నేర్చుకున్నాను. ఇక్కడ చర్చించి వాటిని ఒక్కొక్కటిగా మననం చేసుకుంటూ పరిపాలన సాగిస్తాను. మరిప్పుడు తక్షణ కర్తవ్యం?" అని గణపతిదేవుడు ప్రశ్నించాడు.

జవాబుగా తిక్కన ఏదో చెప్పబోతుండగా గంగాధరమంత్రి లేచి..."శిబిరం అత్యద్భుతంగా నిర్వహించిన అధ్యక్షులు, మహాకవులు తిక్కనామాత్యులకు వందనాలు. నిజానికి యుద్ధ వీరులం.. మా మండలంలోని ప్రజలకు ఉన్నంతలో సుఖశాంతులు కల్పించాలని మాత్రమే మా ఆలోచనగా ఉంటోంది. వారికి కావాల్సిన వస్తువులను వణిజులు, వృత్తికారుల అందుతున్నాయా? లేదా? అనేదే ఇప్పటివరకు నాబోటి మండలేశ్వరుల ఆలోచనా పరిధి. కాని ఈ శిబిరంలో శాస్త్రజ్ఞులు, విషయ ప్రవీణులు, న్యాయకోవిదులు, ధర్మశాస్త్రవేత్తలు చెప్పినవి విన్నప్పుడు నాకే మతిపోయింది. 'ఓహో.. ప్రజలకు ఇవన్నీ కావాలి.. వీటిని పాలకులు అందించాలి. అంతా శాంతి సౌఖ్యాలతో, వస్తు వైభోగంతో జీవించాలంటే తొలుత మహారాజులు ఏమిచేయాలి' అని ఆలోచించినప్పుడు అంతిమంగా నాకు తోచిన ఆలోచన ఒక్కటే.. తెలుగు సామ్రాజ్యం స్థాపించాలి. అందుకు భాష ప్రధాన అంశం కావాలి. అంటే తెలుగు మాట్లాడే ప్రజల రాజ్యం.. సామ్రాజ్యం ఏర్పడాలి. అప్పుడు తెలుగు ప్రజలంతా సమస్త సహజ వనరుల ఆలంబనతో అద్భుతమైన జీవితాన్ని గడవగలుగుతారు. ఆలోచనలు, మన జీవితాలు ఆఖరికి మన ప్రాణాలు దాని కోసమే ధారపోయాలి. అందుకు ముందుగా చిన్న చిన్న తెలుగుభాషా రాజ్యాలను జయించి. ఏక రాజ్యంగా ఏర్పరచాలి. అదే తెలుగు సామ్రాజ్యం!!"

శిబిరం మొత్తం చప్పట్లతో మార్మోగింది.

"అందుకు యుద్ధమే శరణ్యం.." అని ఎవరో అరిచారు.

యుద్ధవీరులంతా కత్తులెత్తి వీరావేశాలతో వికటాట్టహాసాలు చేస్తుండగా ఆనందంతో నవ్వు మోముతో వారికి సంఘీభావంతో తిలకిస్తున్న సమస్త మేధావి వర్గాన్ని పరికించిన గణపతిదేవుడు అందరితోపాటు ఉద్వేగంతో ఊగిపోతున్న తిక్కనార్యుని చూస్తూ మాట్లాడవలసినదిగా సైగ చేశాడు.

ఆయన మాట్లాడబోతుండగా ద్వారం వద్దనున్న కాపలాభటుడు గణపతిదేవుని సమీపించి ఆయనకు ఏదో చెప్పడం. ఆయన ఆదుర్దాగా ద్వారం వైపు కదలడం కనిపించి అంతా నిశ్శబ్దమయ్యారు.

ఓ జంట లోపలికి వచ్చింది..

వారు నతవాడి పాలకులు.. గణపతిదేవుని బావ ఒక్కమల్ల రుద్రయ, అక్క మైలమ, గణపతిదేవుడే కాదు మహాప్రధాని గంగాధరుడు, రేచర్ల రుద్రసేనాని కూడా వేగంగా వారి వద్దకు వెళ్లారు.

గణపతిదేవుడు ఆదుర్దాగా అడిగాడు, "బావగారు! అంతఃపురంలో ఉండకుండా సరాసరి సమావేశ మందిరానికే వచ్చేశారు? ఏమిటి.. దిగులుగా ఉన్నారు.. చెప్పండి ఏమైంది..??"

"మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నందుకు క్షమించాలి మహారాజా! మీ మాటకు కట్టుబడి కోటరాజ్య పాలకుడు..

సోదరుడు కోటబేతయ మాకు ధాన్యం పంపుతూ.. మా ప్రజలు ఇంత గంజి తాగడానికి సహకరిస్తూ పుణ్యం కట్టుకుంటున్నాడు. కానీ గతమాసం నుండి ధాన్యపుబళ్లు రాక ఆగిపోయింది."

"ఏమైందమ్మా.. ఎవరైనా అడ్డుకున్నారా?" రేచర్ల రుద్రయ అడిగాడు పెద్ద గొంతుకతో..

"అవును పెదనాన్నగారు. అడ్డుకున్నారు.."

"ఎవరు??" నాలుగైదు గొంతులు ఉచ్చస్వరంతో గర్జించాయి.

"వెలనాడు మండలేశ్వరుడు పృథ్వీశ్వరుడు.."

రెండే రెండు లిప్తల కాలం శిబిరం మాటరాక స్తంభించింది.

"మహాసేనాని.. సామ్రాజ్యస్థాపనలో మన తొలి యుద్ధం వెలనాడుపై.. సైన్యాన్ని సమాయత్తపరచండి. ఇదే నా ఆజ్ఞ!!" గణపతిదేవుడు గర్జించాడు.

శిబిరానికి అద్భుతమైన ముగింపు లభించింది.

తిక్కనామాత్యుని సమున్నత ఆలోచనకు తొలి బీజం పడింది.

* * *

సప్తాశ్వాలు పూన్చిన మహారథంపై కాకతీయ

మత్తి భానుమూర్తి

‘జాగృతి’ నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

మండలేశ్వరుడు గణపతిదేవచక్రవర్తి!!

తెలతెలవారుతున్నవేళ.. లేలేత భానుకిరణాల వెలుగు జిలుగుల మధ్య అనుమకొండ రాచవీధిలో మునుముందుకు వెళుతోంది మహారథం. అధికారిక పరివారం పరివేష్టించి కదలుతున్నారు. అందరికంటే ముందు రక్షకభట బృందం.. కాకతీయ కేతనం చేతబట్టి యవనాశ్వనీపై రాజప్రతినిధి కదలుతున్నాడు. అతని వెనుక మరో రథంపై పంచశబ్దాల వాద్యకారులు కూర్చుని రాచరిక వాద్య సంగీతాన్ని వినిపిస్తున్నారు.

మహామండలేశ్వరుడి రథంలో ఆయన వెనుక అంగరక్షకులైన లెంకలు నిలబడగా వారికి అటూ ఇటూగా కాకతీయ చిహ్నాలతో వింజామరలు, ఛత్రచామరాలు పట్టుకున్న పరిచారికలు..

కాకతీయ రాజ్యపాలకుని ప్రయాణం పూర్తి రాచరిక హోదాలతో పురవీధులలో సాగుతుంటే అప్పటివరకూ బద్ధకంగా కదలాడుతున్న పౌరులు.. ఆ దేవదేవుడే రథంపై ఊరేగుతున్నట్టుగా కళ్లింత చేసుకొని చూడసాగారు. ముకుళిత హస్తాలతో కైవారాలు చేయసాగారు.

ఆ మహారాజ పటాలం పోయిపోయి స్వయంభూ దేవాలయం ముంగిట ఆగింది. పురోహితులు పూర్ణకుంభ స్వాగతంతో ఆయనను లోపలికి తీసుకువెళ్లారు. ఆయన ముకుళిత హస్తాలతో ఆ దేవదేవుని ముందు నిలబడ్డాడు.

ఆయన ఆలోచనామయ దృక్కోణాన్ని పూర్తిగా సంస్కరించి ఆయన నిర్వహించవలసిన మహోన్నత కర్తవ్యాన్ని సుబోధకం చేసి కార్యోన్ముఖుడ్ని చేసింది శిబిరం. ఆ ఇరవై ఏళ్ల యువ మహాపాలకునిలో స్థిరపడిన మహా సంకల్పం ఏదో గోచరిస్తోంది. అది గుర్తించిన ఆ దేవదేవుడే గణపతిదేవుని వంక రెప్పవేయకుండా చూస్తున్నాడా! అన్నట్లు.. నూనె దీపాల వెలుగులో గోరువెచ్చగా ఉంది ఆ అంతరాళ ప్రాంగణం.

జీవితమంతా వెచ్చించి సాధించవలసిన కర్తవ్యం నిర్దిష్టమయ్యింది. ఆ శిబిరం ఆశయ సాధనకై ఇకపై ఏమిచేయాలో మదిలో పూర్తి ప్రణాళిక సిద్ధమయ్యింది. అందుకు కావాల్సింది తనపై తన నమ్మికకు ఆ దేవదేవుని తోడ్పాటు.. ఆశీర్వచనం..

“మాకు.. మా కర్తవ్యనిష్ఠకు పూర్తి ఆశీర్వాదం కావాలి దేవరా! ఆశీర్వదించండి”

పూజాదికాలు ముగిశాక.. మంది మార్బలాన్ని అక్కడే ఉండమంటూ ఒంటరిగా దేవళం లోపల విశాల ప్రాంగణంలో ఉపాలయాల వద్ద మహావృక్షాల కింద తిరుగాడాడు మౌనంగా. ఏవేవో ఆలోచనలు.. లోలోన కళపెళ లాడుతున్నాయి.

ఓ మహాసముద్రపు నడిమధ్య నుంచి ఓ మహాతిమింగలం మెల్లగా పైకి కదలుతున్నట్లు భావన.

అనంతరం తిరిగి కోటకు చేరాడు. ఊహా తీతంగా రెండు దుర్వార్తలు చెవిన పడ్డాయి.

మామగారు దేవగిరి పాలకుడు జైత్రపాల మహారాజు నిర్యాణం చెందారు.

గర్భవతి సోమల గర్భవిచ్ఛిత్తి!!

* * *

శోకసందమైన దేవగిరి..

మామగారి అంతిమయాత్రలో పాల్గొన్నాడు గణపతిదేవుడు. అందరి శోకానికి ఒక్క కారణమైతే గణపతిదేవుని శోకానికి కారణాలు రెండు. లేత వయస్సులో తల్లి కాబోతూ ఆనందపారవశ్య గీతికల్లో తేలిపోతున్న సోమలను తండ్రి మరణం తీవ్రంగా బాధించింది కాబోలు గర్భం నిలువలేదు.

ఆలుమగల మధ్య ఆనందక్షణాలే కాదు శోక సందర్భాలు కూడా అను బంధాన్ని దృఢతరం చేస్తాయి.

తెలిసిన వెంటనే ఉన్నపళాన వచ్చి హత్తుకున్న భర్తను గాఢంగా పెనవేసుకుని కట్టలు తెంచుకున్న దుఃఖంతో కంపించిపోయింది సోమలదేవి.

“నన్ను క్షమించాలి. మీకొక వారసుడిని ఇద్దామని కలులు కన్నాను.. కాని కాని..”

ఆ పై ఆమె గొంతు పూడుకుపోయింది. ఆర్తిగా ఆమెను మరింతగా అదుముకున్నాడు. మనసు అగాధాలలో ఇద్దరి మధ్య ఉన్న కాస్త దూరం లాంటిదేదో ఈ విషాద దుఃఖంతో పూర్తిగా తుడుచు పెట్టుకుపోయింది.

“చ్చ్.. ఇప్పుడేమైంది..మళ్లీ తమరు నెల తప్పే వరకూ ఇక్కడే ఉంటాను.. సరేనా..” అన్నాడు కొంటెగా. అది ఆమె పాలిటి మన్మథబాణమని అతనికి సంపూర్ణంగా తెలుసు. బాణం నిజంగానే అనుకున్నచోట అనుకున్నట్టే గట్టిగానే గుచ్చుకుంది. సోమల గుక్కపట్టి ఏడ్చింది సంతోషంగా. అందులో కాస్త ఊరడింపు ధ్వని..

జైత్రపాలుని దశదినకర్మలతోనే ఆ విషాదం ముగిసింది.

ఇక సింఘణ దేవుని పట్టాభిషేకం..ఆ మహాసంబరాలతో దేవగిరి, యాదవరాజ్యం సంతోష డోలికల్లో పులకించిపోతోంది.

“బావగారూ!మీ అమృతహస్తాలతో నన్ను దేవగిరి సింహాసనంపై కూర్చుండబెట్టాలి..” అన్నాడు సింఘణ.

అవతల వెలనాడుపై యుద్ధానికి కాకతీయ సైన్యం సిద్ధమౌతుండగా తను ఇక్కడ ఉండటం.. అయినా ఆలోచించి, ‘తప్పకుండా సింఘణ దేవా!నాకు మాత్రం అంతకంటే ఆనందం ఏముంటుంది..!?” అన్నాడు నవ్వుతూ.

అనుమకొండలో మహాసైనిక తంత్రజ్ఞులకు కొదువలేదు. తను లేకున్నా సైనిక సంసిద్ధత ఆగదు. కాని ఇక్కడ సింఘణదేవుడు తనకు కాబోయే శత్రువా? మిత్రుడా? తేల్చుకోవాలి. ఆయన మిత్రత్వాన్ని ఆహ్వానిస్తుంటే తానెందుకు దూరంగా ఉండాలి! తను స్వయంగా సోదరి భర్త మాత్రమే కాదు. గతంలో

కారాగారవాసిగా ఉండగా తన శక్తియుక్తులు కూడా చూసినవాడు కాబట్టి తనను గౌరవంగానే కాదు ఆత్మీయంగా కూడా చూస్తున్నాడని గణపతి నిర్ధారణకు వచ్చాడు.

అందుచేత అతని పట్టాభిషేకం వరకూ ఉండటం సబబే..

అంతేకాదు ఇద్దరి మధ్య మరొక ముఖ్య అంశం ఉంది. అది కవ్వల!

కవ్వలను సింఘణ వివాహం చేసుకోవాలని భావిస్తున్నట్లు కేయూర చెప్పినమాట ఇప్పటికీ మరుపురాదు. ఆ ఆఖరి రోజు కవ్వల కూడా చాలా ఆందోళనగా, గందరగోళంగా ఉండటానికి ఈ అంశమే కారణమని గణపతి భావన. ఆమె మరణానికి సింఘణ కారణం అవునా?కాదా? అనే సందేహం గణపతిని అప్పటి నుంచీ పట్టి పీడిస్తోంది.

గణపతిదేవుడిని దాదాపు చెయ్యి పట్టి లాక్కూపోసాగాడు గుణకారుడు. అతని మాటలకు కంగుతిన్న గణపతిదేవుడు చేసేది లేక అతని వెంట నడుస్తూ అడిగాడు.

"వాళ్లు పిచ్చివాళ్లా..? ఎలా...??"

"వాళ్ల అమ్మాయిని ఎవరో ముక్కలు ముక్కలుగా నరికి చంపేశారట. దాంతో వాళ్లు పిచ్చి వాళ్లయ్యారట."

"మరి వాళ్లకు మరో అమ్మాయి ఉందని విన్నాను. ఆమె సంగతి?"

"వాళ్లకు ఇంకో అమ్మాయి ఉందా..!? అరె. నాకు తెలియదే?!!"

ప్రూవ్డిపోయాడు గణపతిదేవుడు.

కవ్వల తన కళ్ల ముందే చనిపోయింది. బాల కవ్వల ఏమైందో తెలియదు. చనిపోయిన కవ్వలకు చెల్లెలు ఉన్నట్లు వీడికి తెలియదు. మరి ఎవ్వరికి తెలుసు.. బాలకవ్వల ఏమైంది!? ఆమెను ఎవరు వివాహం చేసుకున్నారు!? ఇప్పుడు ఏ రాజ్యంలో ఉన్నట్లు?! ఫ్చ్.. అన్ని ప్రశ్నలే..

కానీ సింఘణ ప్రవర్తనలో ఆ అంశం ఏనాడూ గణపతికి కనిపించలేదు. అదే మరీ గందరగోళ పరుస్తోంది. ఏది ఏమైనా కవ్వల తనతో అన్యోన్యంగా ఉండటం సింఘణకు తెలిసిన సంగతేనని గణపతి నమ్మకం.

సింఘణ అభిమానంగా ఉండటం.. కవ్వల అంశం.. భవిష్యత్ రాజకీయ సంబంధాలు.. ఈ మూడు భావనలు.. సింఘణ పట్టాభిషేకం వరకు గణపతిని అక్కడే ఉండేలా చేశాయి. మరోపక్క సోమలతో అన్యోన్యత. తను అక్కడే మరికొన్ని రోజులు ఉంటే ఆమె ఎంతో సంతోషిస్తుంది.

ఇంకొకవైపు మదినిండా నాగతిస్య, కేయూర, కవ్వల.

ఈముగ్గురి గురించి ఏమైనా సమాచారం దొరుకుతుందేమోననే ఆశ. వారి గురించి ఎవ్వరిని అడగలేదు. ఎక్కడైనా ఎప్పుడైనా కనిపిస్తారేమోననే ఆశతో దిక్కులు చూడటమే చేయగలిగింది.. చేస్తోంది..

గణపతిదేవునికి విదూషకునిగా గుణకారుడు అనే యువకుడ్ని నియమించారు. సాధారణంగా రాజభవంతుల్లో అతిథులైన మహారాజ స్థాయి బంధువులకు కాలక్షేపంగా విదూషకులను నియమిస్తారు. ఆయనకు కాస్త హాస్యకథలు, చతుర సంభాషణలతో ఆహ్లాదం కలిగించడం ఈ విదూషకుల పని.

గణపతి కంటే కాస్త పెద్దవాడయిన గుణకారుడు కూడా సింఘణ బంధు వర్గంలోని వాడేనట. అతనే చెప్పాడు.

కవ్వల సింఘణ మేనత్త కుమార్తె అని గణపతికి తెలుసు. ఈ గుణకారుని ద్వారా ముచ్చట్ల సమయంలో వాళ్ల గురించి కొంత సమాచారం సేకరించాడు.

నిజమే. జైత్రపాలునికి ఇద్దరు చెలెళ్లు. అంటే సింఘణకు ఇద్దరు మేనత్తలు. వాళ్లంతా రాజనగరిలోనే నివాసం. పెద్దామెకు కవలలైన ఆడపిల్లలున్నారు.

పట్టాభిషేక మహోత్సవ సందడిలో ఓ రోజు గుణకారుడిని కూడా వదిలేసి మెల్లగా రాజనగరిలోకి ప్రవేశించాడు ఒంటరిగా. ఉత్సవాల సందడిలో రాజనగరి కూడా హడావిడిగా ఉండటంతో ఎవ్వరూ గుర్తించడం లేదని ధైర్యం చేసి తలవంచుకుని ముందుకుపోతున్నాడు. పోయిపోయి ఆ సదరు పెద్ద మేనత్త ఇంటివద్దకు చేరాడు.

ఇక ఇంటి తలుపు తట్టడమే తరువాయి. వెనక ఎవ్వరో పిలిచారు.

"గణపతిదేవ మహారాజా.. తమరేనా??"

ఒళ్లు చల్లబడింది గణపతికి. మెల్లగా వెనక్కు తిరిగి చూశాడు.

గుణకారుడు!!

ఇదేవిటి వీడిని వదిలించుకుని వస్తే ఇక్కడికెలా దాపురించాడు?!

"అరెరే.. తమరే!.. తమరు రాచనగరిలో??" వాడు విస్తుపోయి చూస్తున్నాడు.

గణపతికి కూడా అదే ఆలోచన వచ్చింది. 'తన విదూషకుడు.. వీడు ఇక్కడ ఉండడం ఏమిటి?!'

అప్పుడే ఓ ఉపాయం కూడా మెరుపులా తట్టింది.

"నీ కోసమే మిత్రమా! నీ నివాసం ఇక్కడే అని తెలిసి అలా వ్యాహ్యాళికి వచ్చినట్లుగా ఉంటుంది..మీ ఇల్లూ చూసినట్లుగానూ ఉంటుందని వచ్చానన్నమాట. అదన్నమాట.." అన్నాడు నవ్వలేక నవ్వుతూ.

"ఆహా! సాక్షాత్తూ కాకతీయ మహారాజులుం గారు మా ఇంటికి అతిథిగా వేంచేయడం ఏమి నా అదృష్టం.

'ప్రభూ!' అని అడగడానికి కూడా అర్హతలేని వాడిని. అలాంటిది మా ఇల్లు వెదుకుతూ తమరు రావడం అంటే.. ఆహా పరంధామా.. కృష్ణ కృష్ణా.." పులకించిపోతున్నాడు గుణకారుడు.

సమస్య కాస్త తప్పింది. సరే.. కవ్వల సంగతి తెలియాలి. ఎలా? చేతిలో ముద్ద అయితే పెట్టుకున్నాడు.. కాని అది నోట్లోకి వెళుతుందో లేదో అన్నట్లుంది పరిస్థితి.

"మహారాజా.. అదిగో ఆ రెండో వీధిలోనే మా గృహం తమరు పావనం చేయాలి."

"వెళదాం. ఈ ఇల్లు ఎవరిదీ.. ఎవరున్నారు లోపల??" తెగించి ద్వారం వైపుగా కదిలాడు.

గబుక్కున ముందుకొచ్చి ఆపాడు గుణకారుడు. "అయ్యా అది.. అదొక పిచ్చివాళ్ల ఇల్లు. మన సింఘణదేవుల వారి మేనత్తగారు, వారి భర్తగారు. ఇద్దరూ పిచ్చివాళ్లు. ఈ ఇంట్లోనే వైద్యుల రక్షణలో ఉన్నారు. అందుకని మనం అటు వెళ్లకూడదు. వేగులవాళ్లు చూస్తే.. అమ్మో.."

గణపతిదేవుడిని దాదాపు చెయ్యి పట్టి లాక్కూపోసాగాడు గుణకారుడు.

అతని మాటలకు కంగుతిన్న గణపతిదేవుడు చేసేది లేక అతని వెంట నడుస్తూ అడిగాడు.

"వాళ్లు పిచ్చివాళ్లా..? ఎలా...??"

"వాళ్ల అమ్మాయిని ఎవరో ముక్కలు ముక్కలుగా నరికి చంపేశారట. దాంతో వాళ్లు పిచ్చి వాళ్లయ్యారట."

"మరి వాళ్లకు మరో అమ్మాయి ఉందని విన్నాను. ఆమె సంగతి?"

"వాళ్లకు ఇంకో అమ్మాయి ఉందా..!? అరె. నాకు తెలియదే?!!"

ప్రూవ్డిపోయాడు గణపతిదేవుడు.

కవ్వల తన కళ్ల ముందే చనిపోయింది. బాల కవ్వల ఏమైందో తెలియదు. చనిపోయిన కవ్వలకు చెల్లెలు ఉన్నట్లు వీడికి తెలియదు. మరి ఎవ్వరికి తెలుసు.. బాలకవ్వల ఏమైంది!? ఆమెను ఎవరు వివాహం చేసుకున్నారు!? ఇప్పుడు ఏ రాజ్యంలో ఉన్నట్లు?! ఫ్చ్.. అన్ని ప్రశ్నలే..

"అయ్యా.. మహానుభావా. ఇదే మా ఇల్లు. దయచేయండి.." గుణకారుని మాటలు గణపతికి వినిపిస్తున్నాయో లేదో గణపతికే తెలియడంలేదు. అతని కుటుంబంతో ఏదో గడిపినట్లు గడిపి రాజప్రాసాదానికి తిరిగి వచ్చేశాడు.

నిరాశగా అనుమకొండకు తిరిగి చేరుకున్నాడు.

రాజప్రాసాదంలో ఆంతరంగిక కార్యదర్శి మయభట్టు ఓ లేఖ ఆయన చేతికి అందిస్తూ... "మన ప్రత్యేక అతిథి డిండిమ గారు రాసినది. తమరికి అందజేయమన్నారు."

భృకుటి ముడివడింది. శిబిరం అయ్యాక కూడా డిండిమను వివిధ మంత్రిత్వ నియోగులకు తగిన సూచనలు ఇవ్వవలసినదిగా కోరి రాజప్రాసాదంలోనే అతిథిగా ఉంచుకున్నాడు.

"క్షమించాలి మండలేశ్వరా. తమరి ఆతిథ్యాన్ని స్వీకరించలేకపోతున్నాను. రాచమర్యాదలతో తిని కూర్చోవడం నాకు సరిపడని సంగతి. ప్రజల్లో.. అదీ బీదా బిక్కి మధ్య తిరగడం నాకు ఆనందం. వెళ్లిపోతున్నాను. దయచేసి నా కోసం వెదకకండి. మనం చర్చించుకుని నిర్దేశించుకున్న విధివిధానాలతో మీరు పాలిస్తున్నారని నేను నమ్మినప్పుడు.. తమరు కాకతీయ సామ్రాజ్యాన్ని స్థాపించి చక్రవర్తిగా గుర్తింపు పొందినప్పుడు.. తప్పక కలుస్తాను. శలవు. అనేకానేక వందనాలతో.. డిండిమ.."

* * *

మూడవ మెట్టు: తొలి యుద్ధ విజయాలు

'మానవ జీవన వికాసంలో భాషల పరిణామం ఓ అద్భుతం. ఇప్పుడు భాషలు ఎంతో స్పష్టమై.. వాటికి ఆయా రాజ్యాలలో వ్యాకరణాలు కూడా లిఖిస్తున్నారు. నిన్నటివరకు తెలుగన్నడ మాట్లాడే రాజ్యాలు.. తమిళ తెలుగు మాట్లాడే రాజ్యాలు, మరాఠ తెలుగు మాట్లాడే రాజ్యాలు ఉన్నాయి. అలాగే మొత్తంగా తెలుగు మాట్లాడే రాజ్యాలలో పీఠభూమి రాజ్యాలు, మధ్య తీరస్త రాజ్యాలు, దిగువ దక్షిణాది రాజ్యాలు అనే విభజన చేసుకుంటే పీఠభూమి ప్రాంతంలో చిన్న రాజ్యాలు నలభైమూడు, మధ్య తీరాస్త ప్రాంతంలో చిన్నరాజ్యాలు యాభై ఆరు, దిగువ దక్షిణాది ప్రాంతంలో చిన్న రాజ్యాలు నలభై రెండు... మొత్తంగా తెలుగుభాష మాట్లాడే చిన్న రాజ్యాలు నూట నలభై వొక్కటి ఉన్నాయి మహారాజా.

ఇక దక్షిణ సరిహద్దులో తమిళరాజ్యాలలో తెలుగు మాట్లాడే గ్రామాలు వంద, ఆగ్నేయంగా మరో పాతిక, నైరుతి మూలగా తెలుగు, తమిళ, కన్నడ మాట్లాడే రాజ్యాలు పాతిక ఉండగా గ్రామాలు రెండు వందలు ఉన్నాయి.

ఇక పడమటి సరిహద్దు వెంట కింద నైరుతి నుంచి పైన వాయవ్యంగా ఇరవై రెండు రాజ్యలుండగా, మరో మూడు వందల గ్రామాలుంటాయి. ఉత్తరాదిన పద్దెనిమిది రాజ్యాలుండగా రెండువందల పైచిలుకు గ్రామాలుంటాయి. వీటినన్నింటిని కలిపి ఒకే రాజ్యం చేస్తే అదే తెలుగుభాషా రాజ్యం.. ఆంధ్ర సామ్రాజ్యం అవుతుంది. తమరు సాధించవలసినది అదే.."

బుద్ధయరెడ్డి, భౌగోళరాజ్య సంబంధాల నిపుణుడు.

'మానవజీవన వికాసంలో భాషల పరిణామం ఓ అద్భుతం. ఇప్పుడు భాషలు ఎంతో స్పష్టమై.. వాటికి ఆయా రాజ్యాలలో వ్యాకరణాలు కూడా లిఖిస్తున్నారు. నిన్నటి వరకు తెలుగన్నడ మాట్లాడే రాజ్యాలు.. తమిళతెలుగు మాట్లాడే రాజ్యాలు, మరాఠ తెలుగు మాట్లాడే రాజ్యాలు ఉన్నా యి. అలాగే మొత్తంగా తెలుగు మాట్లాడే రాజ్యాలలో పీఠభూమి రాజ్యాలు, మధ్య తీరస్త రాజ్యాలు, దిగువ దక్షిణాది రాజ్యాలు అనే విభజన చేసుకుంటే పీఠభూమి ప్రాంతంలో చిన్న రాజ్యాలు నలభైమూడు, మధ్య తీరాస్త ప్రాంతంలో చిన్నరాజ్యాలు యాభై ఆరు, దిగువ దక్షిణాది ప్రాంతంలో చిన్న రాజ్యాలు నలభై రెండు... మొత్తంగా తెలుగుభాష మాట్లాడే చిన్న రాజ్యాలు నూట నలభై వొక్కటి ఉన్నాయి మహారాజా.

చింతనా శిబిరంలో.

"చిన్న రాజ్యాల పాలన భయంకరం మహారాజా .. ఈ ఆధునికయుగంలో కూడా సామాన్య ప్రజల కష్టాలు తీరక పోవటం అటుంచి ఏడాదికేడాది పెరుగుతున్నాయి. అసలు ఈ చిన్నచిన్న రాజ్యాలు ఎలా ఏర్పడుతున్నాయో అనూహ్యం. అవి ఎలా ఏర్పడుతున్నాయో చెప్పుకోవడం ఈ చింతనా శిబిరం ఉద్దేశంకాదు. ఆయా రాజ్యాలలో ప్రజల కడగళ్లను గుర్తించి,అందుకు కారణాలు, నివారణో పాయాలు చర్చించుకోవాలి. చాలా రాజ్యాలలో కనీస సహజ వనరులు ఉండవు. ఏవో అడవులు కొట్టి చిన్న చిన్న గ్రామాలను బెదిరించి కొన్ని ప్రాంతాలను కలుపుకొని రాజ్యంగా ప్రకటించుకుని.. పాలన అనే దౌర్జన్యం చేస్తున్న రాజులు ఎందరో రాచరిక పాలనా వ్యవస్థ ఏర్పాటు చేసుకుంటారు. ఓ బలిష్టమైన కోట కట్టుకుంటారు. అందులో రాజప్రాసాదం అనే స్వర్గతుల్య మైన నివాసం.. ఓ పాతికమంది స్త్రీలను చెరపట్టి ఓ అంతఃపురం.. పరిచారికలు, భటులు.. ఆర్భాటాలకు తక్కువ ఉండదు. ఇదంతా ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసుకున్న సొమ్ముతో మాత్రమే. పైగా ఎప్పుడూ పక్క రాజ్యాలను, సరిహద్దు గ్రామాలను కలుపుకొని పెద్దరాజ్యం చేసుకుందామని.. మరిన్ని పన్నులు వసూలుకు అవకాశం ఉంటుందనే ఆలోచన. ఒక రాజ్యానికి పక్క రాజ్యం ఎప్పటికి శత్రు రాజ్యమే. పక్కరాజ్యం సహాయం తీసుకుందామనే ఆలోచనే లేదు.. రాదు. ఎందుకంటే దానిని ఎప్పుడు కబళిద్దామనే ఆలోచనే కాని కలిసి పరస్పరం సహాయ సహకారాలు ఇచ్చి పుచ్చుకుందాం అనే ఆలోచనే లేదు. ఆయా పేద చిన్నరాజ్య ప్రజల సమస్యలు తీరాలంటే అన్నింటిని కలిపి పెద్ద రాజ్యం.. సామ్రాజ్యం చేయడమే పరిష్కారం.

చిన్నరాజ్యాల సమస్యల నిపుణుడు శాంభవ రాయడు చింతనా శిబిరంలో.

* * *

అంతఃపురం, అనుమకొండ రాజప్రాసాదం ఆనందంతో గంతులు వేస్తున్నాడు గణపతిదేవుడు.

మందిరం పైకప్పు లేచిపోయేలా అరుస్తున్నాడు. తల్లులిద్దరూ దగ్గరగా కూర్చుని కొడుకు ఆనందాన్ని యుద్ధ విజయాన్ని చూస్తూ వాళ్లు కూడా ఆనంద బాష్పాలు తుడుచుకుంటూ పగలబడి నవ్వుతున్నారు. అప్పుడే మరో యుద్ధ వార్తాహరుడు వచ్చాడు. అర్ధరాత్రి నుండి ఇప్పటికి వీడు ఇరవై ఐదవ వాడు.

(సశేషం)



కళారమణి

మృణాళిని అంటే పద్మాల సమూహం. తామరపువ్వు, కమలం. అరవిందం. కుముదం. జలజం. శతపత్రం. సరోజమన్నా, రాజీవమన్నా, వనజ అని పిలిచినా, సరోజనిగా వర్ణించినా అది అందానికీ ఆనందప్రదానికీ మారుపేరు.స్వచ్ఛతకు, వికాసానికి పర్యాయంగా ఉంటుందీ పూబాల. ఒకటిగా కాదు– అనేకంగా పద్మాలుంటే, జీవన సరోవరం ఎంత బాగుంటుందో!అందచందాలతో చూపరులకు కళానందాన్ని అందించే పేరు మృణాళిని. నర్తనతో అంతటి ప్రత్యేకత సాధించిన కళారమణి.ఆమె నుంచి నృత్యశిక్షణ పొందినవారు వేలల్లో ఉంటారు. స్వస్థలం కేరళ. బాల్యమంతా స్విట్జర్లెండ్‌లో. అనంతర విద్యాభ్యాసం కలకత్తాలో. నృత్య నిపుణత్వ సాధన అమెరికాలో. తదుపరి నివాసం భారతదేశంలోనే.ఈ దేశంలో ఎన్నో సేవలు చేశారామె. సరికొత్త నాట్యరీతుల్ని సృజించారు. 'పద్మభూషణ' అయ్యారు పేరుకు తగినట్లే! జనవరి మూడోవారం అనగానే.... మనందరి స్మృతి పథంలో తళుక్కుమంటారామె. సరిగ్గా దశాబ్ది క్రితం తను శాశ్వతంగా కన్ను మూసినవుడు – అప్పటి రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ 'జాతికి కీర్తి కిరీటం మృణాళినీ సారాభాయ్' అని శ్లాఘించారు.

నర్తకీమణులు ఎందరో ఉంటారు. దేశవిదేశాల్లో కళాప్రదర్శనలిస్తుంటారు. మృణాళిని మాత్రం ఎక్కడ ఏ ప్రదర్శన ఇచ్చినా, పట్టం కట్టింది భారతీయతకే. ఎలుగెత్తి చాటింది భారతీయతనే. ఇంతటి దేశాభిమానం ఆమెకు మొదటి నుంచీ ఉంది.

అమ్ము స్వామినాథన్ ఒక సామాజిక కార్యకర్త. దేశీయ సంప్రదాయాలకు ప్రచారం కలిగించిన క్రియాశీలి. ఫలితంగా పార్లమెంటుకు ఎన్నికయ్యారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలోనూ ముందు నడిచారు. రాజ్యాగపరిషత్ సభ్యులయ్యారు. ఆ ప్రముఖురాలి తనయే మృణాళిని.

దేశం, సామాజిక బాధ్యత, నైతిక విలువలు, ఆచరణాత్మకత గురించి తల్లి నుంచి అలవరచుకున్నారు మృణాళిని. పౌరవిధులు, ప్రశ్నించే తత్వం, నాయకత్వ పటిమను పరిపూర్ణంగా అవగాహన చేసుకున్నారు. ఎటువంటి స్థితినైనా తనకు అనువుగా మలుచుకునేంత నేర్పును సొంతం చేసింది.

కాలక్రమంలో మార్పుచేర్పులు చోటు చేసుకున్నాయి. కుటుంబ పరిణామాల కారణం ఆసక్తిగా, నివాసం స్విస్‌కి మారింది. అక్కడ ఉండగానే, నాట్యకళ పట్ల ఆసక్తి పెరిగింది. అక్కడి విద్యా లయంలో చేరి, విదేశీ నాట్యరీతిని గమనించారు. విలక్షణంగా ఉండే భారత నృత్య విధానం మీదా మక్కువ పెంచుకుంది. తొలి నుంచి ఆమె ఆలోచనలన్నీ భారతీయతవైపే. ఫలితంగా భారత్‌కు పయనం. అదీ శాంతినీకేతన్‌కు!అక్కడ అధ్యయనం పరిశీలన, విశ్లేషణ, బోధన, నృత్య కార్యక్రమాల నిర్వహణంతో కాలం శరవేగంగా గడిచింది. ఆ విశ్వవిద్యాలయ ప్రాంగణంలోనిదే 'ఆనంద పాఠశాల.' ఇప్పటికీ మృణాళిని పేరిట ఉంది.

శాంతినికేతనం విశ్వభారతీ విద్యాలయం. పశ్చిమబెంగాల్‌కు మణిమకుటం. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ఉంది ఆ వర్సిటీలోనే. సంగీత, నృత్య, తదితరాల సాంస్కృతిక విభాగమూ అందులోనే.

విదేశీ నర్తకులతో పరిచయం విస్తరించింది. మకాం అమెరికాకు మారింది. ఆ దేశపు తీరుతెన్నులనూ సమగ్రంగా గ్రహించారు.అక్కడి ప్రసిద్ధ సంస్థ ' అమెరికన్ అకాడమీ ఆఫ్ డ్రమెటిక్ ఆర్ట్స్' పలు ప్రయోగాలకు నాంది. సంవత్సరాలు దాటుతున్న కొద్దీ ఆమె యోచనలన్నీ భారత్ చుట్టూ పరిభ్రమించాయి.

పర్యవసానమే, తిరిగి భారత్‌కు రాక. ఆ సమయంలోనే రెండు భారతీయ నర్తనరీతుల(భరత నాట్యం, కథాకళి)పై మృణాళిని అనురక్తి దట్టంగా అల్లుకుంది.

భరత నాట్యంలో....తంజావూరు, కళాక్షేత్ర, పండనల్లూర్ తదితర శైలులున్నాయి. వాటిలోని నాటకీయత, హావభావ ప్రాధాన్యత, భావోద్విగ్నతలను బాగా ఆకళింపు చేసుకున్న



మృణాళిని మరికొన్ని నృత్య భంగిమలను జత చేశారు. దేశీయ సాంస్కృతిక వారసత్వ అంతర్భాగంగా ఉంచేందుకు ఎంత చేయాలో అంతా చేశారు. కళాత్మక వ్యక్తీకరణకు ప్రాధాన్యమిచ్చారు.

కేరళకు సంబంధించిన కథాకళికి జాతీయ, అంతర్జాతీయ ప్రశస్తి. నృత్యంతో నాటక ప్రదర్శన అన్న మాట. ఇందులో రామాయణ, భారతాది ఇతిహాసాల నుంచి పాత్రల ప్రదర్శనలు.

కథా విధానమంతా హావభావ ప్రకటనే. జతగా – ధగధగల ఆభరణాలు, తళుకుబెళుకుల కిరీటాలు. మెరుపుల దుస్తులు. ఆకర్షణీయ అలంకరణలు.ఏ రూపం ప్రదర్శించాలన్నా ఎంతో అనుభవ సామర్థ్యం ఉండాలి. ఏదీ మాట్లాడకుండానే, భావ వ్యక్తీకరణలతో కథనంతా నడిపించాలి.

ఓర్పు, నేర్పు ఉంటే తప్ప– ఇతరులకు ఇదంతా అసాధ్యం. వర్తమాన పరిస్థితులను, ఆధునిక విధి విధానాలను జోడించటంలో మృణాళిని కృతకృత్యులయ్యారు. ప్రతీ ప్రదర్శనలోని ప్రతీ పాత్రకీ ఒక విశిష్టత కలిగేలా తనవంతు కృషిని కొనసాగించారు.

ఈ అన్నీ ఉత్తమ ఫలితాలనిచ్చాయి. ఆమె పేరు ప్రఖ్యాతులు ఖండాంతరాలకు చేరాయి. ఎన్నో దేశాలకు వెళ్లివచ్చారు. వెళ్లిన ప్రతీచోటా భారతీయ సంస్కృతికి పట్టాభిషేకం చేసి, రసజ్ఞ వీక్షకుల ప్రశంసలెన్నింటినో అందుకున్నారు. విలక్షణత చాటారు.ఆమె దర్శకత్వ ప్రతిభ ఇంతా అంతా కాదు. వందలాది ప్రదర్శనలకు మార్గదర్శనం చేయడంలో, వేదికలమీద జనరంజకంగా దిద్ది తీర్చడంలో ఎప్పటికప్పుడు నూతనత్వాన్ని ఆవిష్కరించారు. కళారూపాలు ఎంతో విభిన్నంగా ఉంటే అంతా బాగా ప్రేక్షకుల సమాదరణకు మూలమవుతాయి. అలా అని, ఆ విభిన్నత శాస్త్రీయ సిద్ధాంతాల పరిధి దాటిపోకూడదు. 'శాస్త్రీయత, సృజనాత్మకత పరస్పర ప్రోత్సాహకాలుగా ఉండి తీరాలన్నది నా లక్ష్యం. అప్పుడే ఏ కళాప్రక్రియలకైనా ఘనత కలుగుతుంది. అది శాశ్వతంగా నిలిచిపోతుంది. నా ప్రయత్నమంతా ఇందుకే'అనేవారామె. ఆశయాలకు తగిన సహకారం కుటుంబ నుంచి పూర్తి స్థాయిలో లభించింది.

మృణాళిని భర్త విక్రం సారాభాయ్ ఎంత ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తో మనందరికీ తెలుసు. ఆయనది విజ్ఞానరంగమైనా, కళారంగంలోని సతీమణికి అన్ని విధాలా ఉత్సాహ ప్రోత్సాహాలందించారు. భర్తది నిరంతర శాస్త్రాన్వేషణ అయితే, భార్యది సదా సర్వదా కళాపోషణ. కుమార్తె మల్లికా సారాభాయ్ తల్లి నుంచి కళాత్మకతను సంపూర్ణంగా పుణికి పుచ్చుకున్నారు. తానూ నృత్యరంగాన్నే ఎంచుకుని, మాతృమూర్తి అడుగుజాడల్లో నడిచారు. అమ్మ మాదిరే భరత నాట్యం, కూచిపూడి పట్ల అభిరుచి పెంపొందించుకున్నారు.

నర్తకిగా, నృత్యదర్శకురాలిగా కూడా మల్లిక పేరు సంపాదించడంలో జనని పాత్ర, ప్రాధాన్యత ఎంతైనా ఉంది. కుటుంబ నేపథ్యాన్ని అనుసరించి, సామాజిక సేవా కార్యకర్తగానూ అందరి మన్ననలూ అందాయి ఆమెకి. తనూ పద్మభూషణురాలు అయ్యారంటే, అదంతా అమ్మ మృణాళినికే చెందుతుందనడం ఎంతైనా విశేషాంశం. ఇప్పటికీ కృతజ్ఞతలందిస్తున్నారు అవకాశం లభించిన ప్రతిసారీ!

విదుషీమణి మృణాళిని అప్పట్లో 'దర్పణ' అనే సంస్థను స్థాపించారు. పేరుకు తగినట్లు, అద్దంలో చూసినట్లు, చూపినట్లు నృత్యాభినయ కౌశల్యాన్ని వెలుగులోకి తెచ్చారు. అనేకమంది యువకళాకారులకు వేదిక కల్పించారు. వందలాది ప్రదర్శనలిచ్చిన మృణాళిని, ఫ్రాన్స్‌లో మరువరాని అనుభవం కలిగిందని ఒక ఇంటర్వ్యూలో విపులీకరించారు. ప్యారిస్ నగరంలోని థియేటర్‌లో ప్రదర్శించినపుడు, కళాభిమానుల నుంచి మరి ఏ ఇతర ప్రాంతంలోనూ రానంత అద్భుత గుర్తింపు అక్కడ లభించిందని ఎంతో సంతోషాన్ని వ్యక్తపరిచారు.

యునైటెడ్ కింగ్‌డమ్‌లోని యూనివర్సిటీ ఆమెకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఫ్రాన్స్‌లో ఉన్న సంస్థ ప్రత్యేక ప్రశంసగా పతకాన్ని బహూకరించింది. మెక్సికో సంస్థ స్వర్ణపతకం అందజేసింది.

ఎన్ని సత్కారాలు వరించినా, బిరుదులు కోరి వచ్చినా నిగర్వత్వమే ఆమెకి సహజ ఆభరణంగా ఉండేది. పిల్లలను ఎంతగానో ప్రేమిస్తూ అనేక ప్రక్రియలను వెలువరించారు. చిన్న పిల్లల మనస్తత్వం ఎరిగిన ఆమె వారి భావాల విపులీకరణతో వచన రచనలెన్నో చేశారు. దేశ రాజధానిలోని సంగీత నాటక అకాడమీ వేదికమీద పురస్కృతిని స్వీకరించి ఇప్పటికి మూడు దశాబ్దాలు! నాటికలు, కథలు బాలల కోసం రాయడంలో ఉన్న ఆనందం ఎంత పెద్ద పురస్కారం అందుకున్నా తనకు కలగదని వినమ్రంగా అన్నారు ఆ రోజున.

'దశాబ్దాలుగా కళారంగంలో ఉన్నారు. పేరెంతో సంపాదించారు. ఇప్పుడు మీ వయసు పెరుగుతోంది. ఇంకా ఎందుకు ఇంతగా శ్రమ తీసుకుంటున్నారు' అని ఓ సందర్భంగా పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు, 'నేనూ, నాట్యం వేరు కాదు. దూరం కావడం, దూరంగా ఉండటం జరగని పని'అనే సమాధానం అపూర్వం! ఈ మూడు వాక్యాలూ చాలు... ఆమె అంకితభావాన్ని ఉదాహరణ సహితంగా వెల్లడించడానికి!

కళకి, ఆరోగ్యానికి ఉన్న అవినాభావ సంబంధాన్ని వివరిస్తూ – 'కళ అంటే లోపలి. ఉద్వేగాన్ని వ్యక్తం చేయడం! దీనివల్లనే కళాకారులకు మానసిక ఆరోగ్యం రెట్టింపు అవుతుంది. శారీరక ఆరోగ్యమూ సహజంగానే పెంపొందుతుంది. అందుకే ఏ కళాప్రక్రియ అయినా ఆరోగ్యభాగ్యమే.'ఈ వ్యాఖ్యలు ఆమె మనోగతాన్ని సంపూర్తిగా ఆవిష్కరిస్తున్నాయి.

వృద్ధాప్యం, అది కలిగించిన అనారోగ్యంతో మృణాళిని శాశ్వతంగా వెళ్లిపోయినపుడు కళాహృదయాలెన్నో శోకించాయి. ఆమె లేకున్నా, ఇప్పటికీ ఆ సేవల ఫలితాలు నాట్యరంగాన ప్రతిఫలిస్తున్నాయి. కళారమణి మృణాళిని! అక్షరాలా విదుషీమణి!

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

శ్రీ సత్యసాయిబాబా శతజయంతి వేడుకలను యావత్ ప్రపంచం జరుపుకుంటున్న తరుణంలో మానవాళికి ప్రేమను పంచుతూ ఆయన ఇచ్చిన సందేశం మరో శతాబ్దం తర్వాత కూడా అంతే ఆవశ్యకతను కలిగి ఉంటుంది. మీ హృదయాల్లో ప్రేమజ్యోతిని వెలిగించడానికి నేను వచ్చాను అని సత్యసాయిబాబా ప్రకటించారు. నేడు ఆ జ్యోతి ప్రపంచమంతటా లక్షలాది కుటుంబాల్లో దేదీప్యమానంగా వెలుగుతునే ఉంది.

మానసిక పరివర్తన తేవడమే నిజమైన మహిమ!

సాయిబాబా సందేశం ఏదేని దేశం, జాతి, తెగ, వర్గం, మతం, కులానికి మాత్రమే పరిమితమైనది కాదు. ఆ సందేశం సార్వజనీనమైనది, కాలానికి అతీతమైనది. ప్రపంచంలో ఉన్న ఏకైక మతం ప్రేమ, ఏకైక కులం మానవత్వం, ఏకైక భాష హృదయభాష, ఏకైక దేవుడు సర్వాంతర్యామి అని సాయిబాబా చెప్పిన మాటలు కొందరికి మాత్రమే వర్తించేది కాదు. ఈ మాటలు మానవుల్లో ఆధ్యాత్మిక చేతనత్వాన్ని మేల్కొల్పడానికి ఉపకరించే పునాదులు. ఇవి ప్రపంచంలో అనేక మందిలో గాఢమైన పరివర్తనను తీసుకొని వచ్చాయి.

మహిమలు కావవి దీవెనలు

సత్యసాయిబాబా స్వహస్తాలతో విభూది, తదితర పవిత్రమైన వస్తువులను సృష్టించడం, ఎలాంటి వైద్య విధానాలకు అందని వ్యాధులను నయం చేయడం, వేల మైళ్ల దూరంలో ఉన్న భక్తులకు భద్రతతో కూడిన భరోసాను ఇవ్వడం, వారి జీవితాల్లో కోరుకున్న మార్పు జరిగేలా సరైన సమయంలో జోక్యం చేసుకోవడం వంటి మహిమలు ప్రపంచమంతటా ప్రాచుర్యాన్ని పొందాయి. అయితే బాబా ఎప్పుడూ కూడా అలాంటి అసాధారణమైన, అత్యవసరమైన వాటి నుంచి దృష్టిని మరల్చడానికే ప్రయత్నించేవారు. ఆ క్రమంలో "నేను ప్రదర్శించే మహిమలు నా విజిటింగ్ కార్డులు" అని ఒకానొక సందర్భంలో వారు అన్నారు. అలాగని అవి శక్తిని ప్రదర్శించే సాధనాలు కావు. అవి మనసా వాచా కర్మణా భక్తి భావాన్ని కలిగి ఉన్నవారిలో దైవత్వాన్ని మేలుకొలిపి, వారిలో విశ్వాసాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించిన కరుణతో కూడిన భావవ్యక్తీకరణలు.

డా.ఏడ్మనాభన్ రంగనాథన్
బాబా వ్యక్తిగత ఫోటోగ్రాఫర్

బాబా మాటల్లో చెప్పాలంటే.. మానసిక పరివర్తన తేవడమే నిజమైన మహిమ. ఈ ఏక వాక్యం ఆయన చేపట్టిన కార్యక్రమానికి కేంద్రంగా మారింది. అనేక మంది ఆయన అరచేతి నుంచి ఉద్భవించిన వస్తువులను పొందిన అనుభవానికి అతీతంగా కోపం స్థానంలో సహనాన్ని, అహంకారం స్థానంలో మానవత్వాన్ని, ద్వేషం స్థానంలో ప్రేమను, లక్ష్య సాధనలో అయోమయం స్థానంలో స్పష్టతను అలవరచుకున్నారు.

ఆయన భౌతికంగా కనుమరుగైనప్పటికీ నిశ్శబ్దంగా ప్రతీ ఒక్కరిలోనూ గూడుకట్టుకున్న వారి మహిమలు కాలానికి అతీతంగా వాటిపని అవి చేసుకుంటూపోతున్నాయి. బాబా ఆరు దశాబ్దాల పైచిలుకు కాలంలో 2,000కు పైగా ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. ఆయన ఆ క్రమంలో ప్రపంచంలో ప్రతీ ఒక్కరికి ఉపకరించే ఒక సార్వజనీన ఆధ్యాత్మిక తత్వాన్ని అందించారు. బాబా ప్రసంగాలు దైనందిన జీవితానికి ఉపయుక్తంగా ఉండటం విశేషం.

లక్షలాది మందికి ఆధ్యాత్మిక డీఎన్ఏ

బాబా బోధించిన అందర్నీ ప్రేమించు.. అందర్నీ సేవించు, ఎప్పుడూ సాయపడు.. ఎప్పుడూ గాయపరచకు, పనే దైవం.. పనే ప్రార్థన అనే దివ్య వాక్కులు లక్షలాది మందికి ఒక ఆధ్యాత్మిక డీఎన్ఏగా మారిపోయాయి. బాబా బోధనలు వినూత్నంగా ఉండటానికి కారణం అవి ఆధ్యాత్మిక సత్యాలను అందరికీ అర్థమయ్యేలా కుటుంబం, ఉద్యోగం, సమూహంతో ముడిపెట్టి ఉండటం. ఆయన శాస్త్రవేత్తలు, దేశాధినేతలు, బాలలు, అమాయక గ్రామీణులు.. ఇలా ఎవరిని ఉద్దేశించి ప్రసంగిస్తున్నప్పటికీ మానవుడి అస్తిత్వం వెనుక లోతైన అర్థాన్ని వివరించడానికి దైనందిన జీవితంలో ఎదురయ్యే విషయాలను ఉదాహరణలుగా చెప్పేవారు. అన్ని మతాల ఐక్యత, మేధావితనం కన్నా వ్యక్తిత్వం మిన్న, సైన్సు, ఆధ్యాత్మికతల మధ్య సమరసతను పాదుగొల్పడంలో ముందు వరుసలో నిలిచారు. బాబాకు సంబంధించినంత వరకు భక్తి అనేది ఒక విధివిధానం కాదు. అది పవిత్రమైనది, చిత్తశుద్ధి కలిగినది. ప్రేమను సాధన చేసేది. ఆసుపత్రులు, తాగునీటి ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, అంతర్జాతీయ సేవా ఉద్యమాన్ని చేపట్టడం ద్వారా ప్రార్థించే పెదవుల కన్నా సేవ చేసే చేతులు పవిత్రమైనవి అనే నానుడికి బాబా నిదర్శనంగా నిలిచారు. ★



భారతప్పుళ తీరంలో పునరుజ్జీవిస్తున్న చైతన్యం

తిరున్నావాయ మహామాఘం (కేరళ కుంభమేళ) కేరళలోని మాలప్పురం జిల్లాలోని భారతప్పుళ తీరంలో ఉన్న తిరున్నావాయ / కొందరు 'తిరునావాయ' అనీ అంటారు) పుణ్యక్షేత్రం ప్రాచీన చరిత్ర గల క్షేత్రం. ఈ క్షేత్రంలో 'తిరున్నావాయ మహామాఘం' 2026 జనవరి 18 నుంచి ఫిబ్రవరి 3 దాకా జరగనుంది. జనులందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలనే కోరికతో పరశురాముడు బ్రహ్మదేవుణ్ణి ఒక యాగం నిర్వహించమని అభ్యర్థించాడట. బ్రహ్మదేవుడు యాగం చేయడానికి ఎన్నుకొన్న స్థలం ఈ తిరున్నావాయ. విశిష్టమైన మాఘమాసంలో ఆ యాగం జరిగిందట. ఆ యాగ సమయంలో గంగాదేవి నేతృత్వంలో దేశంలోని పుణ్యనదులు తిరున్నారాయలోని నిళానదిలో కలిశాయట. అందువల్ల నిళ – భారతప్పుళగా పరిణమించిందట. సప్తర్షులు, దేవతలు పాల్గొన్న ఈ యాగ స్మరణ కోసం ప్రతి సంవత్సరమూ మాఘమాసంలో ఇక్కడ పుణ్యతీర్థాల సాన్నిధ్యం లభిస్తుందని విశ్వాసం. కాలక్రమంలో ఈ మాఘ ఉత్సవం స్థానికుల జీవితంలో ఒక భాగమయింది. అయితే వివిధ కారణాలవల్ల మరుగున పడిన ఈ ఉత్సవాన్ని పునరుజ్జీవింపజేయడానికి 2026లో ఈ మహామాఘం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మహామాఘ నిర్వహణకు నేతృత్వం వహించనున్నవారు మాతా అమృతానందమయి దేవి, ఆచార్య మహామండలేశ్వర్ స్వామి అవధేశానంద్ గిరిమహారాజ్. (శ్రీ పంచ దశనం జునా అఖాడా) స్వామి ఆనందవనం భారతి మహామాఘం సభ అధ్యక్షులుగా ఆత్మీయ దిశా నిర్దేశం చేస్తారు. మౌని అమావాస్య నుండి మాఘ పూర్ణిమ దాకా సాగే ఈ మహామాఘం పర్వకాలంలో వసంతపంచమి, రథసప్తమి, భీష్మ అష్టమి మొదలయిన ప్రముఖ సందర్భాలు ఉన్నాయి. ఈ మహామాఘం వేళ – నిళానది పవిత్ర జలాలలో సూర్యోదయకాలంలో పుణ్యస్నానాలు చేయడం ప్రశస్తం. ఈ తీరాన సత్సంగం, జపాలు ప్రయోజనకారులు. (ఈ తీరాన పితృకార్యాలు చేయడం చాలాకాలం నుంచి సాగుతున్నది) ఈ పర్వకాలంలో భక్తి కార్యక్రమాలు, సనాతన కళారూపాల ప్రదర్శనలు సాగుతాయి. భక్తులకు అన్న వితరణకూ ఏర్పాట్లు పూర్తయ్యాయి. ★

భగత్‌సింగ్ సమాచారం ఇవ్వండి

భగత్ సింగ్ పేరు వింటే చాలు భారతీయుల హృదయం ఉప్పొంగుతుంది. భరతమాత ముద్దుబిడ్డ ఆయన. కానీ వారి జీవితానికి సంబంధించిన అధికారిక పత్రాలు, ఇతర ఆధారాలు విదేశాలలో పడి ఉన్నాయి. వాటిని భారత్‌కు రప్పించే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. భగత్‌సింగ్‌కు సంబంధించిన ఫిల్మ్‌లు, టేపులు, ఇతర చారిత్రక ఆధారాలు, పత్రాలు, ఆయన విచారణకు సంబంధించిన వివరాలు తమకు ఇవ్వవలసిందిగా పంజాబ్ ప్రభుత్వం యునైటెడ్ కింగ్‌డమ్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ అల్బా స్మెరిగ్లియోకు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ జనవరి 9న ఒక లేఖ రాశారు. ఆ మహనీయుడి జీవితానికి సంబంధించిన ఆడియోలు, వీడియోలు, ఇతర పత్రాలతో పాటు, భగత్‌సింగ్ సహచరులు సుఖదేవ్ థాపర్, శివరామ్ హరి రాజగురుల సమాచారం స్కాట్‌లాండ్ మ్యూజియంలోను, ఇతర పరిశోధక సంస్థలలోను ఉన్నాయని ముఖ్యమంత్రి ఆ లేఖలో పేర్కొన్నారు. ఆ సమాచారానికి ఎంతో చారిత్రక ప్రాధాన్యమే కాకుండా, ఉద్వేగపూరిత బంధం కూడా భారతీయులతో ఉందని ముఖ్యమంత్రి మాన్ రాశారు. ఇది పంజాబ్ వాసులకు లేదా భారతీయులకే కాకుండా ప్రపంచ స్థాయి చరిత్రకారులకు కూడా ఉపయుక్తంగా ఉంటుందని, హక్కుల ఉద్యమకారులకు కూడా అవసరమని, కాబట్టి తమకు అప్పగించవలసిందని ముఖ్యమంత్రి ఆ లేఖలో కోరారు. మొదట ఆ సమాచారాన్ని అధ్యయనం చేయడానికి అవకాశం కల్పించాలని మాన్ విజ్ఞప్తి చేశారు. తరువాత డిజిటైజ్ చేసి, ప్రజలు తెలుసుకోవడానికి వీలుగా అందుబాటులో ఉంచుతామని కూడా తెలియచేశారు. పంజాబ్‌లోని ఖాట్కర్ కలాన్‌లో షహీద్ భగత్‌సింగ్ నగర్‌లో ఆయన పేరుతోనే ఒక హెరిటేజ్ ప్రాంగణం ఉంది. అందులో వీటిని ఉంచుతామని బ్రిటిష్‌వారికి రాసిన లేఖలో మాన్ వివరించారు. భగత్‌సింగ్ జీవితం, ఉద్యమం, ఆత్మార్పణం ఉద్విగ్నభరితమైనవి. ఆయనను 23వ ఏటనే మార్చి 23,1931న, ఇద్దరు సహచరులు రాజగురు, సుఖదేవ్‌లతో పాటు ఉరి తీశారు. జాన్ సాండర్స్ అనే బ్రిటిష్ అధికారిని హత్య చేసినందుకు వారికి ఈ శిక్ష పడింది. ఇదే లాహోర్ కుట్ర కేసు. సాండర్స్‌ను హత్య చేసిన తరువాత భగత్‌సింగ్ సెంట్రల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో పొగ బాంబులు విసిరి బీభత్సం సృష్టించారు.

భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌లను లాహోర్ కేంద్ర కారాగారంలో ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం ఉరి తీసింది. ఈ శిక్ష అమలులో చాలా నిగూఢ అంశాలు ఉన్నాయి. న్యాయస్థానం నిర్దేశించిన సమయం కంటే 11 గంటల ముందే ఆ ముగ్గురు యోధులను ప్రభుత్వం ఉరి తీయించింది. ఇందుకు సంబంధించిన సమాచారం తమకు ఇవ్వవలసిందని గతంలోనే పాకిస్తాన్‌ను భారత ప్రభుత్వం కోరింది. తరువాత భగత్ సింగ్ జీవితం గురించి విశేషంగా అధ్యయనం చేసిన ఆచార్య చమన్‌లాల్ కూడా ఆ సమాచారం భారత్‌కు రప్పించవలసిందని పంజాబ్ ప్రభుత్వాన్ని కోరారు. లాహోర్ భాండాగారంలో ఇవి ఉన్నాయని చెబుతారు. ఇలాంటి ప్రయత్నాలలో ఇప్పుడు ముఖ్యమంత్రి మాన్ తాజాగా మరొక ప్రయత్నం చేస్తున్నారు.



భారత చరిత్ర రచన ప్రధానంగా బ్రిటిష్ వలస చరిత్రకారుల చేతుల మీదుగానే జరిగింది. తరచుగా పక్షపాత దృక్పథమే రాజ్యమేలేది. నిర్దిష్టంగా కీలకపాత్ర వహించిన రాజవంశాలపై, వారి సేవలపై వారు కావాలనే దృష్టి సారించలేదు. భావి తరాలకు స్ఫూర్తినిచ్చే అంశాలను, వ్యక్తులను నిర్లక్ష్యం చేశారు. దేశంలో దేవాలయాలను కూల్చినవారికి ఇచ్చిన గుర్తింపు, వాటిని పునర్ నిర్మాణం చేసినవారికి ఇవ్వలేదు. ఉదాహరణకు బాబరు అయోధ్యలో రామమందిరాన్ని ధ్వంసం చేసి మసీదును నిర్మించాడు. ఔరంగజేబు కాశీ క్షేత్రాన్ని ధ్వంసం చేశాడు. తిరిగి వాటిని 250 సంవత్సరాల క్రితం రాణి అహల్యాబాయి హోల్కార్ పునర్ నిర్మించారు. కానీ చరిత్రలో బాబర్, ఔరంగజేబులకు ఇచ్చిన గుర్తింపు అహల్యాబాయికి దక్కలేదు.

దేవాలయాలలో ఆమె సజీవ

మహారాష్ట్ర ప్రభు కుటుంబాలలో ప్రముఖమైనది, హోల్కార్ వంశం. దీని స్థాపకుడు మల్హర్‌రావు హోల్కార్. గొప్ప యోధుడు. తన ప్రభువుల అనుగ్రహానికి పాత్రుడయ్యాడు. అందుకే పీష్వా బాజీరావు ఈతనికి మాల్వ జాగీరులిచ్చి, తనకు లోబడి ఉండే షరతుతో, ఒక చిన్న రాజుగా నియమించాడు. తర్వాత మల్హర్‌రావు కొంత రాజ్యం సంపాదించి మాల్వాలో ఉన్న ఇండోర్‌ను రాజధానిగా చేసుకొని, పేరుకు పీష్వాకు లోబడేలా వ్యవహరిస్తూ, చాలామట్టుకు స్వతంత్రంగానే పాలించాడు. ఆయన కోడలే అహల్యా బాయి హోల్కార్. ఆమె జీవితమంతా విషాదమే. అయినా మామగారి ఇండోర్ రాజ్యలక్ష్మి తనవలె అనాథ కావడం చూసి మహిళ అయినప్పటికీ రాజ్యరక్షణకై నడుం బిగించింది. ఇది అహల్యాబాయి జీవితచరిత్ర రాసిన చిలకమర్తి లక్ష్మీనరసింహం ఇచ్చిన క్లుప్త చిత్రణ (పేజి. 21,22). నిజమే, భారతదేశ చరిత్రలో అహల్యాబాయి ఒక స్మరణీయ మలుపు. దేశాభ్యుదయం, ప్రజాహితం జీవిత ధర్మాలుగా చేసుకొని చరితార్థమైన స్త్రీ మూర్తి. తన కాలానికి మించి పాలనా వ్యవహారాలను ప్రవేశపెట్టిన సృజనాత్మక శీలి.

హోల్కార్ రాజ్య రాజధాని ఇండోర్. దాని కొద్దిదూరంలోనే మాహూ పట్టణం ఉంది. చుట్టూ అడవులు. ఆ పట్టణానికి మూడు క్రోసుల దూరంలో వింధ్య పర్వతశ్రేణులలో ఒక గూడెం ఉంది. ఆ పల్లె కులవృత్తితో జీవించే గొల్లలకు సురక్షిత ఆవాసం. అక్కడే అంతా భగవంతుడని భావించే ఒక వృద్ధుడు నివసించేవాడు. అలాగే ఆ రాజ్యంలో ఎందరో మహర్షులు తపస్సు చేసుకొంటూ ఆధ్యాత్మిక తత్వాన్ని ప్రజలకు బోధిస్తూ ప్రజల నైతికతను పెంచుతున్నారు.

మన దేశంలో ఎందరో పండితులు, కవులు, వీరులు ఉదయించారు. వారిలో చాలామంది అజ్ఞాతంగా కాలగర్భంలో మరుగైపోయిన వారే ఎక్కువ. స్త్రీమూర్తుల విషయానికొస్తే యుగయుగాలుగా భారతదేశ చరిత్రలో పాలకులు, కవయిత్రులు, యోధులుగా గణనీయమైన పాత్రను పోషించిన గొప్ప మహిళలు ఉన్నారు. అక్బర్‌ను ఎదిరించి నిలిచిన గోండురాణి దుర్గావతి, బ్రిటిష్ వారిని ఎదిరించిన ఝాన్సీరాణి చరిత్ర పుటలకెక్కారు. అంతటి విశిష్టమైన వారిలో అహల్యాబాయి హోల్కార్ నిశ్చయంగా ఒకరు. చిన్న వయసులోనే వితంతువైన ఆమె రాణిగా బాధ్యతలు స్వీకరించింది. రష్యాకు చెందిన కాథరిన్-××, (1729-1796), ఇంగ్లాండుకు చెందిన ఎలిజబెత్-×, (1533-1603) డెన్మార్క్‌కు చెందిన మార్గరెట్-×, (1466-86) అస్సిరియన్ రాణి సమురామత్ (యుద్ధాలు, రాజధాని నిర్మాణం) ఈజిప్షియన్ రాణి హాత్షేపుట్స్ (1458-1479) (కళల పోషణ)ను అహల్యాబాయి హోల్కార్‌తో పోల్చవచ్చును. వారంతా ఒక్కొక్క విషయంలో ప్రతిభావంతులు. వారి అందరి లక్షణాలు అహల్యాబాయిలో కనిపిస్తాయి.

మూడో పానిపట్టు యుద్ధం తరువాత పూనాలో పీష్వాల ప్రాబల్యం బలహీనపడింది. వారి ప్రాంతీయ సామంతులు హోల్కార్లు (ఇండోర్), గైక్వాడ్‌లు (బరోడా), భోంస్లేలు (నాగపూర్), సింధి యాలు (గ్వాలియర్) ఆయా ప్రాంతాలలో ప్రాముఖ్యం సంతరించుకున్నారు.

అహల్యాబాయి రాజ్యానికి వచ్చిన తరువాత ఎదుర్కొన్న పెద్ద సమస్య- రాజ్యానికి పశ్చిమాన నివసిస్తున్న గిరిజన జనాభా నుండి నిరంతర దోపిడీలు. అలాంటి చొరబాటుదారులతో జరిగిన యుద్ధం చేయడానికి ఆమె స్వయంగా సైన్యాన్ని నడిపించింది. రాజ్యంలో శాంతిని నెలకొల్పింది. అహల్యాబాయి నర్మదా నది ఒడ్డున ఉన్న పురాతన నగరం మహేశ్వర్‌ను అధికార కేంద్రంగా గుర్తించి, ఇండోర్‌ను ప్రధాన వాణిజ్య కేంద్రంగా మార్చారు. అహల్య భారతీయులకు పెద్దగా తెలియని పేరు. అయితే ఆమె సుమారు 28 సంవత్సరాలు మాల్వా ప్రాంతాన్ని పరిపాలించింది. 18వ శతాబ్దపు సామాజిక, పురుషాధిపత్య ప్రతికూలతను అధిగమించి బలమైన స్థానిక పరిపాలనను సృష్టించింది. సింహాసనాన్ని అధిష్టించిన పురుషులందరూ మరణించిన తరువాత మాల్వారాణిగా బాధ్యతలు స్వీకరించిన ఆమె ధర్మ సందేశాన్ని వ్యాప్తి చేయడం, హిందూ మతాన్ని పునరుద్ధరింపజేయడం, చిన్న తరహా పారిశ్రామికీకరణ, ఆధునిక ధర్మాలను ప్రోత్సహించడంలో బలమైన పాలకురాలుగా నిరూపించుకున్నది.

అహల్యాబాయి 1725లో (త్రిశతాబ్ది) అహమ్మద్ నగర్ జిల్లాలోని ఒక గొర్రెల కాపరి కుటుంబంలో జన్మించింది. ధంగర్ సమాజానికి చెందిన ఆమె ఆ కాలంలోనే చదవడం, రాయడం నేర్చుకున్నది. మల్హర్‌రావు హోల్కార్ ఆమెను ఎనిమిది సంవత్సరాల వయసులో తన కుమారుడు ఖండేరావుకిచ్చి వివాహం చేశాడు. 1754లో రాజస్థాన్‌లో జరిగిన యుద్ధంలో ఖండేరావు ప్రాణాలు కోల్పోయాడు. 1761లో జరిగిన మూడో పానిపట్టు యుద్ధంలో మరాఠాలు అధికారాన్ని కోల్పోయారు. 1765లో మల్హర్‌రావు మరణించాడు. ఖండేరావు కుమారుడు మాలేరావు కూడా అదే సంవత్సరంలో మరణించాడు. అటువంటి సమయంలో 1767లో అహల్యాబాయి రాణి అయింది.

సింహాసనాన్ని అధిష్టించగానే అహల్యాబాయి ఎదుర్కొన్న అతి పెద్ద సవాలు భిల్లుల తిరుగుబాటు. వారి నాయకులు గండా బిల్లు, తాంతియా బిల్లులను బంధించి, దాయాదియైన దౌలత్‌రావు కుట్రను భగ్నం చేసిన వారికి తన కుమార్తె ముక్తాబాయినిచ్చి వివాహం చేస్తానని అహల్య ప్రకటించింది. దానితో జశ్వంత రావు బిల్లులను ఓడించి, దౌలత్‌రావు కుట్రను భగ్నం చేసి అహల్యాబాయిని కాపాడబనాడు. అన్నమాట ప్రకారం జశ్వంతరావుకు తన కుమార్తె ముక్తాబాయినిచ్చి వివాహం చేసింది. దురదృష్టం, ఆ తరువాత మరో యుద్ధంలో జస్వంతరావు మరణించగా ముక్తాబాయి సతీ సహగమనం చేసింది. అహల్యా

బాయి జీవితంలో అదొక పెను విషాదం.

అయినా ఆమె పరిపాలనను నిర్లక్ష్యం చేయలేదు. తన పరిపాలనలో రెండు ముఖ్యమైన మార్పులు తీసుకువచ్చింది. మొదటిది ఆమె తన మామగారికి సన్నిహితంగా ఉండే తుకోజీ హోల్కార్‌కి సైనిక అధికారాన్ని అప్పగించింది. రెండవది రాష్ట్ర ఆదాయాన్ని ముట్టకుండా పాలకుల కుటుంబ, వ్యక్తిగత ఖర్చులు ఆమె వ్యక్తిగత ఆదాయం నుండే తీసుకునేది. అంటే ఆమెకు గల భూమి నుండి వచ్చే ఆదాయం నుండే తీసుకున్నదని బ్రిటిష్ రీజెంట్ జాన్ మాల్కం తన 'ఎ మెమోయర్ ఆఫ్ సెంట్రల్ ఇండియా'లో రాశాడు.

అహల్య తన పాలనలో అనేక హిందూ ధార్మిక క్షేత్రాల రక్షణ, పునర్ నిర్మాణం, పునరుద్ధరణలో గొప్ప సహకారాన్ని అందించింది. వాటిలో ఆమె మొగలుల కాలంలో

ంగా ఉన్నారు

ధ్వంసమైన దేవాలయాలను పునరుద్ధరించి, దాదాపు అన్ని ప్రధాన నదులను చేరుకోవడానికి ఘాట్‌లను నిర్మించారు. నానాసాహెబ్ పీష్వా నిర్మించిన ప్రసిద్ధ గంగా ఆర్తి ఉన్న దశాశ్వమేధ్ ఘాట్‌ను, మణికర్ణిక ఘాట్‌ను పునర్ నిర్మించారు. అహల్యాబాయి చేసిన ఆలయ నిర్మాణాల జాబితా అంతులేనిది. వాటిలో ముఖ్యమైనది వారణాసి కాశీ విశ్వనాథ ఆలయం. ఆ ఆలయాన్ని నేడు ఈ రూపంలో చూడటానికి కారణం అహల్యాబాయి కృషి.

సోమనాథ ఆలయాన్ని 1783లో మరాఠా సమాఖ్యలు పునర్ నిర్మించాయి. కాని అహల్యాబాయి గణనీయమైన సహకారం అందించి, ఉజ్జయిని, ద్వారకలో సౌకర్యాలు మెరుగుపరచడానికి కూడా దోహదపడింది. భీమాశంకర్, త్రయంబకేశ్వర్‌లలో వంతెనలు, విశ్రాంతి భవనాలను నిర్మించింది. అహల్యాబాయి నిర్మించిన ముఖ్య ఆలయాలలో నేటికి మనకు కన్పించేది గయలోని విష్ణుపాద ఆలయం. అహల్య శివభక్తురాలైనప్పటికీ దీనిని నిర్మించినది (1787). పూరీలోని రామచంద్ర ఆలయం, రామేశ్వరంలోని హనుమాన్ ఆలయం, పార్థి వైద్యనాథ్‌లోని శ్రీ వైద్యనాథ్ ఆలయం, అయోధ్యలోని సరయు ఘాట్ మొదలైనవాటిని అభివృద్ధి చేసింది.

ఆమె కాలంలో మహేశ్వర పట్టణాన్ని సాహిత్యం, కళలకు కేంద్రంగా మార్చింది. ఆమె పాలనలో మహేశ్వర్‌లో వస్త్ర పరిశ్రమ అభివృద్ధి చెందింది. ఈ నగరం ప్రసిద్ధ మహేశ్వరీ చీరలకు నిలయం. ఆమె ఈ నగరాన్ని తమ నివాసంగా మార్చుకుని అనేకమంది కళాకారులు, శిల్పులను కూడా పోషించింది. రాజ్యంలో వాణిజ్యం ప్రోత్సహించింది.

అహల్యాబాయి ప్రభుత్వ మొదటి సూత్రం మితమైన అంచనా. గ్రామాధికారులు, భూయజమానుల హక్కులపట్ల గౌరవం. ఆమె ప్రతీ ఫిర్యాదును స్వయంగా విన్నది. వివాదాలను ఈక్విటీ, ఆర్బిట్రేషన్ కోర్టుల (మధ్యవర్తిత్వం) ద్వారా పరిష్కరించుకోవాలని మంత్రులకు సూచించింది. ఆమె ఎల్లప్పుడు అందుబాటులో ఉండేది. న్యాయ పంపిణీకి సంబంధించిన అన్ని అంశాలపై ఆమెకు అవగాహన ఉంది. ఆమె నిర్ణయానికి అప్పీళ్లు చేసినప్పుడు కూడా శ్రద్ధగా వినేది. కేసుల దర్యాప్తులో ఏనాడూ అలసిపోలేదని సర్ జాన్ మాల్కం తన గ్రంథంలో రాసుకున్నాడు.

కారవాన్‌లను (వ్యాపారుల పటాలాలను) భిల్లులు వేధిస్తూ ఉండేవారు. ఆమె వారితో మాట్లాడి వారి సంచార జీవన శైలిని వదులుకోవాలని ఒప్పించింది. వారికి సాగుకోసం భూమిని మంజూరు చేసింది. ఆమె దినచర్య ఈ విధంగా ఉండేది, తెల్లవారు జామున 2 గంటలకు లేచి ప్రార్థన, గ్రంథ పఠనం, బ్రాహ్మణులకు దానధర్మాలు చేసేది. అల్పాహారం, చిన్న విరామం తరువాత దర్బారు, పరిపాలనా విషయమై నిర్ణయాలు తీసుకునేది. తన ఆదేశాల మీద శంకరుని గుర్తు పెట్టేది. ఆగస్టు 13, 1795 న అహల్యాబాయి మరణించారు. కానీ ఆమె వారసత్వం, దేవాలయాలు, ప్రజాపనులు, ధర్మశాలల రూపంలో శాశ్వతంగా నిలచి ఉన్నాయి.

ముప్పయి సంవత్సరాల ఆమె శాంతియుత పాలన ఆశీర్వాదంతో భూవసతి పెరిగింది. వృద్ధులు, చిన్నవారు కూడా ఆమెను ఆశీర్వదించారు. వారి తల్లులతో పాటు వారి పిల్లలు కూడా అభినందించారని జోవన్నా బైలి అనే వ్యాసకర్త అన్నారు. జాన్ కీ ఆమెను "ది ఫిలాసపర్ క్వీన్" అని పిలిచారు. ఆమె జ్ఞాపకార్థం ఆగస్టు 26,1996వ తేదీన రెండు రూపాయిల విలువతో ఒక స్టాంపును భారత తపాలాశాఖ విడుదల చేసింది.

ఆంధ్ర ప్రభుత్వం వారి ఆదేశాను సారముగా, స్కూలు ఫైనల్ విద్యార్థులకు ఈ ఉపవాచకముగా చిలకమర్తి లక్ష్మీ నరసింహం గారి "అహల్యాబాయి" నవలను 1958 బ్యాచ్‌కి నాన్‌డిటైల్డ్‌గా నిర్ణయించారు. "అబల అయ్యును బలవంతులగు దేశద్రోహుల దుష్ట ప్రయత్నముల నెదుర్కొని, ప్రజాశ్రేయ మార్గదర్శముగ, రాజధర్మమును పాలించిన అహల్యాబాయి భారత వీరనారీ మణులలో నొకతె" అని సంపాదక వర్గం పరిచయంలో రాశారు.

మూలం:

1. మహారాణి అహల్యాబాయి, చిలకమర్తి లక్ష్మీ నరసింహం పేజీ-1,21,22
2. పరమ ధార్మికులు రాణి అహల్యాబాయి హోల్కార్ -చంద్రమౌళి కల్యాణ చక్రవర్తి.
3. A Memories of Central India by Sir John Malcolm.
4. ది ఫిలాసపర్ క్వీన్ - అహల్యాబాయి హోల్కారు: పుట్టి నాగలక్ష్మి "సంచిక" మే 30, 2021.

డా. కాశింశెట్టి సత్యనారాయణ

విశ్రాంత ఆచార్యుడు

రాహుల్

దేశంలో ఎక్కడ ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పరిస్థితి నాలుగు స్తంభాల ఆటగా మారుతోంది. సొంతగా పోటీ చేసే అవకాశం ఎలాగూ లేదు. కనీసం భాగస్వాములు దొర కడం కూడా రాను రానూ కష్టమయిపోతోంది. ఈ ఏడాది వేసవిలో శాసనసభ ఎన్నికలు జరగబోతున్న తమిళనాడులో కూడా ఇప్పుడు ఇదే పరిస్థితి నెలకొంది. ఇతర పార్టీలతో పొత్తుకు ప్రయత్నించినా, సీట్ల పంపకం గురించిన ప్రస్తావన వచ్చినా కాంగ్రెస్ తన వెనుకటి విజయాలను, సాఫల్యాలను గుర్తు చేస్తుంది. ఇతర పార్టీలకు మాత్రం ఇటీవలి కాలంలో కాంగ్రెస్ సాధించిన పరాజయాలు, వైఫల్యాలు గుర్తుకు వస్తున్నాయి. ఇంత కాలంగా కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకుంటూ వస్తున్న పాలక డి.ఎం.కె. కి అనేక రాష్ట్రాల శాసనసభ ఎన్నిక లతో పాటు ఇటీవలి బిహార్ శాసనసభ ఎన్నికలు కూడా గుర్తుకు వచ్చి బెంబేలు పడుతోంది.

తమిళనాడు శాసనసభ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో డి.ఎం.కె, కాంగ్రెస్ పార్టీల మధ్య మరోసారి పొత్తు, సీట్ల పంపకం చర్చలు ఇటీవల మొదలయ్యాయి. సాధారణంగా కాంగ్రెస్ గొంతెమ్మ కోరికలతో చర్చలు మొదలుపెడుతుంది. అయిదేళ్ల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికల్లో 25 సీట్లు తీసుకుని 18 స్థానాల్లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎన్నికల్లో తమకు 40 సీట్లు కావాల్సిందేనని పట్టుబడుతోంది. 32 సీట్లకు మించి ఇచ్చే ఉద్దేశంలో డి.ఎం.కె. లేదు. డి.ఎం.కె మొదటి నుంచి తమకు అన్యాయం చేస్తోందని, వరుసగా ప్రతి ఎన్నికల్లోనూ తమకు కేటాయించే సీట్ల సంఖ్య తగ్గిస్తూ వస్తోందని కాంగ్రెస్ నాయకులు గగ్గోలు పెడుతున్నారు. 2011లో 63 స్థానాలు (5 మాత్రమే గెలిచింది), 2016లో 41 స్థానాలు, 2021లో 25 స్థానాలకు కాంగ్రెస్ పార్టీ పరిమితం కావాల్సి వచ్చింది. తమ బదిలీతో గెలుస్తూ వస్తున్న కాంగ్రెస్‌కు సీట్ల కేటాయింపును పెంచవలసిన అవసరం లేదని డి.ఎం. కె అధిష్ఠానం భావిస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థుల మీద ప్రత్యర్థులు గెలవడం వల్ల తాము బలహీనపడుతున్నామని కూడా పాలక పక్షం భావిస్తోంది.

కాంగ్రెస్ సత్తాపై అనుమానాలు

ఇటీవలి బిహార్ శాసనసభ ఎన్నికల్లో 61 స్థానాలకు పోటీ చేసిన కాంగ్రెస్ 6 స్థానాల్లో మాత్రమే విజయం సాధించడాన్ని డి.ఎం.కె విస్మరించలేక పోతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు సీట్లను పెంచి ఏ మాత్రం ఉపయోగం లేదని, దీనివల్ల అనామక పార్టీలు కూడా కొద్దో గొప్పో సీట్లు సంపాదించుకోవడానికి అవకాశం కలుగుతోందని డి.ఎం.కె అభిప్రాయపడుతోంది. బిహార్ ఎన్నికల ఫలితాలను చూసిన తర్వాత కాంగ్రెస్ పార్టీ మీద, ఆ పార్టీ ప్రస్తుత నాయకత్వం మీద డి.ఎం.కె.కు పూర్తిగా నమ్మకం సడలిపోయింది. డి.ఎం.కె. తమను చిన్నచూపు చూస్తోందనే విషయం కాంగ్రెస్ పార్టీకి అర్థమైంది. డి.ఎం.కె. తాము కోరినన్ని సీట్లను కేటాయించని పక్షంలో..సినీ నటుడు విజయ్ నాయకత్వంలోని తమిళ వెట్రి కళగం (టి.వి.కె) పార్టీతో పొత్తు పెట్టుకోవడం మంచిదని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. ఈ ఆలోచన ఢిల్లీలోని పార్టీ అధిష్ఠానం నుంచే వచ్చింది.

గత సెప్టెంబర్‌లో కరూర్‌లో విజయ్ సభలో తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటన తర్వాత విజయ్‌కి రాహుల్‌గాంధీతో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత ఇద్దరి మధ్య సఖ్యత, సాన్నిహిత్యం పెరిగాయి. తమ మిత్రపక్షం డి.ఎం.కె.ను గద్దె దించడమే విజయ్ లక్ష్యంగా పెట్టుకున్నారని, రాత్రింబవళ్లు ఆయన డి.ఎం.కె. మీద దుమ్మెత్తి పోస్తూనే ఉంటారని తెలిసి కూడా రాహుల్‌గాంధీ ఆయనతో మంతనాలు జరుపుతోంది. విజయ్ పేరు చెప్పినంత మాత్రాన టి.వి.కె. అభ్యర్థులంతా విజయం సాధిస్తారనే నమ్మకం లేదు. కరూర్ దుర్ఘటన తర్వాత ఆ పార్టీ విజయావకాశాలపై కొద్దిగా అపనమ్మకం పెరిగింది. పైగా ఆ పార్టీలో ఎన్నికల ప్రచారంలో ఆరితేరిన వారెవరూ లేరు. రాజకీయ దురంధరులు కూడా లేరు. ఒకప్పుడు అన్నా డి.ఎం.కెలో ఒక వెలుగు వెలగడంతో పాటు అనేక ఎన్నికల్లో గెలిచిన కె.ఎ.సెంగొట్టియన్ విజయ్ పార్టీలో చేరిన మాట నిజమే కానీ, ఆ పార్టీ గెలవాలంటే ఇంకా 233 మంది సెంగొట్టియన్ల అవసరం ఉంది.

జోడు గుర్రాల సవారీ

విజయ్‌తో రాహుల్ గాంధీ సంప్రదింపులు జరుపుతున్నారంటూ టి.వి.కె నాయకులు బాగా ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి ప్రచారం వల్ల డి.ఎం.కె. కాంగ్రెస్ పార్టీల అనుబంధాన్ని దెబ్బతీయ వచ్చని టి.వి.కె. నాయకులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ మద్దతు లేకుండా డి.ఎం.కె గెలిచే అవకాశం లేదని టి.వి.కె. భావిస్తోంది. కాంగ్రెస్ కూడా ఈ పరిణామాన్ని తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తోంది. రాష్ట్రంలో తమతో చేతులు కలపడానికి ఇతర పార్టీలు తహతహలాడుతున్నాయని డి.ఎం.కె.కు తెలియజెప్పడానికి ఇది పనికి వస్తుందని కాంగ్రెస్ ఆలోచిస్తోంది. దీన్ని అడ్డం పెట్టుకుని

స్టాలిన్

విజయ్

పొత్తుల కోసం 'హస్తం' ఆపసోపాలు

డి.ఎం.కె.తో బేరమాడి ఎక్కువ సీట్లు సంపాదించుకోవచ్చని రాష్ట్ర నాయకత్వమే కాకుండా కేంద్ర నాయకత్వం కూడా భావిస్తోంది. ఈ కారణం వల్లే కాంగ్రెస్ పార్టీ 40 స్థానాల కోసం పట్టుబడుతోంది. అంతగా అయితే ఈ సంఖ్యను 38కి తగ్గించవచ్చని కూడా ఆ పార్టీ ఆలోచిస్తోంది.

విజయ్ పార్టీతో కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకోవాలనే ఆలోచన చేయడానికి మరికొన్ని కారణాలు కూడా ఉన్నాయి. బహిరంగ సభలకు జన సమీకరణ జరగాలంటే తప్పనిసరిగా ప్రేక్షకులకు నగదు పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఈ సంస్కృతి తమిళనాడులో మరీ ఎక్కువ. ఈ పరిస్థితుల్లో ఒక్క పైసా కూడా చెల్లించకుండా భారీ జనసంఖ్యతో బహిరంగ సభలు నిర్వహిస్తున్న ఘనత విజయ్‌కే దక్కుతుంది. ఆయన సభలకు హాజరవుతున్న జన సందోహాన్ని చూసిన వారికి వీరంతా విజయ్ పార్టీకి ఓట్లు వేస్తే ఈ ఇళయ దళపతి ముఖ్యమంత్రి కావడం ఖాయమనే అభిప్రాయం కలుగుతుంది. రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడుగా పేరున్న ప్రవీణ్ చక్రవర్తి ఇటీవల విజయ్‌ని కలిసి ఆయనను భావి భారత రాజకీయ నాయకుడుగా పొగడ్తలతో ముంచెత్తారు. డి.ఎం.కె.ను ఏదో విధంగా 40 సీట్లకు ఒప్పించడానికి కాంగ్రెస్ పార్టీ ఈ విధంగా నానా అవస్థలూ పడుతోంది. ఒకపక్క ..డి.ఎం.కె.తో మంతనాలతో పాటు మరోపక్క విజయ్ పార్టీతో కూడా మంత్రాంగం జరుపుతోంది. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలను డి.ఎం.కె. నిశితంగా గమనిస్తూనే ఉంది. కాంగ్రెస్ పార్టీ మీద ఆ పార్టీ నాయకులకు అనుమానాలు పెరుగుతున్నాయి.

తిరకాసు వ్యవహారాలు

కాంగ్రెస్ పార్టీ ఈసారి సీట్ల సంఖ్యను పెంచాలనడమే కాదు... అధికారంలో పెద్ద వాటా కోసం కూడా పట్టుబడుతోంది. కాంగ్రెస్ పార్టీతో అనేక సంవత్సరాలుగా పొత్తు కొనసాగిస్తున్న డి.ఎం.కె. ఏనాడూ ఆ పార్టీతో అధికారాన్ని పంచుకోలేదు. 2004-14 సంవత్సరాల మధ్య అధికారంలో ఉన్న యు.పి.ఎ. కేంద్రంలో అనేక కీలక పదవులను డి.ఎం.కె.కు కేటాయించేది. రాష్ట్రంలో మాత్రం డి.ఎం.కె అధికారానికి కాంగ్రెస్ పార్టీని వీలైనంత దూరంగానే ఉంచింది. ఈసారి మాత్రం వీటినన్నిటినీ సరిదిద్దాలని కాంగ్రెస్ పార్టీ కృత నిశ్చయంతో ఉంది. ఈ కారణంగానే విజయ్‌ని ప్రత్యామ్నాయంగా చూపిస్తోంది. విజయ్ పార్టీతో పొత్తుపెట్టుకుంటే తాము ఎక్కువ స్థానాలకు పోటీ చేయవచ్చని. ఆ పార్టీ గనుక అధికారంలోకి వస్తే ప్రభుత్వంలో కూడా చేరవచ్చని కాంగ్రెస్ పార్టీలో కొందరు విజయ్ అనుకూలవాదులు అభిప్రాయపడుతున్నారు.

కాంగ్రెస్ పార్టీలో మరో ఆలోచన కూడా చోటు చేసుకుంటోంది. విజయ్‌కి ఓ నటుడిగా దక్షణాది రాష్ట్రాలన్నిటిలో పేరు ప్రఖ్యాతులున్నందువల్ల కేరళలో జరిగే ఎన్నికల్లో కూడా తాము విజయ్ వల్ల ప్రయోజనం పొందవచ్చని కొందరు నాయకులు భావిస్తున్నారు. కేరళలో అధికారంలో ఉన్న ఎల్.డి.ఎఫ్ మీద విజయం సాధించడానికి కూడా విజయ్ ఉపయోగపడతారని కాంగ్రెస్ నాయకులు ఆలోచన చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీలో మరో ఆలోచన కూడా చోటు చేసుకుంటోంది. విజయ్‌కి ఓ నటుడిగా దక్షణాది రాష్ట్రాలన్నిటిలో పేరు ప్రఖ్యాతులున్నందువల్ల కేరళలో జరిగే ఎన్నికల్లో కూడా తాము విజయ్ వల్ల ప్రయోజనం పొందవచ్చని కొందరు నాయకులు భావిస్తున్నారు. కేరళలో అధికారంలో ఉన్న ఎల్.డి.ఎఫ్ మీద విజయం సాధించడానికి కూడా విజయ్ ఉపయోగపడతారని కాంగ్రెస్ నాయకులు ఆలోచన చేస్తున్నారు. రెండు పర్యాయాలుగా అధికారంలో ఉన్న పినరాయి విజయన్ ప్రభుత్వం ఈసారి విజయం సాధించే అవకాశం లేదని కూడా వారు అంచనా వేస్తున్నారు. డి.ఎం.కెతో కొనసాగాలా లేక విజయ్ పార్టీతో కొనసాగాలా అన్న విషయంలో తమిళనాడు కాంగ్రెస్ పార్టీలో భిన్నాభిప్రాయాలే తప్ప ఏకాభిప్రాయం ఉండడం లేదు. 1996లో పి.వి. నరసింహారావు నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ అన్నా డి.ఎం.కె అధినేత జయలలితతో పొత్తు కుదుర్చుకుంది. పి. చిదంబరం, జి.కె. మూపనార్‌లకు ఇది నచ్చక కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చి తమిళ మానిల కాంగ్రెస్ పార్టీ పేరుతో సొంత కుంపటి పెట్టుకున్నారు. ఈ తమిళమానిల కాంగ్రెస్ తమిళనాడులో డి.ఎం.కెతో పొత్తుపెట్టుకుని విజయాలు సాధించింది.

విజయ్ కోసం పట్టు

ఇప్పుడు కూడా పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి.ఎం.కె.తో పొత్తు కొనసాగించాలని, విజయ్ పార్టీతో పొత్తు పెట్టుకోకూడదని గట్టి పట్టుదలతో ఉన్నారు. తమిళనాడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను, కోరికలను కాంగ్రెస్ అగ్రనాయకత్వం తప్పనిసరిగా పట్టించుకోవలసిన అవసరం ఉంది. ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీ కేవలం డి.ఎం.కెతో మాత్రమే తాము సీట్ల సర్దుబాటు చర్చలు జరుపుతున్నట్టు చెబుతోంది. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి, డి.ఎం.కె నాయకుడు, ముఖ్యమంత్రి అయిన ఎం.కె. స్టాలిన్‌కు మధ్య ఉన్న వ్యక్తిగత స్నేహ సంబంధాల దృష్ట్యా ఈ రెండు పార్టీల మధ్యే పొత్తు కొనసాగే అవకాశం కూడా ఉంది. విజయ్‌తో పొత్తు కోరుకుంటున్న యువ కార్యకర్తలు ఈసారి డి.ఎం.కె అభ్యర్థులకు ఓటు వేస్తారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి.

అన్నా డి.ఎం.కె. పొత్తును కొనసాగిస్తూ, తమ రాజకీయ, ప్రచార వ్యూహాలతో పురోగమిస్తున్న బీజేపీ ఈ కాంగ్రెస్, డి.ఎం.కె, టి.వి.కె. పరిణామాలను ఆసక్తితో గమనిస్తోంది. కాంగ్రెస్ పార్టీతో డి.ఎం.కె పొత్తు కొనసాగని పక్షంలో అల్పసంఖ్యాక వర్గాలతో సహా అనేక వర్గాలు డి.ఎం.కెకు మద్దతిచ్చే అవకాశం లేదు. పైగా, డి.ఎం.కె, టి.వి.కె కూటముల మధ్య ఓట్లు చీలే అవకాశం ఉంది. ఇది ఎన్.డి.ఏకు అనుకూల ఫలితాలనిస్తుంది. ఎన్నికల లోపు తమిళనాడు రాజకీయాలు బాగా వేడెక్కడమే కాకుండా అనేక విధాలుగా రూపురేఖలు, స్వరూప స్వభావాలు మార్చుకునే అవకాశం ఉంది.

జి.రాజశేఖర్
సీనియర్ జర్నలిస్ట్

మంచు దేశ మతకలహా

ఎత్తయిన మంచు కొండలకు నెలవై ఆహ్లాదకరమైన చల్లని వాతావరణంలో ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులను ఆకట్టుకునే నేపాల్ దేశంలో ప్రస్తుతం అనిశ్చితి రాజ్యమేలుతోంది. ఒకప్పుడు ప్రపంచంలో ఏకైక హిందూ దేశంగా గుర్తింపు పొందిన నేపాల్ పలు ఉద్యమాల అనంతరం రిపబ్లిక్ దేశంగా మారిన తర్వాత అక్కడి ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయలేదు. గత సెప్టెంబర్‌లో యువత చేపట్టిన 'జెన్-జెడ్' ఉద్యమం, ప్రస్తుతం జరుగుతున్న మతకలహాలు రెండింటికీ సోషల్ మీడియా 'టిక్ టాక్' వేదికయే కారణమైంది. అగ్రదేశాలు అక్కడ అగ్నికి ఆజ్యం పోస్తుంటే భారతదేశంతో కీలక సరిహద్దు కలిగిన నేపాల్‌లో అనిశ్చితి మనకు ఆందోళనకరమే.హిందూ దేశంగా గుర్తింపు పొందిన నేపాల్‌లో ఇప్పుడు ప్రజాస్వామ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన పార్టీలు ఒకవైపు భారత్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తుంటే, మరోవైపు మతకలహాల పేరుతో హిందువులు లక్ష్యంగా మారడం విచారకరం. అక్కడ జరుగుతున్న అల్లర్లు ఆ దేశం అంతర్గత వ్యవహారంగానే పైకి కనిపిస్తున్నా, నిగూఢంగా పరిశీలిస్తే భారత దేశం ఆచితూచి అడుగులేయాల్సిన అవసరం ఉంది.

ప్రజాస్వామ్యంగా మారిన నేపాల్‌లో ఐదు నెలల క్రితం అవినీతి, అక్రమాలపై ప్రజాగ్రహం అట్టుడికింది. ఇప్పుడు నూతన సంవత్సరం-2026 జనవరి తొలి వారంలో నేపాల్‌గడ్డపై ఎన్నడూ లేని విధంగా మతకలహాలు జరగడం ఆందోళన కరం. బిహార్ రాష్ట్రానికి సరిహద్దులో నేపాల్ దక్షిణాన ఉండే పరాస, ధనుశా జిల్లాల్లో మతకలహాలు జరగడంతో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. దేశ సరిహద్దులో ఉండే ఈ రెండు ప్రాంతాల్లో ముస్లిం, హిందూ వర్గాల మధ్య చెలరేగిన అల్లర్లు భారత్‌లో ప్రభావం చూపకుండా మన ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని సరిహద్దు మూసేసింది. ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో ప్రపంచ వ్యాప్తంగా అల్లర్లు, మత కలహాలు సర్వ సాధారణంగా మారినా హిందువులపై దాడులతో భారతదేశాన్ని రెచ్చగొట్టేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయని గమనించవచ్చు. నేపాల్ దేశంలో ముస్లిం జనాభా సంఖ్య అత్యల్పమే. 2021 గణాంకాల ప్రకారం దాదాపు 3 కోట్లకు పైగా జనాభా గల నేపాల్ దేశంలో ముస్లింలు సుమారు 5 శాతం దాదాపు 15 లక్షలు ఉంటారు. అదీ కూడా దక్షిణ నేపాల్‌లోనే అధికంగా ఉన్నారు. తక్కువ జనాభా ఉన్నా ముస్లింలు కొందరు పరాస జిల్లా బీర్‌గంజ్‌లో ఘర్షణకు కాలుదువ్వడం గమనార్హం. అక్కడ హిందువులకు వ్యతిరేకంగా కొన్ని వీడియోలను సోషల్ మీడియా వేదికగా 'టిక్ టాక్'లో వైరల్ చేశారు. దీంతో కొందరు హిందువులు ధనుస్‌లో ఒక ప్రార్థనా మందిరాన్ని ధ్వంసం చేశారని సోషల్ మీడియాలో వైరల్ అవడంతో రెండు వర్గాలు బాహాబాహీ తలపడిన నేపథ్యంలో కర్ఫ్యూ విధించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

'జెన్-జెడ్' ఉద్యమం తర్వాత గందరగోళం నెలకొన్నా ఇప్పుడిప్పుడే పరిస్థితులు కొంత సద్దుమణుగుతూ వచ్చే మార్చి నెలలో ఎన్నికలకు సిద్ధమవుతున్న నేపాల్‌లో అనిశ్చితిని కొనసాగించాలనే కుట్రలతో ఇప్పుడు హిందువుల కేంద్రంగా కుట్రలకు విదేశీశక్తులు తెరలేపాయి. అక్కడ తక్కువ శాతం ఉన్న ముస్లింలు హిందువుల లక్ష్యంగా మత కలహాలకు ఆజ్యం పోయడం వెనుక భారత్ ప్రభుత్వాన్ని రెచ్చగొట్టడంలో భాగమే. ప్రస్తుతం ఆ దేశంలో జరుగుతున్న మతకలహాలతో ఆ ప్రాంతాల్లో వ్యాపారాలు చేసుకుంటున్న, కూలీ పనులు చేసుకుంటున్న భారతీయ హిందువులు ఆందోళనతో నేపాల్ సరిహద్దులు దాటి మన దేశంలోకి ప్రవేశిస్తున్నారు. అక్కడ హిందువులను లక్ష్యంగా చేసుకొని చేస్తున్న దాడులు చూస్తుంటే బాంగ్లాదేశ్ అల్లర్లు గుర్తుకొస్తున్నాయి. ఎన్నడూలేని విధంగా నేపాల్‌లో మత కలహాలు జరగడం వెనుక కచ్చితంగా భారత్ వ్యతిరేక శక్తులున్నాయి. ఇప్పటికే బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులతో భారత్‌లో ఆందోళన నెలకొంది. ఇప్పుడు అదే తరహా నేపాల్‌లోనూ వ్యవహరించాలని చూస్తున్నారు. బాంగ్లాదేశ్‌లో భారత్‌కు వ్యతిరేకంగా శక్తులను ఉసిగొల్పుతున్నట్టే నేపాల్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో అల్లర్లతో అక్కడి హిందువులను, వ్యాపారం చేసుకొనే భారతీయులను భయాందోళనలతో తరిమి కొట్టేందుకు యత్నిస్తున్నారు.

మతమౌఢ్యంతో ఊగిపోతున్న బాంగ్లాదేశ్‌లో అక్కడి ప్రభుత్వం, అరాచక శక్తులు అమెరికా, చైనా,

శంలో

ల మంటలు

పాకిస్తాన్ వ్యూహాల్లో కీలుబొమ్మై భారతదేశానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తూ అక్కడ మైనార్టీలైన హిందువులపై భయంకర దాడులు చేస్తున్నారు. 2024 జూలై, ఆగస్టు నెలల్లో బాంగ్లాదేశ్ అంతర్గత రాజకీయాల గొడవల్లో హిందువులపై దాడులు చేస్తూ బలిపశువులను చేసిన బాంగ్లాదేశీయులు ఇప్పుడు మళ్లీ గత పక్షం రోజులుగా హిందువుల లక్ష్యంగా దాడులు చేస్తూ పదిమందికిపైగా హత్య చేశారు. బాంగ్లాలో భారత్ వ్యతిరేక శక్తులకు అక్కడి తాత్కాలిక ప్రభుత్వం అధినేత యూనుస్ పరోక్షంగా అండగా ఉంటూ వారిని రెచ్చగొడుతూ అక్కడ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. బాంగ్లాదేశ్‌లో అరాచక ఘటనలతో భారత్‌లో నిరసనలు జరగడమే కాకుండా బాంగ్లాదేశ్ అల్లర్లపై కఠినంగా స్పందించాలనే ఒత్తిడి నరేంద్ర మోదీ ప్రభుత్వంపై పెరిగింది. ఇదే తరహాలో ఒత్తిడి నేపాల్ ఘటనలతో కూడా తెచ్చి అంతర్గతంగా భారత్‌లో ఆందోళనలు పెంచాలనే కుట్రలకు విదేశీ శక్తులు తెరలేపుతున్నాయి.

ప్రపంచంలో ఒక్కప్పుడు ఏకైక హిందూ దేశంగా గుర్తింపు పొందిన నేపాల్‌లో అల్లర్లు, రాజకీయ అనిశ్చితి ఇప్పుడు కొత్తగా ప్రారంభమైంది కాదు. ప్రజా ఉద్యమాలతో 2008లో నేపాల్ దేశంలో రాచరిక కుటుంబ పాలనకు ముగింపు అనంతరం గణతంత్ర ప్రజాస్వామ్యంగా ఆవిర్భవించింది. రిపబ్లిక్ నేపాల్‌లో వామపక్షాలు, నేపాలీ కాంగ్రెస్, రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ అధికారంలో అవినీతి అక్రమాలతో యువతలో ఆక్రోశం పెల్లుబుకింది. నేపాల్‌లో రాచరిక వ్యవస్థ 2008లో రద్దయి ఆధునిక పార్లమెంట్ అవతరించిన తర్వాత యువత, సమాజం భారీ ఆశలు పెట్టుకున్నా పదిహేడు సంవత్సరాలు గడిచినా అక్కడి ప్రజల జీవన పరిస్థితులు రోజు రోజుకు దిగజారడంతో వారిలో నిరాశ నిస్పృహలు పెరిగిపోయాయి. ప్రజాస్వామ్యం, సామ్యవాదం పేరుతో అధికారంలోకి వచ్చిన వామపక్షాలు సహా ఇతర పార్టీలు కూడా మోసం చేశాయనే ఆక్రోశం ప్రజల్లో రెట్టింపయ్యింది. నేపాల్ దేశంలో మావోయిస్టులు దశాబ్దం పాటు భీకరమైన పోరాటం సాగించి తర్వాత ఆయుధాలు విడిచారు. 2008 నుండి 2025 వరకు 17 సంవత్సరాల్లో 12 సంవత్సరాల వామపక్షాల పాలనలో నేపాల్ భవిష్యత్ అగమ్యగోచరంగా మారిన ఫలితమే 'టిక్-టాక్' ఉద్యమం.

దేశంలో నిరుద్యోగం పెరిగిపోవడం, పేదరికం, ఆర్థిక సంక్షోభం, రాజకీయ నాయకులతో పాటు అధికారుల అవినీతి అక్రమాలపై నేపాల్ యువత ఆగ్రహానికి నిదర్శనం 'జెన్-జెడ్' ఉద్యమం. సోషల్ మీడియాపై ఓ.పి.శర్మ ఓలీ నేతృత్వంలోని కమ్యూనిస్టు ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని ప్రారంభమైన 'టిక్-టాక్' ఉద్యమం దాదాపు పక్షం రోజులు కొనసాగి సుమారు 40 మంది మృతి చెందారు. అనంతరం సుశీల కార్కీ నేతృత్వంలో ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం ఆధ్వర్యంలో వచ్చే మార్చి నెలలో ఎన్నికలు రాబోతున్నాయి. 'జెన్-జెడ్' ఉద్యమం అనంతరం నేపాల్‌లో తరచూ గతంలో లేని విధంగా అక్కడక్కడ మతకలహాలు జరుగుతున్నాయి. ఎన్నికల వేళ అక్కడ మళ్లీ సోషల్ మీడియా కారణాలతో మత కలహాలు చెలరేగాయి. అయితే ఇక్కడ కూడా బాంగ్లాదేశ్, నేపాల్ అల్లర్ల మధ్య సారూప్యం కనిపిస్తోంది. ఫిబ్రవరిలో బాంగ్లాదేశ్ లో ఎన్నికలు జరగనున్న వేళ అక్కడ హిందువులపై దాడులు జరుగుతున్నాయి. ఈ రెండు దేశాల్లో భారత్ తో పాటు హిందువులను లక్ష్యంగా చేసుకొని అక్కడ రాజకీయ లబ్ధి పొందాలని ఆ దేశాల్లోని రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తుంటే అదే సమయంలో ఆ అగ్నికి భారతదేశ వ్యతిరేక విదేశీ శక్తులు కూడా ఆజ్యం పోయడానికి కాచుకొని కూర్చున్నాయి. బాంగ్లాలో వలే నేపాల్‌లో కూడా సరిహద్దు ప్రాంతాల్లోనే ఘర్షణలు జరగుతున్నాయి. దక్షిణ నేపాల్ పారస్ జిల్లాలోని బీర్‌గంజ్ ఆ దేశంలో కీలకమైన వాణిజ్య ప్రాంతం. ఇది రెండు దేశాల మధ్య నిత్యం రద్దీగా ఉండే సరిహద్దు ప్రాంతం. ఈ నేపథ్యంలో అక్కడ ఉద్దేశపూర్వకంగా ఘర్షణలు సృష్టించి భారత్‌లో కూడా అశాంతి నెలకొల్పాలనే పన్నాగాలు ప్రారంభమయ్యాయి.

నరేంద్ర మోదీ నేతృత్వంలో దాదాపు పుష్కర కాలంగా భారతదేశం అగ్రరాజ్యాలకు దీటుగా మారుతున్న దశలో ప్రధానంగా అమెరికా, చైనా కక్షగట్టాయి. వీరికి నక్కజిత్తుల పాకిస్తాన్ తోడైంది. అంతర్జాతీయంగా తమ ఆధిపత్యాన్ని చెలాయించాలని చూస్తున్న అగ్రరాజ్యాల సంస్థలు ప్రమాదకరమైన ఆటను సాగిస్తూ అమాయకులను పావులుగా వాడుకోవడంలో భాగంగానే భారత్ చుట్టు పక్కల దేశాల్లో అల్లర్లను ప్రేరేపిస్తోంది. అమెరికాకు చెందిన గూఢచారి సంస్థలు యువతను వివిధ అంశాలతో రెచ్చగొట్టడం, ఆ అగ్నికి ఆజ్యం పోసినట్లు చైనా, పాకిస్తాన్ వంటి దేశాలు వ్యవహరించడంతో బాంగ్లాదేశ్, నేపాల్ దేశాల్లో అనిశ్చితికి దారితీస్తున్నాయి. నేపాల్ 'జెన్-జెడ్' తరహాలో భారత్‌లో కూడా మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు ప్రారంభం కావాలని దేశంలోని ప్రతిపక్షాలు, కొన్ని ప్రజా సంఘాలు, మేధావులు పిలుపిచ్చిన సందర్భాలు మనం చూశాం. గతంలో బాంగ్లాదేశ్, నేపాల్ దేశాల్లో ఇలాంటి తరహా ఉద్యమాలకు అన్ని రకాల సహాయసహకారాలు అందిస్తూ ఆర్థికంగా వెనుదన్నుగా ఉన్న విదేశీ శక్తులు భారతదేశంలో కూడా ఇలాంటి వ్యూహాలకు విఫలయత్నం చేస్తున్నాయి.

భారత దేశ సరిహద్దు దేశాల్లో నిత్యం అశాంతి అలజడులు సృష్టించేందుకు అగ్రరాజ్యాలు ప్రణాళిక బద్ధంగా కుట్రలు పన్నుతున్నాయి. భారత్‌కు పాకిస్తాన్ తో నిత్యం వివాదాస్పదమే. మనమంటే పొసగని చైనా కూడా కాలుదువ్వడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. ఈ రెండు దేశాలతో ఉన్న సమస్యలే కాకుండా శ్రీలంకలో, బాంగ్లాదేశ్‌లో, తర్వాత నేపాల్‌లో అంతర్గత ఘర్షణలు సృష్టిస్తూ అక్కడి అరాచక శక్తులను భారత్‌కు వ్యతిరేకంగా ఉసిగొల్పడానికి అగ్రరాజ్యాలు అమెరికా, చైనా ముందు వరుసలో ఉంటాయి. బాంగ్లాదేశ్‌లో హిందువులను అతి కిరాతకంగా హత్యలు చేస్తున్న వార్తలను నిత్యం చూస్తూనే ఉన్నాం.

ఇలాంటి కుట్రలను, పన్నాగాలను దృష్టిలో పెట్టుకొని భారత్ బహు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఉంది. బాంగ్లాదేశ్ అంతర్గత వ్యవహారాలను అటుఇటు తిప్పి భారత్‌పై, హిందువులపై ఉసిగొల్పినట్టే, ఇప్పుడు నేపాల్‌లో కూడా అంతర్గత రాజకీయ సంక్షోభానికి మత కలహాల రంగుపులిమి భారత్‌కు, హిందువులకు వ్యతిరేకంగా ఘర్షణలు సృష్టించే అవకాశాలున్నాయి. ఇంటర్నెట్ దాడులు భౌతికదాడులుగా మారిన నేపథ్యంలో సోషల్ మీడియా పుణ్యమా అని మంచు దేశం నేపాల్ దేశంలో జరుగుతున్న టిక్ టాక్ మత కలహాల మంటలపై భారతదేశం బహుపరాక్‌గా వ్యవహరించాల్సిన అవసరం ఉంది.

– శ్రీపాద

కథ

నేను ఈ సంక్రాంతికి ఇక్కడ ఉండను,తాతమ్మ ఊరికి అదే 'ఉండి' వెళతాను తాతయ్యా!" అంటూ బాంబు పేల్చింది ఎంబీబీఎస్ చదివి హౌస్ సర్జన్ చేస్తున్న మైత్రి. తమ్ముడు హరితో కలిసి హైదరాబాద్ నుంచి నిన్ననే విజయవాడ వచ్చింది. భర్తకీ, మనవడికీ, మనవరాలికీ వడ్డన చేస్తున్న నానమ్మ సరస్వతి అవాక్కయింది. ఆమె భర్త శేషగిరి కూడా భోజనం చేయడం ఆపి నీళ్లు తాగాడు.

"ఏమిటే! నీకు మాకన్నా మా అమ్మ ఎక్కువ యిందా? పండక్కి వెళ్తానంటున్నావ్ ?"అన్నాడు నవ్వుతూ.

"ఏం లేదు తాతయ్యా! హైదరాబాదులో మోడరన్ జనాన్ని చూసి మొహం మొత్తి ఆ పల్లెటూరికి వెళ్లాలనుకుంటోంది. ఈమధ్య తెలుగు సినిమాల్లో పల్లెటూరిలో ఉండే తోటలు, చేలు, చెరువులు, బాతులు ఉండే కలర్ ఫుల్ సినిమాలు వస్తున్నాయి. వాటిల్లో చాలా అమాయకంగా ఉండే హీరో ఒకడుంటున్నాడు. కాలేజీలో అబ్బాయిల్ని బాగా ఏడిపించి, ఏడిపించి బోర్ కొట్టి ఫర్ ఎ చేంజ్ విలేజ్‌లో కుర్రాల్లు ఎలా ఉన్నారో చూద్దామని బయలు దేరు తోందనుకుంటా !" అన్నాడు బీటెక్ చదువుతున్న మనవడు హరి.

"నా గురించి కామెంట్స్ చేశావంటే పీక పిసుకుతా!" అంది మైత్రి.

"ఏమిటే ఆ మాటలు! తమ్ముణ్ణి అలా అనొచ్చా!" అని సరస్వతి నొచ్చుకుంటూ.

"అక్కని వాడు అలా వెక్కిరించొచ్చా" అంటూ నానమ్మ గొంతుని అనుకరిం చింది మైత్రి.

శేషగిరికి ఆపుకోలేని నవ్వొచ్చింది. "నన్నెవరైనా వెక్కిరిస్తే ఎంతానందమో!"అంది సరస్వతి కోపం నటిస్తూ. "అది సరేగానీ.. మా అమ్మ నీ మనసు ఎప్పుడు దోచిందోయ్?" అన్నాడు శేషగిరి.

"చిన్నతాతయ్య గారి ఇంట్లో పెళ్లి జరిగింది కదా! అప్పుడు తాతమ్మ, తన దగ్గరికి వస్తానని నాతో చేతిలో చెయ్యి వేయించుకుని మాట తీసుకుంది. ఇప్పుడు సెలవులు ఉన్నాయి కాబట్టి వెళ్తున్నా!"

"సరే! అలాగే వెళ్లిరా! అన్నాడు శేషగిరి మనస్ఫూర్తిగా.

"మనవడు,మనవరాలు పండక్కొస్తున్నారని వారం రోజుల నుంచీ తాడిగడపలోని తమ సొంత ఇంటిని చక్కగా అలంకరించి, ఇంటి నిండా పిండి వంటలు చేసి ఎదురుచూస్తున్న సరస్వతికి చాలా ఆశాభంగం అయింది. అయినా 'పెద్దావిడ సంతోషపడుతుందిలే!' అని సరిపెట్టుకుంది. మర్నాడు తను చేసిన పిండి వంటలన్నీ ప్యాక్ చేసి కార్లో పెట్టింది.

"నువ్వు లేకపోతే నేనిక్కడ హాయిగా ఉంటాను వెళ్లిరా!" అంటూ హరి 'బై' చెప్పాడు అక్కకి. తల్లికి ఫోన్ చేసి మైత్రి వస్తున్న విషయం చెప్పాడు శేషగిరి. డ్రైవర్‌కి అలవాటే గనక మైత్రిని భీమవరం దగ్గర ఉన్న 'ఉండి' గ్రామంలో దింపడానికి బయలు దేరాడు.

-2-

శేషగిరి, సరస్వతిల కొడుకు రామకృష్ణ హైదరా బాద్‌లో, ఓ కాలేజీలో, లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. కోడలు కూడా తెలుగు లెక్చరర్. మైత్రి, హరి వాళ్ల పిల్లలు. శేషగిరి తండ్రి రామారావు స్వగ్రామం 'ఉండి.' ఆయన కాలం చేసి పదేళ్లయింది. తల్లి నారాయణమ్మకి ఎనభైఐదు పైనే ఉంటుంది వయస్సు. పొలం కౌలుకిచ్చి 'ఉండి'లో ఒక్కతే ఉంటోంది. ఏకైక సంతానం కొడుకు శేషగిరి దగ్గరికి వెళ్లినా ఒకటి రెండు రోజులే. సరిపడా, ఎత్తూ, లావుతో, పచ్చని శరీరంతో, నుదుట విభూతితో నిండుగా ఉంటుంది నారాయణమ్మ. నీలంరంగు జరీ అంచున్న తెల్లని చీరా, జాకెట్టూ కట్టుకుంటుంది. మెడలో చంద్ర హారం, రెండు చేతులకీ చెరో నాలుగు బంగారు గాజులూ వేసుకుంటుంది.

ఆమెకు వంటచేసి పెట్టి ఇల్లుసర్దడానికి వంటావిడ, గిన్నెలు తోమి, ఇల్లు తడిబట్టవెయ్యడానికి పనమ్మాయి, ఇంటిచుట్టూ వాకిలి తుడిచి శుభ్రం చేస్తూ అవసరమైన బయట చెయ్యడానికి ఒక మగమనిషి ఉంటారు. చుట్టూ ఎతైన ప్రహరీగోడ ఉన్న పెద్ద ఇల్లు. ఆవిడ ఓ నాలుగు గదులు ఉంచుకొని మిగిలిన వాటికి తాళాలు పడేసింది. ఆవిడకి ఇల్లంతా శుభ్రంగా ఉండాలి. సహాయకుల ప్రాణం తీసి తన శుభ్రతని కొనసాగిస్తుంది. వాకిలి నిండా పూల మొక్కలుంటాయి. ఆమెకి ప్రతిరోజూ పూజకి పూలుండాలి.

రాత్రి ఏడుగంటలకి కారులో తాతమ్మ ఇంటికి చేరిన మైత్రిని వంటమ్మాయి హారతితో ఎదురొచ్చి దిష్టితీసి లోపలికి తీసుకెళ్లింది. గడపలోపల నారాయ ణమ్మ నవ్వుతూ వళ్లంతా కళ్లు చేసుకుని చూస్తోంది. మునిమనవరాలిని దగ్గరికి తీసుకుని ఆనందంతో ఉక్కిరిబిక్కిరయ్యిందామె. కుశల ప్రశ్నలయ్యాక ఇద్దరికీ భోజనం వడ్డించింది వంటామె. మైత్రి టీవీ చూస్తుంటే తాను కూడా కొంతసేపు చూసి "పడుకుందామా!" అంటూ పడకగదిలోకి దారితీసింది నారాయణమ్మ. ఆమె పట్టెమంచం మీద పడుకుంది. పక్కనే తెల్లని దుప్పటిపరిచిన డబుల్ కాట్ మీద మైత్రి కూడా పడుకుంది, 'ఈ పరుపు ఎంత మెత్తగాఉందో' అను కుంటూ. "రేపు భోగి పిల్లా ! పెద్దపెద్ద చలిమంటలు వేస్తారు. తెల్లవారుజామున నాలుక్కే లేవాలి" అంది పెద్దావిడ. ఆ మాట విని 'ఓ మై గాడ్!' అనుకుని, విననట్టూరుకుంది మైత్రి.

ఇల్లంతా ఆడపిల్లల నవ్వులతో మార్మోగుతుండగా మెలుకువొచ్చింది మైత్రికి. డిజిటల్ వాచ్ టైమ్ నాలుగున్నర చూపించింది. ఓ ఐదుగురమ్మాయిలు తొంగి తొంగి చూస్తూ గుసగుసలాడుకుంటున్నారు. "వెళ్లండి! వెళ్లండి! లోపలికెళ్లి లేపండి. అదేమీ పెద్దపులి కాదు నా బంగారు తల్లి" అంటోంది నారాయణమ్మ. దుప్పటి పూర్తిగా తీసేసి లేచి కూర్చునే సరికి, నలుగురమ్మాయిలు చొరవగా లోపలి కొచ్చేసి లైట్ వేసేసారు. అంతా పట్టులంగా ఓణీలు వేసుకున్నారు. తలలోని పూమాలలు భుజాల మీదకు వాలుతున్నాయి. నడుంకి చిన్న వడ్డాణాలు. మెడలో చిన్న చైన్లూ, నెక్లెస్లు వేసుకున్నారు. ఇలాంటి అలంకరణలో అమ్మాయిల్ని చూసినప్పుడు నవ్వుకునేది మైత్రి. అయితే ఇవాళ 'ఈ వేషంలో అమ్మాయిలు అందంగా, ఆకర్షణీయంగా భలే ఉన్నారే!' అనిపించి ముచ్చట పడింది.

అందరికీ "గుడ్ మార్నింగ్" చెప్పి పలక రించడంతో వాళ్లు సంతోషపడిపోయారు. వెంటనే "లే..లే.. మైత్రీ ! త్వరగా స్నానం చెయ్యి. మీ తాతమ్మగారు నీక్కూడా మాలాంటి లంగా,ఓణీ, గొలు సులు రెడీ పెట్టారు" అంది ఓ అమ్మాయి. "మీరేం చదువుతున్నారు?" అనడిగింది మైత్రి నవ్వుతూ. "మేమిద్దరం ఇంటర్, వీళ్లిరూ బీకాం సెకండ్ ఇయర్!" అని చెప్పిందో అమ్మాయి.

తిరుగుతో

అల్లూరి గౌరిలక్ష్మీ

భండారు సదాశివరావు స్మారక దీపావళి కథల పోటీలో విశిష్ట బహుమతి పొందిన రచన

-3-

"అయితే మీరంతా టీనేజ్ గర్ల్స్" అంది వాళ్ల వైపు టీజింగ్‌గా చూస్తూ! వాళ్లు పకపకా నవ్వేశారు. మైత్రి వాళ్లలాగే తయారయ్యి అద్దంలో చూసుకుని 'హరిలేడులే' అనుకుని నవ్వుకుంది. అంతా కలిసి ఇంటిముందున్న పెద్ద భోగిమంట దగ్గరికి దారి తీశారు. ఆ చలిగాలిలో వెచ్చని భోగిమంటకి మైత్రికి హాయిగా అనిపించింది. కొందరు భోగి పిడకల దండలు ఆ మంటల్లో వేసి, మైత్రి చేత కూడా ఒక దండ వేయించారు. ఆ మంటల వెలుగులో అందరికీ మైత్రి ఫోటోలు తీస్తుంటే "మైత్రి పక్కన నువ్వు, ఈ సారి నేను" అంటూ అంతా కిలకిలా నవ్వుతూ పూర్తిగా తెల్లారేదాకా బాగా అల్లరి చేసి అమ్మాయిలంతా వెళ్లిపోయారు. "అమ్మగారూ ! కాఫీ "అంటూ ఇద్దరికీ చిక్కని వేడి కాఫీ ఇచ్చింది వంటావిడ.

కొందరికి హ్యాపీ పొంగల్ కార్డ్స్ పెట్టి, ఇంకొందరితో నవ్వుతూ ఫోన్లో మాట్లాడుతున్న మైత్రిని చూస్తూ మురిసిపోయింది పెద్దావిడ. ఇంతలో వంటావిడ వేడిగా చక్కెర పొంగలి, గారెలు, కొబ్బరి పచ్చడి ఇద్దరికీ ఇచ్చింది. "భలే బావున్నాయి తాతమ్మా!" అంటూ మైత్రి తింటుంటే పెద్దావిడ తృప్తిగా చూసి, తను కూడా తినడం మొదలు పెట్టింది. వంటావిడా, పనమ్మాయీ ఓ గంటలో వస్తామని ఇళ్లకు వెళ్లారు. మైత్రిని పిలిచి మంచంపై దగ్గరగా కూర్చోబెట్టుకుంది నారాయణమ్మ,

"నీ మీద నాకు మరీ ప్రేమగా ఉంటుంది బంగారం! మీ తమ్ముడి మీద నాకాట్టే లేదు. మగవాడు ! ఎలాగోలా బతికేస్తాడు. ఆడపిల్లవి, డాక్టరీ చదివావు. ఆస్పత్రికి ఎప్పుడైనా ఒకసారి వెళ్తేనే బాధగా, బెంగగా ఉంటుంది రోజూ వెళ్లాలంటే? ఎంత కష్టం!" అందావిడ దిగులుగా మైత్రిని చూస్తూ.

"ఐదేళ్లు కష్టపడి చదివింది రోగులకు వచ్చిన బాధలు తగ్గించాలనే కదా!" నవ్వింది మైత్రి.

"మీ తాతయ్య చెప్పేవారు. చాలా కష్టమంటకదా ఆ చదువు! అలాగే చదివావులే తల్లీ! ఆ రాముడు నిన్ను సదా కాపాడుతుంటాడు. మా మంచి మొగుడొస్తాడు. నిన్ను పువ్వుల్లో పెట్టుకొని చూసుకుంటాడు. నీలాంటి పెళ్లాం రావాలని ఏ బంగారు పూలతో పూజ చేస్తున్నాడో ఆ పెళ్లికొడుకు!" అంటుంటే ఆవిడ మొహంలో మునిమనవరాలికి రాబోయే భర్త పట్ల గౌరవాభిమానాలు దోబూచు లాడాయి.

"పువ్వుల్లో కూర్చుంటే ఎట్లా? నేను రోజంతా హాస్పిటల్‌లో ఉండాలిగా !"

"నీ మొహం! పువ్వులంటే ప్రేమ పువ్వులు అని అర్థం!" అంటూ నవ్వేసిం దావిడ.

'మూడు తరాల వెనక వాళ్లకి కూడా ఇంతటి సున్నిత భావాలుంటాయా!' ఆశ్చర్యపడింది తనలో తానే మైత్రి. వడిలిపోయిన తన రెండు చేతులతో మైత్రి బుగ్గలు ఆప్యాయంగా నిమిరింది నారాయణమ్మ. వెంటనే మైత్రి ఆవిడ రెండు చేతుల్ని పట్టుకొని వాటిల్లో ముద్దు పెట్టింది. కళ్లనీళ్లు తిరగ్గా, దగ్గరకు తీసుకుందామె మునిమనవరాలిని. ఆమె దగ్గర వస్తున్న అగరవత్తుల పరిమళం, విభూతి సువాసన సుకుమారంగా తాకాయి మైత్రి నాసికకి. తాతమ్మ నుంచి కురుస్తున్న ప్రేమ వర్షానికి తొలిసారి మైత్రి మనసు ఆనందంతో తడిసింది.

ఆ రాత్రి పడుకున్న తర్వాత మెల్లగా హనుమాన్ చాలీసాతో మొదలుపెట్టి నారాయణమ్మ, 'అందాల రాముడూ, ఇందీవర శ్యాముడూ', 'సందేహించకు మమ్మా!' అంటూ సినిమాపాటలు కూడా పాడుతూ పాడుతూ ఆపేసి పాపాయిలా నిద్రపోయింది. అది గమనించిన మైత్రి 'బేబీ తాతమ్మ' అనుకుంటూ నవ్వుకుంది.

-4-

మకర సంక్రాంతి రోజు పూరీ కూరతో టిఫిన్ పెట్టాక మైత్రిని స్నానంచేసి రమ్మని, బంగారు రంగు బోర్డర్ ఉన్న కుంకుమరంగు కంచి పట్టుచీరకి, మాచింగ్ జాకెట్టు, లంగా బీరువాలోంచి తీయించి పెట్టింది పెద్దావిడ. "తాతమ్మా ! నీకు నా జాకెట్

సైజు ఎలా తెలుసూ!" వేసుకున్నాక సంభ్రమంగా అరిచింది మైత్రి."నువ్వు నాకళ్లెదురుగా పుట్టావ్! నాకు ఆ మాత్రం తెలీదా!" అని ఆవిడ అంటుంటే మైత్రితో సహా వంటావిడా,పనమ్మాయీ హాయిగా నవ్వారు. ముని మనవరాలు తయారయ్యాక వంటావిడని పిలిచి దిష్టి తియ్యమని చెప్పడం, ఆవిడ ఉప్పు దిష్టి తీసెయ్యడం కన్నుమూసి తెరిచేలోగా జరిగాయి."నేను డాక్టర్‌ని ఇవన్నీ నమ్మను" అంది మైత్రి బుంగ మూతితో."నమ్మకు" అందావిడ నవ్వేస్తూ !

"ఊరంతా తిప్పి చూపించవే! మన డాక్టర్ గారికి"అని పనమ్మాయిని మైత్రికి తోడిచ్చి పంపింది నారాయణమ్మ. ఊరంతా ఆకుపచ్చని చెట్లు, పెద్దపెద్ద పూలమొక్కలు, పాదులు, కొబ్బరి చెట్లు, పళ్ల చెట్లు ఎటు చూసినా 'పచ్చందనమే పచ్చదనమే!' అన్నట్టున్నాయి. పాతకాలంనాటి ఇళ్లు, మధ్యమధ్యలో కొత్త ఇళ్లు కనబడ్డాయి. ఇళ్ల మధ్య ఖాళీ ప్రదేశాల్లో, రోడ్లకిరుపక్కలా, ఇళ్లవాకిళ్లలో, గోడలమీద మొక్కల్ని చూసి, 'జనానికి ఈ మాత్రం ఆక్సిజన్ అందుతోందంటే ఈ పల్లెటూర్లే కారణమేమో!' అనిపించింది మైత్రికి. ఆ పక్కనే పెద్ద చెరువు,చుట్టూ దానివైపు వాలిన పెద్దా చిన్నా మొక్కలు, నాలుగు సిమెంట్ రేవులూ ఉన్నాయి. అవి చూసి సరదా పడుతూ, ఒకరేవు మెట్లమీద కూర్చుంది కాళ్లు నీళ్లలో పెడుతూ. చిన్నప్పుడు రెండు మూడుసార్లు వచ్చినట్టు గుర్తొచ్చి, నేనెప్పుడూ అమ్మమ్మ ఇంటికి వైజాగ్, నానమ్మ ఇంటికి విజయవాడ వెళ్లడమే కానీ ఇక్కడికి ఎక్కువగా వచ్చినట్లు లేదు' అనుకుంది మైత్రి.

అలా ఇద్దరూ ఊరిలో తిరుగుతూ ఉంటే కనబడ్డ ప్రతివాళ్లూ "ఎవరీ అమ్మాయి?" అనడిగారు పనమ్మాయిని. "నారాయణమ్మగారి, అబ్బాయిగారి మనవరాలు అని చెప్పగానే, "డాక్టర్ చదివే పిల్లకదా!" అంటూ అందరూ అపురూపంగా, గౌరవంగా చూడటం మైత్రికి కాస్త గర్వంగానూ, ఆశ్చర్యంగానూ అనిపించింది. 'విజయవాడలో,హైదరాబాదులో అయితే ఒక్కరయినా కొత్తవాళ్లని చూసి ఎవరు అనడగరు. పల్లెల్లో మానవ సంబంధాలుంటాయంటే ఇవేనేమో!' అనుకుంది మైత్రి.

-5-

శేషగిరి తల్లికి ఫోన్ చేసి 'అమ్మా ! ఎలా ఉన్నారు తాతమ్మా, మునిమనవరాలూ?" అన్నాడు. 'మాకేం బ్రహ్మాండంగా ఉన్నాం' అందామె నవ్వుతూ. "మైత్రిని పంపెయ్యమ్మా! అది హైదరాబాద్ వెళ్లాలి" అన్నాడు. "ముక్కనుమ వెళ్లిన మర్నాడు పంపుతానులే!" అంటూ ఫోన్ పెట్టేసిందామె.

మధ్యాహ్నం భోజనంలోకి పప్పు, పులుసు, బొబ్బట్లు, మూడు రకాల కూరలు చేయించింది. ప్రతిపూటా తనతో కలిసి భోజనం చేస్తూ తాతమ్మ అనిర్వచనీయమైన ఆనందం పొందడం మైత్రికి ఆహ్లాదంగా అనిపించింది. ఆవిడ కాస్త కటువుగా, సీరియస్‌గా బయటి వాళ్లతో మాట్లాడటం చూసిన మైత్రికి ఆమెలో ఇప్పుడు కొత్త కోణం కనబడింది.

మైత్రిని శేషగిరీ, సరస్వతీ, తమ్ముడు హరీ చిరునవ్వుతో గేట్ దగ్గరికి ఎదురెళ్లి స్వాగతించారు. టాక్సీ వాడికి డబ్బు కట్టి పంపించేసాడు శేషగిరి. అతను గుమ్మంలో పెట్టిన బ్యాగులన్నీ గెస్ట్ రూమ్‌లో సర్ది సరస్వతి బయటికి వచ్చింది. అప్పటికి సోఫా మధ్యలో కూర్చొని ఉంది మైత్రి."ఎలా ఉంది మా అమ్మ ?" అడి గాడు శేషగిరి పక్కనే కూర్చుంటూ. "మా అత్తగారు ఏమన్నారు నాన్నా!" అంది సరస్వతి కూడా నవ్వుతూ వచ్చి మరోపక్క కూర్చుంటూ.

నారాయణమ్మ చిన్న ప్లేట్ తీసుకొని ప్రసాదం పెట్టుకున్నట్టు అన్ని కొంచెం కొంచెం పెట్టుకుని తింటోంది. ఆ రోజు అన్ని గిన్నెలూ మూతలు తీసి చూసి 'ఇద్దరికీ ఇన్ని చేయించావా?' అని మైత్రిప్రశ్నకి జవాబుగా "మీరున్నన్ని రోజులూ మా ముగ్గురికీ, మా ఇంట్లో వాళ్లకీ, ఇక్కడే వంట చేసుకోమన్నారు పెద్దమ్మగారు" అంది నవ్వుతూ వంటామె. 'ఒక మనిషి రాకను పండగ చెయ్యడం అంటే ఇదే కదా!' తాతమ్మ వైపు గౌరవంగా, అభిమానంగా చూసింది మైత్రి.

కనుమ రోజు మళ్లీ రెండు కూరలు, ఆవడలు, జంతికలు, అరిసెలు చేయించింది. ప్రతిరోజూ రాత్రి పెద్దావిడ పట్టెమంచం పక్కనే ఉన్న డబుల్ కాట్ మీద పడుకోవడం, తాతమ్మ చెప్పే కబుర్లు వినడం మైత్రికి ఎంతో బావుంది. ఆమె ఆ చీకట్లో తన వీపుపై జోకొడుతూ సన్నగా, 'లాలీ లాలీ జో!' అంటూ పాడుతుంటే ఏదో తెలియని వైబ్రేషన్ ఆ చేతి ద్వారా మైత్రికంది ఎన్నడూ ఎరగని ఒక తృప్తి కలిగింది. 'వారసత్వ సంపద అంటుంటారు ఇదేనేమో! తాత ముత్తాతలు అందరికీ ఉంటారు అదేం గొప్ప సంగతి? అనుకుందిన్నాళ్లూ! అదిప్పుడు తెలిసింది' అనుకుంది. ఆ పారంపర్య అనుబంధం తాలూకు పారవశ్యం మైత్రి గుండెను సూటిగా తాకింది.

పెద్దావిడ ముక్కనుమ నాడు వెజిటబుల్ బిర్యాని, వడలు, రెండువేపుళ్లు, రసం చేయించింది. ఆ రోజు వేసిన రథం ముగ్గును "ఉత్తరదిక్కుగా సాగనంపాలి" అంటూ మైత్రి చేతి ముగ్గుతో పక్కింటి రథానికి కలిపించింది.

నారాయణమ్మ తమ ఊర్లో ఉండే ఒక మాస్టర్ గారిని పట్టుకుని విజయవాడకి టాక్సీ బుక్ చేయించింది. ఆ టాక్సీ వంటావిడ చేసిన స్వీట్లతోనూ, పండ్లతోనూ నిండిపోయింది. ఎప్పుడో ఒకసారి తాతమ్మకిచ్చిన మాట, తప్పకూడదని క్యాజువల్‌గా వచ్చి నాలుగు రోజులుండి తిరిగి వెళుతుంటే, మైత్రికి కూడా చాలా బాధ కలిగింది. భూతద్దాల కళ్లజోడు లోంచి తనపై అనురాగవర్షం కురిపిస్తూన్న తాతమ్మని చూస్తుంటే ఇన్నాళ్లూ అమ్మ వెనక, నాన్న వెనక, దాక్కుంటూ సరిగా తాతమ్మ దగ్గరికి రాకుండా దూరంగా తిరిగిన సంగతి గుర్తుచేసుకుని సిగ్గుపడింది.

-6-

మైత్రి బయలుదేరుతుండగా పెద్దామె కళ్లలోనుండి నీళ్లు ధారాపాతంగా కారిపోతున్నాయి, అది చూసి మైత్రికి కూడా దుఃఖం వచ్చింది. ఆపుకుని "నువ్వు ఏడవడం ఏంటి తాతమ్మా! నువ్వు రాజమాతవి! గంభీరంగా ఉండాలి" అంది మైత్రి తాతమ్మను దగ్గరకు తీసుకుంటూ. ఆ మాటలకి బోసి నోరు తెరిచి పసిపాపలా నవ్వేసింది నారాయణమ్మ. తాతమ్మతో కొన్నిసెల్ఫీలు తీసుకుని టాక్సీ ఎక్కింది మైత్రి.

* * *

మైత్రిని శేషగిరీ, సరస్వతీ, తమ్ముడు హరి చిరునవ్వుతో గేట్ దగ్గరికి ఎదురెళ్లి స్వాగతించారు. టాక్సీ వాడికి డబ్బు కట్టి పంపించేసాడు శేషగిరి. అతను గుమ్మంలో పెట్టిన బ్యాగులన్నీ గెస్ట్ రూమ్‌లో సర్ది సరస్వతి బయటికి వచ్చింది. అప్పటికి సోఫా మధ్యలో కూర్చొని ఉంది మైత్రి."ఎలా ఉంది మా అమ్మ ?" అడిగాడు శేషగిరి పక్కనే కూర్చుంటూ. "మా అత్తగారు ఏమన్నారు నాన్నా!" అంది సరస్వతి కూడా నవ్వుతూ వచ్చి మరోపక్క కూర్చుంటూ. మైత్రి ఏమీ మాట్లాడకుండా ఎదురుగా ఉన్న టీపాయ్ మీదకి కాళ్లు చాపుకుంది. హరి ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుని. "మళ్లీ ఇంకోసారి వెళ్తావా ఉండి? జన్మలో వెళ్లవులే! ఆవిడ చాదస్తంతో నిన్ను నాలుగు రోజులు చావగొట్టి ఉంటుంది. చచ్చుంటావ్! పారిపోయి వచ్చుంటావ్!వెనక్కిచూడకుండా!"అన్నాడు హరి నవ్వాపుకుంటూ.

"ఏడిసావులే !అంత మంచి తాతమ్మ మనకి ఉండడం, మనం పూర్వజన్మలో చేసుకున్న పుణ్యంరా!" అంది తాదాత్మ్యంతో కళ్లు మూసుకుంటూ మైత్రి. శేషగిరి గుండె గర్వంతో పొంగింది వెంటనే అతని కళ్లలో నీళ్లు తిరిగాయి. సరస్వతి సంతృప్తిగా తల ఊపింది,'పిల్ల అక్కడి పరిస్థితులు, ఆవిడ హడావిడి చూసి విసుక్కోలేదు నయమే!' అనుకుంటూ. హరి మాత్రం బిత్తర పోయాడు అక్క రియాక్షన్‌కి. తేరుకుంటూ "డేటింగ్‌కి వెళ్లి పెళ్లికి ఒప్పేసుకున్నావన్న మాట" అన్నాడు తిరిగి టీజింగ్ కి తయారవుతూ.

"అవును! తాతమ్మ నా పెళ్లి వరకూ ఉండి, తర్వాత పైకి వెళ్లిపోయి నాకు పాపగా పుడతానంది" అంది గర్వంగా అందరి వైపు చూస్తూ. శేషగిరి, సరస్వతి గబుక్కున మైత్రిని దగ్గరకి తీసుకున్నారు నోటమాట రాక, ఆనందంతో తబ్బిబ్బవుతూ! తమ్ముడు వెనకనుంచి వచ్చి నానమ్మా తాతయ్యల మీద చేతులువేసి అక్క తలపై తలానించాడు అసంకల్పితంగా! ★

అడుగడుగునా చరిత్రను గుర్తు చేస్తూ...

భారతీయ జనసంఘ్ 12వ అఖిల భారత మహాసభలు విజయవాడలో జరిగాయి. జనవరి 23, 24, 25, 26 తేదీలలో ఆ నగరంలోని పీడబ్ల్యుడీ మైదానంలో నిర్వహించిన ఆ సభలు చరిత్రాత్మకం. జనసంఘ్ సిద్ధాంత ప్రణాళికను ఇక్కడ ఆవిష్కరిస్తున్నారు కాబట్టి ఇవి చరిత్రాత్మక సభలని జనసంఘ్ కేంద్ర కార్యాలయం కార్యదర్శి జగదీశ్‌ప్రసాద్ మాథుర్ జనవరి 15న జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మహాసభల కోసం అలంకరించిన ఈ మైదానానికి శ్రీకృష్ణదేవరాయ నగర్ అని నామకరణం చేశారు. స్వాగత సమితి కార్యదర్శిగా గోపాలరావ్ ఠాకూర్ వ్యవహరించారు. దక్షిణ భారతదేశంలో విదేశీ పాలనను నిలువరించిన మహా సామ్రాజ్య సమ్రాట్ శ్రీకృష్ణదేవరాయుని పేరిట సభా స్థలి తీర్చిదిద్దారు. ఆయన తన దిగ్విజయ యాత్ర సందర్భంగా దుర్గ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. సభా ప్రాంగణం ముఖద్వారం కృష్ణరాయులి చిత్ర పటంతోను, ఈ ప్రాంత శిల్పకళ ఉట్టిపడే చిత్రలేఖనాలతోను అలంకరించారు. దీనిని గురించి ప్రస్తావిస్తూ ఒక పత్రికా మిత్రుడు 'కమ్యూనిస్టులకు, జనసంఘానికి తేడా లుమాంబా (కాంగో జాతీయోద్యమ నేత, సోవియెట్ రష్యా అనుకూలుడు. హత్యకు గురయ్యారు) కు, రాయలకు ఉన్నంత అన్నమాట' అనడం కొసమెరుపు. అంతకు కొద్ది కాలం ముందు ఈ మైదానంలోనే జరిగిన కమ్యూనిస్టు సభల సమయంలో లుముంబా నగర్ అని పేరు పెట్టారు.

స్వరాజ్య సంగ్రామంలో మార్చి 31,1921న గాంధీజీ ఆంధ్రదేశానికి మొదటిగా వచ్చినప్పటికి ఆయన కార్యప్రణాళికను ఇక్కడే ఆమోదించారు. ఇప్పుడు జనసంఘ్ సభల సందర్భంగా ఇక్కడే మరొక చారిత్రక ఘట్టం ఆవిష్కృతం కాబోతున్నదని నిర్వాహకులు ప్రకటించారు. అదెలా అంటే, స్వతంత్ర భారతదేశంలో కూడా రాజకీయ రంగంలో చైతన్యం ఎంత వ్యాపించినా మన దౌర్భాగ్యం వల్ల భారతీయ సంస్కృతి, జీవన తత్వాలపై ఆధారపడిన సమగ్ర రాజకీయ సిద్ధాంతం, కొత్త ప్రణాళిక లేవు. భారతీయ సంస్కృతిపై ఆధారపడి జనసంఘ్ ఆవిర్భవించినా దాని తత్వ ప్రణాళిక ప్రత్యేక స్వరూపాన్ని సంతరించుకోలేదు. ఇంతవరకు సంస్థ అవలంబించిన విజ్ఞతాయుతమైన విధానాలు మాత్రమే చింతనకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. విజయవాడ సభలలో సంస్థ తన తత్వ ప్రణాళికను చర్చించి, దేశానికి ప్రతిపాదించింది. వేల సంవత్సరాల పాటు విలసిల్లిన భారతీయ సంస్కృతి ధర్మాలు ప్రవచించిన జీవన లక్ష్యాలకు ఆధునిక ప్రజాస్వామ్య సూత్రాదులను సమన్వయం చేసి రచించిన చారిత్రక సూత్రావళి ఇది. దీనదయాళ్ ఉపాధ్యాయ దీనిని రచించారు. ప్రజలు, ఉపసంఘం, అఖిల భారత కార్యవర్గం చర్చించిన తరువాత ఆ సభలలో ఆమోదించారు. రెండు రోజుల కార్యక్రమం ఇందుకోసమే కేటాయించారు.

సభల కోసం ఎంచుకున్న తేదీలకు కూడా ఎంతో చారిత్రక ప్రాధాన్యం ఉంది. 1965 జనవరి 23, 24 తేదీలలో మహాసభలు జరిగాయి. 25,26 ప్రతినిధుల సభలు జరిగాయి. జనవరి 23 స్వామి వివేకానంద, నేతాజీ బోస్ జయంతి. కృష్ణదేవరాయలు పట్టాభిషేకం చేసుకున్న రోజు కూడా జనవరి 23. లాలా లజపతిరాయ్ జయంతి, గణ తంత్ర దినం కూడా ఆ తేదీలలోనే వచ్చాయి. 23, 24 రెండు తేదీలలోను బహిరంగ సభలు నిర్వహించారు.

జనసంఘ్ మహిళా విభాగం సమావేశం జనవరి 24,1965న జరిగింది. శకుంతలా నాయర్ (ఉత్తరప్రదేశ్) అధ్యక్షత వహించారు. 23వ తేదీ ఉదయం వందేమాతరం గీతంతో ప్రారంభమైన కార్యక్రమాలు, 26 సాయంత్రం వందేమాతరం నినాదంతో ముగిశాయి. జనసంఘ్ తత్వ సిద్ధాంత చరిత్రపై చర్చ ముగిసిన తరువాత అధ్యక్షులు బచ్‌రాజ్ వ్యాస్ ఆ సిద్ధాంతాన్ని ఆమోదిస్తున్నట్టు వందేమాతరం నినాదంతో ప్రకటించమని కోరారు. ఆ చారిత్రక ఉద్ఘాటన సమయంలో అధ్యక్షుడే స్వయంగా 'వందే' అని అందించగా, ప్రతినిధులు 'మాతరం' అని ఉద్ఘాటించారు.

ఈ సందర్భంగా ఒక ప్రత్యేక ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేశారు. జనసంఘ్ మాజీ అధ్యక్షుడు డా. రఘువీర యావత్ప్రపంచం పర్యటించి సేకరించిన హిందూ సంస్కృతీ నిక్షేపాలు, చిత్రపటాలను ఆ ఎగ్జిబిషన్‌లో ఉంచారు.

సమావేశాలకు వచ్చిన ప్రముఖులు

బచ్‌రాజ్ వ్యాస్ (పార్టీ అధ్యక్షులు), దీనదయాళ్ ఉపాధ్యాయ, సుందర్‌సింగ్ భండారీ ((ప్రధాన కార్యదర్శులు), జగన్నాథరావ్ జోషి, గోపాలరావ్ ఠాకూర్, రామస్వామి, టీవీ శివకుళందు, ఎంపీ వాసుదేవన్ (తమిళనాడు), రమేశ్‌కుమార్ మిశ్రా (అస్సాం), కృష్ణలాల్ ఎంఎల్ఏ, యజ్ఞదత్త శర్మ (పంజాబ్), లాల్‌చంద్ అద్వానీ (ఢిల్లీ), భైరాన్‌సింగ్ షెకావత్ (రాజస్థాన్ విపక్షనేత), రామ్‌లాల్ గాడ్బోలే, ఉత్తరమరావ్ పాటిల్ (మహారాష్ట్ర), నానాజీ దేశ్‌ముఖ్, యంయం త్రివేది (లోక్‌సభలో పార్టీ నాయకుడు) వచ్చారు. ఇక రాష్ట్ర నలుమూల నుంచి ఎ. లక్ష్మీనారాయణ, కె. కృష్ణమోహనరావు, పర్వత వర్ధని, శ్రీమతి నాగరాజ్, మద్దుల సత్యవతి, దోను చిట్టెమ్మ, కొల్లిమర్ల వెంకటేశ్వర్లు, బాయన అప్పారావు, డా. బీవీ రంగారావు, దివ్వెల పిచ్చయ్య, గుడివాడ రామారావు, జీవీఎల్ నరసింహారావు, కాజా ఆంజ నేయులు, శిష్ట్లా భరతశాస్త్రి, జగన్నాథాచార్యులు, నిడుముక్కల నాగభూషణం తదితరులు వచ్చారు. ★



పోర్టల్ పేరు మార్పే.. దందా మామూలే..!!

ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడిన రాష్ట్రంలో ప్రభుత్వాలు తీసుకొచ్చిన కొత్త విధానాలు దోపిడీకి దారులు తెరిచాయన్న విమర్శలకు తావిస్తూ ఆధారాలు కూడా దొరుకుతున్నాయి. ముఖ్యంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకురాగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి పోర్టల్‌ను అమలు చేస్తోంది. కొందరు దళారులు, అక్రమార్కులు వీటిని దుర్వినియోగం చేస్తూ, ఊహించని రీతిలో నిధులు మళ్లిస్తున్నారు. భూ బదలాయింపులు, ఇతర అవసరాలకు సంబంధించి ప్రజలు చెల్లించే రుసుములు ప్రభుత్వ ఖజానాకు కాకుండా పక్కకు మళ్లిస్తున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా, పక్కా ప్రణాళిక ప్రకారం దోపిడీకి తెగబడుతున్నారనే విమర్శలు ఉన్నాయి.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ధరణి పోర్టల్ ద్వారా దోపిడీ జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షం హోదాలో పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించింది. తాము అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని ప్రకటించి, అన్నట్లుగానే పాలనా పగ్గాలు చేపట్టిన వెంటనే 'ధరణి'ని రద్దుచేసి, భూ భారతి పోర్టల్‌ను ప్రయోగాత్మకంగా తీసుకొచ్చింది. కొన్ని రకాల సేవలను ధరణి నుంచి భూ భారతికి బదలాయించింది. తర్వాత క్రమక్రమంగా అన్ని సేవలను ధరణి నుంచి భూ భారతికి మార్చేసింది. ఇంతకుముందు లేని మరికొన్ని సేవలను కూడా భూ భారతి కిందికి తీసుకు వస్తున్నామని, భూ భారతిని ప్రజల అవసరాలకు తగినట్లు త్వరలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కూడా ఇటీవలే ప్రకటించారు.

అయితే, ప్రస్తుతం పోర్టల్ పేరు మారిందే కానీ దోపిడీలో మార్పులేదు. ఈ పరిణామం రాష్ట్రంలో మరోసారి ప్రకంపనలు రేకెత్తిస్తోంది. ఇంత పెద్ద మొత్తంలో జరుగుతున్న దోపిడీని రాష్ట్రస్థాయిలో గ్రహించకపోవడం, సచివాలయం స్థాయిలో ఉన్నతాధికారులు పసిగట్టకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. ఏదో ఒక చిన్న జిరాక్స్‌సెంటర్ కేంద్రంగా బయటపడ్డ ఈ దోపిడీని పసిగట్టి తీగ లాగితే డొంకంతా కదలినట్లయింది. అధికారుల పర్యవేక్షణ లోపం, నిఘా వ్యవస్థ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వ ఖజానాకు ఇప్పటికైతే సుమారు రూ. యాభై కోట్లు చిల్లు పడిందని ప్రాథమికంగా నిర్ధారించారు. పూర్తిస్థాయిలో విచారిస్తే.. ఈ దోపిడీ విలువ మరింత పెరిగే అవకాశాలున్నాయంటున్నారు విశ్లేషకులు.

భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో సాఫ్ట్‌వేర్‌లోని లోపాలు, చెల్లింపుల మార్గంలో ఉన్న లొసుగులను ఆధారంగా చేసుకున్న కొన్ని ముఠాలు ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో సాగు భూముల రిజిస్ట్రేషన్లు మ్యుటేషన్ల పోర్టల్ ధరణి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి పోర్టల్‌లలోని లోపాలను తమకు అనుకూలంగా మలచుకుని రూ.కోట్లు దోపిడీ చేశాయి. అతి తెలివితో మాల్‌వేర్ ఉపయోగించి పెద్దఎత్తున డబ్బు దారి మళ్లించాయి. కొద్దిరోజుల క్రితం జనగామ జిల్లాలో బయటపడిన చిన్న అంశం ఆధారంగా తీగడంతో రాష్ట్రవ్యాప్తంగా డొంక కదిలింది. ఇప్పటి వరకు 4,800 లావాదేవీల్లో సొమ్ము దారిమళ్లినట్లు గుర్తించారు. రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాలలో ఇది అత్యధికమని చెబుతున్నారు. ఈ వ్యవహారంలో కొందరు రెవెన్యూ అధికారుల పాత్ర కూడా ఉందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

జనగామ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా భూభారతి పోర్టల్లో సాగు భూముల రిజిస్ట్రేషన్ల సొమ్ము పక్కదారి పడుతున్నట్లు గుర్తించి, యాదగిరిగుట్టకు చెందిన ఓ ఆన్‌లైన్ సెంటర్ నిర్వాహకుడు అందుకు సహకరిస్తున్నట్లు తేల్చారు. రైతులు భూమి రిజిస్ట్రేషన్‌కు ఆన్‌లైన్ సెంటర్‌కు వస్తుంటారు. సర్వే నంబరు ఆధారంగా విస్తీర్ణాన్ని బట్టి మార్కెట్ విలువ ప్రకారం ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ ఛార్జీలు చెల్లిస్తుంటారు. అయితే ఆన్ లైన్ నిర్వాహకులు ఆ మొత్తం ప్రభుత్వ ఖజానాకు వెళ్లకుండా సాఫ్ట్‌వేర్ ఉపయోగించి కొల్లగొడుతున్నారు. ప్రతి రూ.లక్షకు కేవలం రూ. 10 వేలు మాత్రమే ప్రభుత్వ ఖజానాకు జమ అయ్యేలా చేసి, మిగిలిన మొత్తాన్ని తమ సొంత ఖాతాల్లో వేసుకుంటున్నారు.

గత ప్రభుత్వం 2020లో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల బాధ్యతను రిజిస్ట్రేషన్ శాఖ నుంచి తహసీల్దార్లకు అప్పగించినప్పటి నుంచి ఈ లొసుగులు మొదలయ్యాయి. ఈ వ్యవహారంపై సీసీఎల్ఏ విచారణకు ఆదేశించగా.. పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు తేలింది. ధరణి నుంచి మొదలై.. భూ భారతి దాకా గడచిన ఆరేళ్లలో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 52 లక్షల లావాదేవీలు జరిగాయి. వీటికి సంబంధించి స్టాంప్ డ్యూటీ కింద రూ. 13 వేల కోట్లు వచ్చిందని సీసీఎల్ఏ ఆడిట్‌లో తేలింది. ఈ మొత్తం లావాదేవీల్లో..4,300 లావాదేవీలకు సంబంధించి నగదులో వ్యత్యాసం ఉన్నట్లు, సుమారు రూ.42 కోట్లనుఏ మీ–సేవ కేంద్రాల నిర్వాహకులు, కొందరు మధ్యవర్తులు తమ ఖాతాలకు మళ్లించుకున్నట్లు అధికారులు గుర్తించారు.

రాష్ట్రంలో నవంబరు 2, 2020 నుంచి ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చింది. టెర్రా ఐసిస్ అనే ప్రైవేట్ సంస్థ దీని నిర్వహణ చేపట్టింది. కాంగ్రెస్ ప్రభత్వం ఆ సంస్థ నుంచి ధరణి డేటాను కేంద్ర ప్రభుత్వ సంస్థ 'నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్'(ఎన్ఐసీ)కి మార్చింది. భూముల లావాదేవీలకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ని ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు అనుగుణంగానే

రూపొందించినప్పటికీ.. అందులోని కొన్ని లొసుగుల ఆధారంగా, ఈ-చలానా చెల్లించినట్లే చెల్లిస్తూ తిరిగి వెనక్కి తీసుకోవడం, ఆ చెల్లించిన మొత్తంలో కూడా చివర ఉన్న అంకెలను మార్చి తక్కువ మొత్తానికి చలానా సృష్టించి పోర్టల్‌లోని అప్లికేషన్‌కు చెల్లింపుల అప్లికేషన్ జత చేయడం చేస్తున్నారు. ఇందుకోసం దోపిడీదారులు ఒక మాల్‌వేర్ గానీ, ఏదైనా యాప్‌ను గానీ తయారుచేసి ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. అయితే, ఈ-చలానా చేరాల్సిన బ్యాంక్ గేట్‌వే దగ్గర ఇలా దోపిడీ చేస్తున్నారా? లేక..స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు డబ్బులు జమ అయ్యే సమయంలో దాన్ని మార్చుతున్నారా? అనే అంశంపై సాఫ్ట్‌వేర్ నిపుణులు పరిశోధన చేస్తున్నారు. 10 నుంచి 40 నిమిషాల్లో

రిజిస్ట్రేషన్ ప్రక్రియ పకడ్బందీగా జరుగుతుండగా, అంత తక్కువ సమయంలో ఎలా దోపిడీ చేస్తున్నారన్నది అంతుచిక్కడం లేదు..

రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత ప్రింట్ అయ్యే డీడ్ పత్రాలపై భూమి మార్కెట్ విలువ, చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం, రైతు చెల్లించిన వివరాలన్నీ ప్రచురితమవుతాయని సీసీఎల్ఏ అధికారులు చెబుతున్నారు. పోర్టల్ నుంచే ఆటోమేటిక్ విధానంలో ఈ వివరాలు తహశీల్దారు వద్ద ప్రింట్‌లో వస్తాయని, ఆ తరువాత తహశీల్దారు సంతకం చేయాల్సి ఉంటుందని తెలిపారు.

ఆ సమయంలో గుర్తించే వీలున్నా ఎందుకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే అంశంపైనా ఇప్పుడు విచారణ చేస్తున్నారు. సాధారణంగా రిజిస్ట్రేషన్ శాఖలో ప్రతి చలానా మీద మూడు దశల్లో తనిఖీ ఉంటుంది. ఒకవేళ ఎక్కడైనా చలానా మొత్తం తగ్గినట్లు సిస్టమ్ గుర్తిస్తే.. రిజిస్ట్రేషన్ ప్రక్రియ అక్కడే ఆగిపోతుంది. కానీ, తహసీల్దార్లకు అప్పగించిన పోర్టల్‌లో స్టాంప్ డ్యూటీకి సంబంధించిన చెల్లింపుల మీద క్రాస్‌చెక్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేయలేదు. దీంతో దస్తావేజుల్లో ఉన్నదానినే ఆమోదించే పరిస్థితని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు చెబుతున్నారు. రిజిస్ట్రేషన్ శాఖలో ఈ తరహా కార్యకలాపాలకు అవకాశం లేదని అంటు న్నారు. గిఫ్ట్ డీడ్ అయితే.. ఎవరు, ఎవరికి గిఫ్ట్ చేస్తున్నారు? చట్టపరిధిలో గిఫ్ట్ డీడ్ చేశారా? లేదా? అనేది రిజిస్ట్రేషన్ శాఖలో పక్కాగా తనిఖీ జరుగు తుందని పేర్కొంటున్నారు. అయితే ఈ తరహా తనిఖీని తహసీల్దార్లు చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా.. స్టాంప్ డ్యూటీ విషయంలో మార్కెట్ విలువలో ఏది ఎక్కువ ఉంటే ఆ మొత్తాన్నే పరిగణనలోకి తీసుకుని రిజిస్ట్రేషన్ శాఖ సాఫ్ట్‌వేర్ స్టాంపు డ్యూటీని లెక్కిస్తుంది. రెవెన్యూలో మాత్రం మార్కెట్ విలువతో సంబంధం లేకుండా ఏది తక్కువ ఉంటే దానినే పరిగణనలోకి తీసుకునే వెసులుబాటు ఉండటం అక్రమార్కులకు వరంగా మారింది. గత ఆరేళ్లుగా ఎలాంటి ఆడిట్ జరగకపోవడం వల్ల ఈ అక్రమాలు నిరాటంకంగా సాగాయి. ఎమ్మార్వో కార్యాలయాల్లో రోజువారీ రిజిస్ట్రేషన్లు, జమైన చలానా సొమ్మును సరిచూసే వ్యవస్థ లేకపోవడం మరో ప్రధాన లోపం.

ధరణి పోర్టల్ ఏర్పాటైనప్పటి నుంచి రైతులు భూ బదలాయింపులు, ఇతర సేవలకు సంబంధించి ఎంత చెల్లిస్తున్నారు? ఎన్ని లావాదేవీలు జరుగుతున్నాయి? రెండింటికి మధ్య పొంతన ఉందా? అనే వివరాలను గుర్తించే ఆడిటింగ్ వ్యవస్థ ఇప్పటి వరకు లేదు. నిందితుల ఈదోపిడీకి ఇదే కారణంగా నిపుణులు అంచనా వేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్‌ల లావాదేవీల్లో 4,300 అవకతవకలు జరిగినట్లు గుర్తించగా, వాటిలో రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాలు ముందు వరుసలో ఉన్నట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు. రంగారెడ్డి జిల్లాలోనే 2,100 లావాదేవీలు జరిగాయని, ఆ తర్వాత యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,300, జనగామ, ఇతర జిల్లాల్లో మిగిలిన 900 లావాదేవీల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు సీసీఎల్ఏ అధికారులు వెల్లడించారు. రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో భారీ ధరలున్న భూముల లావాదేవీల విషయంలో పెద్దఎత్తున దోపిడీ జరిగినట్లు, ఇందులో పలువురు తెరవెనుక ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఈ జిల్లాలు హైదరాబాద్‌ను ఆనుకొని ఉండడం, భూముల విలువ రూ.కోట్లలో, రిజిస్ట్రేషన్ చార్జీలు లక్షల్లో ఉండడంతో రెవెన్యూ అధికారుల పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ అవకతకవల తీవ్రతను గుర్తించిన సీసీఎల్ఏ.. పక్కదారి పట్టిన రూ. 48 కోట్లు వెంటనే తిరిగి రాబట్టాలని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించింది. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ఉండేందుకు భూ భారతి పోర్టల్‌ను రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌సైట్‌తో అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

'భూ భారతి' రిజిస్ట్రేషన్ చార్జీల చెల్లింపులో అక్రమాలు చోటుచేసుకున్న అంశంపై లోకాయుక్త స్పందించి, ఈ అంశంపై సుమోటోగా కేసు నమోదు చేయాలని ఆదేశించింది. సమగ్ర నివేదికలను సమర్పించాలని కీలక శాఖలకు నిర్దేశించింది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూ, భూపరిపాలన శాఖ చీఫ్ కమిషనర్, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్, ఎలక్ట్రానిక్ సర్వీస్ డెలివరీ (మీసేవ) కమిషనర్, జనగామ జిల్లాలోని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల రిజిస్ట్రార్‌కు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన కేసులో జనగామ, వరంగల్ సీసీఎస్ పోలీసులు కూపీ లాగుతున్నారు. జనగామ జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో విచారణ చేపట్టారు. ఆయా కార్యాలయాల్లో భూభారతి పోర్టల్‌లో ఎవరెవరు ఎక్కువ స్లాట్లు బుక్ చేశారనే కోణంలో ఇంటర్నెట్ కేంద్రాల నిర్వాహకుల సమాచారం సేకరించారు.

సుజాత గోపగోని
సీనియర్ జర్నలిస్ట్, 6302164068

ఊరేగింపు దృశ్యాలు

ఏకాత్మ మానవ దర్శనం @ 60

జలజగడంలో రాజకీయ అ

రెండు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య కృష్ణా, గోదావరి నదీ జలాల పంపిణీ దశాబ్దాలుగా కొనసాగుతున్న జటిలమైన సమస్య. రాష్ట్ర విభజన అనంతరం జలవివాదాలు మరింత తీవ్రరూపం దాల్చాయి. అయితే, ఇటీవల రెండు రాష్ట్రాల రాజకీయ ముఖచిత్రంలో వచ్చిన మార్పులతో ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు (ఆంధ్రప్రదేశ్), రేవంత్ రెడ్డి (తెలంగాణ) తీసుకుంటున్న సానుకూల నిర్ణయాలు ఈ సమస్యల పరిష్కార దిశలో కొత్త ఆశలు చిగురింపజేస్తున్నాయి. గొడవలు పడడం కంటే చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడానికే ఇద్దరు నేతలు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. అయితే, ఈ సానుకూల వాతావరణాన్ని చెడగొట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాలు, ముఖ్యంగా రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో చంద్రబాబునాయుడిపై చేస్తున్న ఆరోపణలు చర్చనీయాంశమయ్యాయి. వాస్తవానికి రాయలసీమ ప్రాజెక్టు నిలిచిపోవడానికి కారణం ఎవరు? అనే విషయాన్ని లోతుగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది.

కృష్ణా నదీ జలాల వాటా కోసం రెండు తెలుగు రాష్ట్రాలు వాదులాడుకుంటున్న పరిస్థితి నెలకొంది. ఈ రాజకీయ, న్యాయపరమైన వివాదాల మధ్య అమూల్యమైన నీరు వృథాగా సముద్రంలో కలుస్తోంది. అటుఇటుగా దాదాపు 650 టీఎంసీల నుండి, వరదలు వచ్చినప్పుడు ఏకంగా 1000 టీఎంసీల వరకు నీరు ఎవరికీ ఉపయోగపడకుండా సముద్రం పాలవుతోందని గణాంకాలు చెబుతున్నాయి. వాస్తవానికి ఈ నదీ జలాల్లో తెలుగు రాష్ట్రాలకు దక్కిన మొత్తం వాటా 811 టీఎంసీలు. ఇందులో తాత్కాలిక కేటాయింపుల ప్రకారం తెలంగాణకు 299 టీఎంసీల వాటా ఉండగా, ఆ రాష్ట్రం కేవలం 116 నుంచి 117 టీఎంసీలను మాత్రమే వాడుకోగలుగుతోంది. ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీల కేటాయింపులు ఉన్నప్పటికీ, గట్టిగా ప్రయత్నించినా 100 టీఎంసీలకు మించి వాడుకోలేకపోతున్న దుస్థితి. కృష్ణా నీటిని సమర్థంగా వాడుకునే వ్యవస్థలు లేకపోవడం, ఒకరి ప్రాజెక్టులను మరొకరు అడ్డుకోవడం, కోర్టులు, ట్రైబ్యునళ్ల చుట్టూ తిరగడం వల్ల ఈ పరిస్థితి దాపురించింది. "ఆ ప్రాజెక్టును ఆపండి, ఈ ప్రాజెక్టును నిలిపివేయండి" అంటూ రాజకీయ అగ్గి రాజేసుకోవడం వల్ల నష్టపోతున్నది అంతిమంగా రెండు రాష్ట్రాల రైతులే.

ముఖ్యమంత్రుల సానుకూల దృక్పథం

"పంచాయితీల కంటే పరిష్కారాలే ముఖ్యం" అంటూ ఈ ప్రతిష్టంభనను తొలగించడానికి ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డి ఒక మెట్టు దిగి వచ్చి మాట్లాడుతుండటం శుభపరిణామం. చంద్రబాబు నాయుడు తూర్పు గోదావరి జిల్లా మండపేటలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'సముద్రంలోకి వెళ్లే నీళ్ల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య గొడవలు ఎందుకు? నాకు గొడవలు కాదు.. తెలుగు జాతి ప్రయోజనాలు ముఖ్యం" అని స్పష్టం చేశారు. పోలవరం పూర్తయితే తెలంగాణ కూడా నీటిని వాడుకునే అవకాశం ఉంటుందని, పట్టిసీమ ద్వారా కృష్ణాడెల్టాలో నీటిని వినియోగించుకుని, శ్రీశైలం నీటిని పొదుపు చేసి రాయలసీమకు మళ్లించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కొందరు కావాలనే నీళ్ల వద్దు, గొడవలే కావాలని కోరుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అటు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు."తెలంగాణ రాష్ట్రానికి పంచాయితీ కావాలా? నీళ్లు కావాలా? అని అడిగితే నేను నీళ్లే కావాలని కోరుకుంటాను. వివాదాల కంటే శాశ్వత పరిష్కారాలకే మొగ్గు చూపుతా" అని రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఒక కార్యక్రమంలో తేల్చిచెప్పారు. ఆంధ్రప్రదేశ్ ఒక అడుగు ముందుకు వేస్తే, తెలంగాణ పది అడుగులు ముందుకు వేస్తుందని, ఇచ్చిపుచ్చుకునే ధోరణి ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి, డిండి, కల్వకుర్తి వంటి ప్రాజెక్టులకు ఉమ్మడి రాష్ట్రంలోనే అనుమతులు వచ్చాయని, ఇప్పుడు వాటికి అడ్డంకులు సృష్టించవద్దని ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ కోసం, మచిలీపట్నం పోర్టు నుండి ఫ్యూచర్ సిటీ వరకు రవాణా సదుపాయాల కోసం ఏపీ సహకారం అవసరమని ఆయన గుర్తు చేశారు.



చంద్రబాబు

'సీమ' ప్రాజెక్టుపై వైసీపీ ఆరోపణలు

రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు చిగురిస్తున్నవేళ, రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడంపై వైసీపీ విషం చిమ్మే ప్రయత్నం చేస్తోంది. రాయలసీమ ప్రాజెక్టును ఆపిన ద్రోహి చంద్రబాబు అంటూ అసత్య ప్రచారాలకు తెరలేపింది. రేవంత్ రెడ్డి ప్రకటనను సాకుగా చూపి, చంద్రబాబు వల్లే ప్రాజెక్టు ఆగిపోయిందని బురద చల్లే ప్రయత్నం చేస్తోంది. అయితే, ఈ ప్రాజెక్టు ఆగడానికి గల కారణాలను, గత ఐదేళ్లలో జరిగిన పరిణామాలను పరిశీలిస్తే అసలు కారకుడు ఎవరో స్పష్టమవుతుంది.

రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆగిపోవడానికి కారణం ఎవరు? తాను ఆపించానని రేవంత్‌రెడ్డి అంటుంటే, తమ పోరాట ఫలితమని బీఆర్ఎస్, ఎన్జీటీ ఆపిందని చంద్రబాబు, కేంద్రం ఆపిందని బీజేపీ ఎవరికి వారు చెప్పుకుంటున్నారు. కానీ, వాస్తవాలను లోతుగా పరిశీలిస్తే జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో తీసుకున్న అనాలోచిత నిర్ణయాలే ఈ ప్రాజెక్టు కొంపముంచాయని అర్థమవుతుంది.

'సీమ' జీవనాడి: ముచ్చుమర్రి పథకం

రెండు రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు చిగురిస్తున్న వేళ, రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడంపై వైసీపీ విషం చిమ్మే ప్రయత్నం చేస్తోంది. రాయలసీమ ప్రాజెక్టును ఆపిన ద్రోహి చంద్రబాబు అంటూ అసత్య ప్రచారాలకు తెరలేపింది. రేవంత్ రెడ్డి ప్రకటనను సాకుగా చూపి, చంద్రబాబు వల్లే ప్రాజెక్టు ఆగిపోయిందని బురద చల్లే ప్రయత్నం చేస్తోంది.

ో వాస్తవాలు..

రోపణలు

రాయలసీమ ప్రాంతానికి సాగు, తాగునీరు అందించాలనే లక్ష్యంతో, శ్రీశైలం జలాశయం ఎగువన 790–800 అడుగుల వద్ద కృష్ణా జలాలను ఎత్తిపోసేందుకు "ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం"ను గతంలోనే చేపట్టారు. రాష్ట్ర విభజన తర్వాత తెలుగు దేశం ప్రభుత్వం దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేసి, 2017 ఆగస్టు 8న జాతికి అంకితం చేసింది. అక్కడితో ఆగకుండా, వరద సమయాల్లో రోజుకు మూడు టీఎంసీల చొప్పున నీటిని బనకచర్ల ఎగువన ఉన్న శ్రీశైలం కుడి మెయిన్ కాలువ (ఎస్.ఆర్.ఎం.సి)లో ఎత్తిపోసి పోసేలా ప్రణాళిక రూపొందించారు. అక్కడి నుంచి తెలుగుగంగ, ఎస్సార్బీసీ, కేసీ కెనాల్, కుందూ నదికి నీటిని మళ్లించేలా "ముచ్చుమర్రి–బనకచర్ల ఎత్తిపోతలకు డిజైన్ చేయించారు.

ఈ పథకం నిర్మాణానికి దాదాపు రూ.3,600 కోట్ల అంచనా వ్యయంతో 2018 చివరలో సమగ్ర ప్రాజెక్టు నివేదిక కూడా సిద్ధమైంది. అయితే, ఎన్నికల కోడ్, ప్రభుత్వం మారడంతో ఈ పనులు ముందుకు సాగలేదు.

2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ, ఇది పూర్తయితే చంద్రబాబు పేరు వస్తుందనే దురుద్దేశంతో ఆ ప్రాజెక్టును వివాదాస్పదం చేసింది. పథకాన్ని పక్కనబెట్టింది. వాస్తవానికి ముచ్చుమర్రి నుండే లిఫ్ట్ చేపట్టి ఉంటే, అది ఇప్పటికే ఉన్న ప్రాజెక్టు కాబట్టి న్యాయపరమైన చిక్కులు గానీ, పర్యావరణ అనుమతుల సమస్యలు గానీ తలెత్తేవి కావు. కేవలం 13–14 కిలోమీటర్ల లింక్ కెనాల్ తవ్వకానికి భూసేకరణ చేస్తే సరిపోయేది. కానీ, జగన్ ప్రభుత్వం పాత ప్రతిపాదనను, ముచ్చుమర్రి దిగువన ఉన్న 'సంగమేశ్వరం' వద్దకు హెడ్ వర్క్ పాయింట్‌ను మార్చేసింది. దానికి "రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్" అని పేరు మార్చి, ఇది తామే కొత్తగా చేపడుతున్న ప్రాజెక్టుగా ప్రచారం చేసుకుంది. రోజుకు 3 టీఎంసీల నీటిని సంగమేశ్వరం నుండి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దిగువకు ఎత్తిపోసేలా డిజైన్ మార్చారు. ఈ మార్పే ప్రాజెక్టు పాలిట శాపంగా మారింది.

న్యాయ వివాదాలు-ఎన్జీటీ ఆంక్షలు



రేవంత్ రెడ్డి

ప్రాజెక్టు స్థలాన్ని, డిజైన్‌ను మార్చడం వల్ల ఇది "కొత్త ప్రాజెక్టు"గా పరిగణనలోకి వచ్చింది. దీంతో తెలంగాణకు చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి జాతీయ హరిత ట్రైబ్యునల్‌లో ఫిర్యాదు చేశారు. జస్టిస్ రామకృష్ణన్ నేతృత్వంలోని బెంచ్ దీనిపై విచారణ చేపట్టింది.

రూ.3,825 కోట్ల అంచనాతో 2020 మే 5న జగన్ ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇచ్చింది కానీ, దానికి కనీస పర్యావరణ అనుమతులు లేవు.

పనుల నిలిపివేత

పర్యావరణ అనుమతులు లేకుండా పనులు చేపట్టడాన్ని ఎన్జీటీ తీవ్రంగా పరిగణించింది. 2021 ఆగస్టు 7న, డీపీఆర్ తయారీ ముసుగులో ఎలాంటి నిర్మాణ పనులు చేయరాదని ఏపీ ప్రభుత్వాన్ని ఎన్జీటీ ఆదేశించింది. దీంతో అప్పటి నుండే పనులు ఆగిపోయాయి.

ఉల్లంఘనలు - జరిమానా

తాగునీటి అవసరాల పేరుతో పనులు చేస్తున్నామని ఏపీ ప్రభుత్వం చెప్పినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం కోర్టు ధిక్కరణ పిటిషన్ వేయడంతో పనులు పూర్తిగా ఆగిపోయాయి. అనుమతులు లేకుండా పనులు చేసినందుకుగాను, 2024 మార్చి 22న ఎన్జీటీ ఏపీ ప్రభుత్వానికి రూ.2.65 కోట్ల భారీ జరిమానా (అపరాధ రుసుం) విధించింది.

సీమ ద్రోహి ఎవరు?

పై పరిణామాలను గమనిస్తే, రాయలసీమ ప్రాజెక్టు ఆగిపోవడానికి ప్రధాన కారణం జగన్ ప్రభుత్వమేనని స్పష్టమవుతుంది. చంద్రబాబు పూర్తి చేసిన ముచ్చుమర్రిని వినియోగించుకోకుండా, కేవలం రాజకీయ దురుద్దేశంతో సంగమేశ్వరానికి మార్చడం మొదటి తప్పు. అనుమతులు లేకుండా పనులు ప్రారంభించి, ప్రాజెక్టును న్యాయపరమైన చిక్కుల్లోకి నెట్టడం రెండో తప్పు. ఎన్జీటీ మొట్టికాయలు వేసి, పనులు ఆపేయాలని ఆదేశించింది 2021 లో జగన్ అధికారంలో ఉన్నప్పుడే. జరిమానా పడింది కూడా ఆయన హయాంలో చేసిన తప్పులకే.

"ముచ్చుమర్రి–బనకచర్ల" ద్వారా రాయలసీమకు సులువుగా అందాల్సిన నీటిని, డిజైన్ మార్పుల పేరుతో జగన్ ప్రభుత్వం దూరం చేసింది. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రకటనను అడ్డం పెట్టుకుని, ఆ పాపాన్ని తెలుగుదేశం ప్రభుత్వంపై నెట్టాలని చూడటం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం.

ప్రస్తుతం చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డిల మధ్య గల సయోధ్య వాతావరణం తెలుగు రాష్ట్రాలకు ఒక సువర్ణావకాశం. నీటి కోసం తగువులాడుకుంటూ సముద్రం పాలు చేసే కంటే, చర్చల ద్వారా, ఇచ్చి పుచ్చుకునే ధోరణి ద్వారా నీటిని సమర్థంగా వాడుకోవడం ఇద్దరు నేతల లక్ష్యంగా ఉండాలి. నీటి అవసరాలకు తెలంగాణ సహకారం ఏపీకి అవసరం అలాగే నీటి అవసరంతో పాటు పోర్టు అనుసంధానత తెలంగాణకు అత్యంత అవసరం. అందుకు ఏపీ ప్రభుత్వ సహకారం తప్పదు. పోలవరం, అమరావతి, మచిలీపట్నం పోర్టు వంటి అంశాల్లో సహకరించుకుంటూ ముందుకెళ్లాలని వారు నిర్ణయించుకోవడం ఆశావహ దృక్పథం. ఈ తరుణంలో, రాయలసీమ ప్రాజెక్టు విషయంలో వైసీపీ చేస్తున్న విషప్రచారాన్ని నమ్మి ప్రజలు మోసపోకూడదు. రాయలసీమకు నీళ్లు రాకుండా అడ్డుపడింది గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే తప్ప, ప్రస్తుత ప్రభుత్వం కాదు. వివాదాలు సృష్టించడం కాకుండా, పరిష్కారాల దిశగా అడుగులు వేస్తున్న ప్రస్తుత నాయకత్వానికి మద్దతు తెలపడం ద్వారానే తెలుగు జాతి ప్రయోజనాలు నెరవేరుతాయి. రాజకీయాలకతీతంగా, వాస్తవాలను గ్రహించి, రెండు రాష్ట్రాల అభివృద్ధిని కాంక్షించాల్సిన సమయం ఇది.

తురగా నాగభూషణం

సీనియర్ జర్నలిస్ట్

విశ్వవ్యాప్తంగా అత్యధిక జనాదరణ పొందుతున్న అధినేతలలో ఒకరిగా నీరాజనాలు అందుకొంటున్న భారత ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ క్రీడాకారుల హృదయాలను సైతం గెలుచుకొన్నారు. భారత క్రీడారంగానికి, పలువురు ప్రముఖ చాంపియన్ క్రీడాకారులకు స్ఫూర్తిగా, ప్రేరణగా భారత ఏకైక ప్రధానిగా నిలిచారు.

క్రీడా 'ప్రియ ప్రధాని' నరేంద్ర మోదీ..!

దేశవిదేశాలలోని కోట్లాదిమందికి తన 'మన్ కీ బాత్' కార్యక్రమం ద్వారా చేరువకావటమే కాదు.. వారి హృదయాలలో సుస్థిరస్థానం ఏర్పరచు కొన్న ప్రధాని నరేంద్రమోదీ క్రీడాకారులకు అత్యంత ప్రీతిపాత్రమైన నాయకుడిగా మన్ననలు అందుకుంటున్నారు. గత పుష్కరకాలంగా భారత క్రీడారంగానికి తన దార్శనికతతో ప్రేరణగా నిలిచి, దేశ క్రీడాకారులు అంతర్జాతీయంగా ఘనవిజయాలు సాధించినా లేదా తుదివరకూ పోరాడి ఓడినా ప్రధాని మోదీ వారి వెన్నంటే నిలుస్తూ వస్తున్నారు.

మోదీ మానసపుత్రిక 'ఖేలో ఇండియా

దేశంలో గత కొద్ది దశాబ్దాలుగా మూస ధోరణిలోఎదుగుబొదుగు లేకుండా నిస్తేజంగా సాగుతూ వచ్చిన జాతీయ క్రీడారంగ దశ, దిశను మార్చిన ఘనత మోదీ మాత్రమే దక్కుతుంది.పలు రకాల పేర్లతో గందరగోళంగా తయారైన జాతీయ క్రీడా కార్యకలాపాలను తన ఆలోచనలతో 'ఖేలో ఇండియా' రూపంలో కొత్త మలుపు తిప్పారు. దేశంలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవ లేదన్న వాస్తవాన్ని గుర్తించిన ఆయన ఒలింపిక్స్ పతకాల సాధనే లక్ష్యంగా ఖేలో ఇండియా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దేశానికి అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిపెట్టగల సత్తాకలిగిన క్రీడాకారులను ముందుగానే గుర్తించి వారికి ప్రపంచ ప్రమాణాలతో కూడిన శిక్షణ నదుపాయాలు కల్పించడంతో పాటు..ఆర్థిక చేయూత కోసం 'టాప్స్' (టు వర్డ్స్ ఒలింపిక్ పోడియం) పథకాన్ని సైతం ప్రవేశపెట్టారు.

క్రీడా ఉన్నతికి, క్రీడాకారుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమాలు ఆశించిన ఫలితాలను ఇస్తూ వచ్చాయి. ఆసియాక్రీడలు, ప్రపంచ యువజన క్రీడలు, కామన్వెల్త్ క్రీడల్లో మాత్రమే కాదు.. ఒలింపిక్స్, పారా ఒలింపిక్స్, వింటర్ ఒలింపిక్స్‌లోనూ అత్యుత్తమంగా రాణించడంతో పాటు దేశానికి పతకాలు అందించే స్థాయికి పలువురు యువక్రీడాకారులు చేరుకోగలిగారు.

ఒలింపిక్స్, ప్రపంచ ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీలలో నీరజ్ చోప్రా బంగారు పతకాలు సాధించినా, భారత హాకీ పురుషులజట్టు వరుసగా రెండు (టోక్యో, పారిస్) ఒలింపిక్స్‌లో కాంస్యపతకాలు గెలుచుకొన్నా, టీ-20 ప్రపంచకప్‌ను రోహిత్ శర్మ నాయకత్వంలోనూ, మహిళా వన్డే ప్రపంచకప్ ను హర్మన్ ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో భారత్ సాధించినా, చదరంగ ఒలింపియాడ్ చరిత్రలోనే భారత్ తొలిసారిగా పురుషుల, మహిళల విభాగాలలో విశ్వవిజేతగా నిలిచినా, ప్రపంచ బ్యాడ్మింటన్ టీమ్ చాంపియన్లకు ఇచ్చే సుదీర్మన్ కప్ ను భారత్ తొలిసారిగా నెగ్గినా, భారత యువగ్రాండ్ మాస్టర్ గుకేశ్ విశ్వచదరంగ విజేతగా నిలిచినా.. ఆ ఘనత క్రీడాప్రియుడు, ప్రధాని నరేంద్ర మోదీకి దక్కితీరుతుంది.

క్రీడాకారులతో మోదీ మమేకం...!

కోట్లాది మంది దేశ ప్రజలతోనే కాదు...దేశానికి అంతర్జాతీయంగా ఖ్యాతి తెచ్చిన క్రీడాకారులతోనూ మమేకం కావడంలో ప్రధాని మోదీ తరువాతే ఎవరైనా. దేశ చరిత్రలోనే చాంపియన్ క్రీడాకారులతో అత్యంత సన్నిహితంగా మెలిగిన ఏకైక ప్రధాని ఆయనే. విశ్వవిజేతలుగా నిలిచిన జట్లు, క్రీడాకారులను స్వయంగా తమ నివాసానికి ఆహ్వానించి... యోగక్షేమాలు కనుక్కొని, వారితో మనసు విప్పి మాట్లాడుతూ తన అభిప్రాయాలను పంచుకోవడం ఆయనకే సొంతం. అంతేకాదు..క్రీడాకారులకు ఓ తండ్రిలా కొసరికొసరి వడ్డిస్తూ చాంపియన్ క్రీడాకారుల ప్రియనేస్తంగా, ఆత్మీయుడిగా గుర్తింపు తెచ్చుకొన్నారు.

గత నాలుగు దశాబ్దాల కాలంలో భారత మహిళా క్రికెట్ జట్టు తొలిసారిగా ప్రపంచకప్ సాధించిన మరుక్షణమే ప్రధాని మోడీ అభినందన సందేశం పంపడంతో పాటు..తన అధికార నివాసానికి ఆహ్వానించారు. హర్మన్ ప్రీత్ కౌర్ నాయకత్వంలోని భారతజట్టు సభ్యులను అభినందించంతో పాటు ప్రతిఒక్క క్రీడాకారిణి వ్యక్తిగత అనుభవాలను తెలుసుకొన్నారు. పతకాలతో సాధించిన వారినే కాదు... తుదివరకూ వీరోచితంగా పోరాడి ఓడిన క్రీడాకారులను సైతం ఓదార్చడంలో మోదీ తమదైన శైలిని ప్రదర్శించారు. గొప్పగా పోరాడటమే అసలైన గెలుపు అంటూ వెన్నుతట్టి ప్రోత్సహించారు.ప్రపంచ చదరంగ పోటీల టీమ్, వ్యక్తిగత విభాగాలలో బంగారు పతకాలు సాధించిన గ్రాండ్ మాస్టర్లు గుకేశ్, ప్రజ్ఞానంద్, అర్జున్, మహిళా గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపిని సైతం ప్రధాని తన నివాసానికి సాదరంగా ఆహ్వానించి మరీ అభినందించారు.

పలు సరికొత్త క్రీడల్లో బంగారు పతకాలు సాధించడంతో మోదీ పాలనాకాలం భారత క్రీడా చరిత్రలో స్వర్ణయుగంగా నిలిచిపోతుంది. 2027 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో భారత్ మరిన్ని పతకాలు సాధించగలిగితే క్రీడాపరంగా ఆయన దార్శనికత పరిపూర్ణం కాగలుగుతుంది.

కృష్ణారావు చాప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

చిరంజీవిని ట్రాక్‌లోకి తెచ్చిన 'మన శంకరవరప్రసాద్ గారు'

సీనియర్ స్టార్ హీరో చిరంజీవి తెలివైన పని చేశారు. తాను హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో షూటింగ్ పూర్తి చేసుకున్న 'విశ్వంభర' మూవీని పక్కన పెట్టి 'మన శంకరవరప్రసాద్'ను ముందుకు తీసుకు రావడం మంచిదైంది. భారీ అంచనాలు ఉన్న ఆ సినిమా ఫలితం ఎలా ఉండేదో కానీ సంక్రాంతి కానుకగా వచ్చిన 'మన శంకర వరప్రసాద్‌గారు' సినిమా మాత్రం ఫ్యామిలీ ఆడియెన్స్‌కు వినోదాన్ని అందించడంతో ఈ యేడాది తొలి విజయాన్ని నమోదు చేసుకుంది. చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో సినిమా అనగానే అందరూ బాగానే అంచనాలు పెట్టుకున్నారు. దాంతో సెట్స్ మీద ఉన్న సినిమాను పక్కకు తప్పించి మరీ చిరంజీవి దీన్ని లైన్‌లో పెట్టారు. ఆయన నమ్మకం నిజమైంది.

చిరంజీవి సినిమా వచ్చి చూస్తుండగానే రెండున్నరేళ్లు గడిచిపోయింది. 2023లో సంక్రాంతికే వచ్చిన 'వాల్తేరు వీరయ్య' విజయాన్ని సాధించినా...ఆ తర్వాత అదే యేడాది ఆగస్ట్‌లో వచ్చిన 'భోళా శంకర్' అభిమానులను, ప్రేక్షకులను తీవ్ర నిరాశ పరిచింది. దాంతో అందరి ఆశలు 'మన శంకరవరప్రసాద్ గారు' మీదనే పెట్టుకున్నారు. సక్సెస్‌ఫుల్ చిత్రాల దర్శకుడు అనిల్ రావిపూడి గత యేడాది సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి సూపర్ హిట్ మూవీని అందించాడు. ఆ కోవలోనే ఇప్పుడు 'మన శంకర వరప్రసాద్‌గారు'నూ సక్సెస్‌ఫుల్ ట్రాక్‌లోకి ఎక్కించాడు.

కేంద్ర మంత్రి నితిన్ శర్మ (శరత్ సక్సేనా) దగ్గర చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా పని చేస్తుంటాడు ప్రసాద్. కాస్తంత అతిగానూ, అనాలోచితంగానూ ప్రవర్తిస్తుండే ప్రసాద్ జీవితంలో ఓ లోటు ఉంటుంది. అతను ఎంతగానో ప్రేమించిన పెళ్లి చేసుకున్న బిజినెస్ మాగ్నట్ జీవీఆర్ (సచిన్ ఖేడేకర్) కూతురు శశిరేఖ (నయనతార) ఇద్దరు పిల్లలు పుట్టిన తర్వాత విడాకులు తీసుకుంటుంది. పిల్లలపై తండ్రి నీడ కూడా పడకుండా బోర్డింగ్ స్కూల్‌లో చేర్పిస్తుంది. అంతేకాదు... పిల్లలకు తండ్రి పట్ల ఏహ్య భావం కలిగేలా పెంచుతుంటుంది. ప్రసాద్ గతం తెలిసిన మంత్రి .. పిల్లల దగ్గరకు వెళ్లి, కొద్దిరోజులు వాళ్లతో గడపమని సలహా ఇస్తాడు. దాంతో తన పిల్లలు చదివే స్కూల్‌కు వచ్చిన ప్రసాద్ అండ్ టీమ్‌కు ఇక్కడ ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? పిల్లల మనసులను జయించడంతో పాటు, తన మాజీ భార్య ఇగోని ప్రసాద్ ఎలా సంతృప్తి పరిచాడు? తన జీవితంతో ఆడుకున్న మావకు ఎలా బుద్ధి చెప్పాడు? అనేదే ఈ సినిమా కథ.

నిజానికి... కథలో ఎలాంటి కొత్తదనం లేదు. ఇగో కారణంగా భార్యాభర్తలు విడిపోవడం, ఆ తర్వాత పలు కారణాలతో కలుసుకోవడం, వారిద్దరి గొడవల మధ్య పిల్లలు మానసికంగా కొంత నలిగిపోయే నేపథ్యంతో చాలానే సినిమాలు వచ్చాయి. అయితే ఈ సినిమాలో వింటేజ్ చిరంజీవి తీసుకొచ్చే ప్రయత్నం దర్శకుడు అనిల్ రావిపూడి చేశాడు. లాజిక్స్ జోలికి పోకుండా... రెండున్నర గంటల పాటు సరదాగా చూసి ఎంజాయ్ చేసేలా తీశాడు. చిరంజీవితో పాటు సినిమా ప్రీ క్లైమాక్స్‌లో వెంకటేశ్‌తో గెస్ట్ అప్పీయరెన్స్ చేయించడం బాగా కలిసి వచ్చింది. ముఖ్యంగా ఇటు చిరంజీవి, అటు వెంకటేశ్‌కు సంబంధించిన పాటలను పెట్టి... షోరన్ చేశాడు. సరిగ్గా చెప్పాలంటే ప్రథమార్ధంలో పాత్రల పరిచయం వాటి క్లాష్‌కు ప్రాధాన్యమిచ్చిన అనిల్ రావిపూడి ద్వితీయార్ధంలో భావోద్వేగాల మీద కంటే... ఎంటర్ టైన్‌మెంట్ మీదనే ఎక్కువ బేస్ అయ్యాడు. దాంతో చిరు, వెంకీ అభిమానుల దగ్గర మంచి మార్కులు పొందాడు. అయితే సగటు సినిమా ప్రేక్షకుడు మాత్రం ఇందులో కొత్తదనం ఏముందంటూ కాస్తంత నిరుత్సాహ పడతాడు. ఈ చిన్న పాయింట్‌లోనూ కుటుంబవిలువలకు సంబంధించిన రెండు మూడు అంశాలను అనిల్ రావిపూడి బాగానే టచ్ చేశాడు. భార్యా బాధితుల తరఫున వకాల్తా పుచ్చుకున్నాడు. అదే సమయంలో ఆలుమగలు ఇగోలను పక్కన పెట్టి ఒకరితో ఒకరు నేరుగా మాట్లాడుకుంటే సగానికి పైగా సంసారాలు బాగుపడతాయని చెప్పాడు. ఈ మధ్య కాలంలో ఈ మాత్రం మంచి విషయాలను చెబుతున్న సినిమాలు కరవైపోతున్నాయి.

నటీనటుల విషయానికి వస్తే చిరంజీవికి ఇలాంటి సరదా సరదా పాత్రలు నల్లేరు మీద బండి నడక. అయితే వయసు ప్రభావం కనిపించకుండా చాలానే కష్టపడినట్టు కొన్ని సన్ని వేశాల్లో తెలుస్తోంది, అయినా మ్యాజిమమ్ మేనేజ్ చేశాడు. బిజినెస్ టైకూన్ కూతురుగా నయనతార హుందాగా నటించింది. ఆమె తండ్రిగా సచిన్ ఖేడేకర్, హీరో తల్లిగా జరీనా వహాబ్ చక్కగా నటిం చారు. కేంద్రమంత్రిగా శరత్ సక్సెనా కాస్తంత అతిగా చేయించాడు అనిల్ రావిపూడి. ఆ పాత్రను మరీ అంత కామెడీగా చూపించకుండా ఉంటే బాగుం దేది. ఇతర ప్రధాన పాత్రలను కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, అభినవ్ గోమటం, సుదేవ్ నాయర్, వీటీవీ గణేశ్, హరీశ్ పేరడి, నాగ మహేశ్, వడ్లమాని సాయి శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి తదితరులు పోషిం చారు. 'సంక్రాంతికి వస్తున్నాం'తో మంచి గుర్తింపు తెచ్చుకున్న బాలనటుడు రేవంత్ పవన్ సాయి ఇందులో చక్కటి హ్యూమర్‌ను అందించాడు.

సినిమాలో ప్రధానమైన లోపం బలమైన ప్రతినాయకుడు లేకపోవడం. దాంతో హీరో ఎలివేషన్స్ సీన్స్ కథ కోసం రాసుకున్నట్టు కాకుండా ఆడియెన్స్ కోసం తీసినట్టుగా ఉన్నాయి. కథానాయకుడి వైవాహిక జీవితంలోని పొరపాట్లకు, వాటిని గుర్తించి తప్పు దిద్దుకోవడానికి అంత బలమైన కారణాలను దర్శకుడు చూపించలేదు. కాకపోతే... సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ విసుగు కలగకుండా జాగ్రత్త పడ్డాడు. ముఖ్యంగా పాటలు, పోరాట సన్నివేశాలు యువతను ఆకట్టుకునేలా ఉన్నాయి. పైగా చిరంజీవి, వెంకటేశ్ గత చిత్రాలలోని పాటలను పెట్టి... అనిల్ రావిపూడి షో నడిపేశాడు. దానికి భీమ్స్ నేపథ్య సంగీతం, సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫీ తోడ్పడ్డాయి. గతంలో అనిల్ రావిపూడితో 'భగవంత్ కేసరి' చిత్రాన్ని నిర్మించిన సాహు గారపాటి ఈ సినిమాను, చిరంజీవి కూతురు సుస్మితతో కలసి నిర్మించాడు. నిర్మాణ విలువలు బాగున్నాయి. మొత్తం మీద 'ది రాజా సాబ్' తర్వాత సంక్రాంతి సినిమాల వరుసలో రెండోదిగా వచ్చిన 'మన శంకర వరప్రసాద్‌గారు' ఇటు ఇండస్ట్రీలోనూ, అటు ప్రేక్షకుల లోనూ ఓ ఆనందాన్ని తీసుకొచ్చింది.

– అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

రాజకీయాలు.. రాయబారాలు

1948 నాటి నిషేధం

ఆర్ఎస్ఎస్ మీద విధించిన నిషేధం చట్టబద్ధం కాదని దేశం నలుమూలల నుంచి స్వతంత్ర భారత ప్రథమ ప్రభుత్వం మీద ఒత్తిడి తీవ్రమైంది.ఆ ఒత్తిడి ఉద్దేశం ఒక్కటే. నిన్నగాక మొన్న ఆవిర్భవించిన స్వతంత్ర భారతంలో, సార్వభౌమాధికారం ప్రకటించుకుని, ప్రజాస్వామ్యాన్ని స్వీకరించిన దేశంలో నియంత పోకడలను చూసిన వారంతా, అవాంఛనీయ ధోరణులను గమనించిన వారంతా ఇలాంటి ఒత్తిడి తెచ్చారు. చర్చలకు ఆస్కారం కల్పిస్తూ ఆర్ఎస్ఎస్ సత్యాగ్రహాలను నిలిపివేసింది. తమ అలజడి తమదే, ప్రభుత్వమే దిగివచ్చి చర్చించాలన్న వితండవాదం నాడు ఆర్ఎస్ఎస్ చేయలేదు. అందుకే టీఆర్ వేంకటరామశాస్త్రి కేంద్రానికీ, ఆర్ఎస్ఎస్‌కూ నడుమ మధ్యవర్తిత్వం నెరిపారు. అయితే ఒక దశలో ఆయనను సైతం నాటి నెహ్రూ ప్రభుత్వం అవమానించిందనే చెప్పాలి. తిరువలంగడు రాజు వేంకటరామశాస్త్రి (టీవీఆర్, ఫిబ్రవరి 6,1874–జూలై 2,1953) ఉదారవాది. 1924 నుంచి 1928 వరకు మద్రాస్ ప్రెసిడెన్సీ అడ్వకేట్ జనరల్‌గా పనిచేశారు. అన్ని రాజకీయ పార్టీలకు ప్రాధాన్యం ఇస్తూ కేంద్ర ప్రభుత్వం ఏర్పడాలంటూ 1945లో అభిప్రాయం వినిపించిన సంస్థ నేషనల్ లిబరల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా. ఆ సంస్థ అధ్యక్షుడు టీవీఆర్.

నిషేధం ఎత్తివేతకు కేంద్రం పెట్టిన షరతు– ఆర్ఎస్ఎస్‌కు నియమావళి ఉండాలి. ఇదే అంశం మీద రెండు పర్యాయాలు టీవీఆర్ గురూజీని నిర్బంధించిన సియోనీ (మధ్యప్రదేశ్) జైలుకు వెళ్లారు. నియమావళి రూపొందించి, దానిని కేంద్రానికి సమర్పించారు. అయితే దానిని తాము అంగీకరించబోమని, ఇది నేరుగా ఎంఎస్ గోల్వాల్కర్ నుంచి అందాలని కేంద్రం మెలిక పెట్టింది. దీనితో టీవీఆర్ తన ప్రయత్నాలను విరమించారని అనిపిస్తుంది. ఈ మేరకు ఆయన ఇచ్చిన వివరణను జాగృతి, 13.7.1949 సంచికలో ప్రచురించారు. ఇలా హఠాత్తుగా మధ్యవర్తిత్వం వీడి, పత్రికల ముందుకు ఆయన రావడానికి పెద్ద నేపథ్యమే ఉంది. ఆ వివరం కూడా పైన పేర్కొన్న సంచికలోనే ఉంది.

జాగృతి వారపత్రిక కాబట్టి టీవీఆర్ ప్రకటన 13.7.1949న వెలుగు చూసింది. నిజానికి ఒక్కరోజు ముందే అంటే 12.7.1949న సంఘం మీద నిషేధం ఎత్తివేశారు. నిషేధం విషయంలో కేంద్ర విచిత్ర వైఖరి టీవీఆర్ ప్రకటనతో దేశానికి వెల్లడైంది. 9.7.1949న మౌళీచంద్రశర్మ గురూజీతో చర్చించారు. ఈ పరిణామమే సమస్యను ఒక కొలిక్కి తీసుకువచ్చింది. శర్మ మొదట భారత జాతీయ కాంగ్రెస్‌లో పనిచేసిన ఢిల్లీ ప్రముఖుడు, న్యాయవాది. జనాధికార సమితి అనే హక్కుల సంఘాన్ని స్థాపించి ఆర్ఎస్ఎస్‌పై నిషేధం ఎత్తివేత కోసం పనిచేశారు. కాందిశీకుల కోసం ఆర్ఎస్ఎస్ పడిన తపన శర్మను సంస్థ వైపు నడిపించింది.

హత్య, నిషేధం, ఎత్తివేత మధ్య ఏం జరిగింది? 30.1.1948న గాంధీజీ హత్య జరిగింది. ఇందుకు సంతాప సూచకంగా 13 రోజుల పాటు శాఖా కార్యక్రమాలను నిలిపివేయాలని 1.2.1948న గురూజీ ప్రకటించారు. ఫిబ్రవరి 2న ఆయనను నాగపూర్‌లో అరెస్టు చేశారు. 4న ఆర్ఎస్ఎస్‌ను నిషేధించారు. ఆగస్ట్ 6న గురూజీని తాత్కాలికంగా విడుదల చేశారు. సెప్టెంబర్ 24న గురూజీ–సర్దార్ పటేల్ మధ్య ఢిల్లీలో చర్చలు మొదలైనాయి. ఆర్ఎస్ఎస్‌పై ప్రభుత్వం చేస్తున్న తీవ్ర ఆరోపణలను నవంబర్ 2న గురూజీ ఖండించారు. నిషేధం ఎత్తివేసేది లేదనీ, తాను గోల్వాల్కర్‌ను కలుకోననీ నెహ్రూ ఆ నెల పదో తేదీన లేఖ రాశారు. ఇది జరిగిన మూడో రోజున అంటే నవంబర్ 14న మళ్లీ గురూజీని అరెస్టు చేశారు. నవంబర్ 19న సత్యాగ్రహాలు విరమించమని జైలు నుంచి గురూజీ పిలుపునిచ్చారు. 23.1.1949న సత్యాగ్రహోద్యమం నడుపుతున్న మహావీర్ ఈ విషయం వెల్లడించారు. 19.3.1949న టీవీఆర్ ద్వారా కేంద్రానికి ప్రణాళిక వెళ్లింది. దానిని కేంద్రం తిరస్కరించింది. 24.4.1949న తానే గురూజీ ప్రణాళికను కేంద్రానికి పంపారు. 9.7.1949న మౌళీచంద్రశర్మ వచ్చి కలిశారు. ఇది నిజంగా పెద్ద కుదుపు. తాను ఇంటర్వ్యూ ఇవ్వబోనని వ్రధాని నెహ్రూ, సిద్ధాంతపరమైన ఏకీభావం లేదు కాబట్టి చర్చలు అనవసరమని కేంద్ర హోం మంత్రి, ఉపప్రధాని పటేల్ లేఖలు రాయడం ఈ మొత్తం ఉదంతంలో ప్రత్యేక అంశాలే.

ఆర్ఎస్ఎస్‌కూ తనకూ మూల సిద్ధాంతాలలో అభిప్రాయభేదాలు ఉన్నాయి కాబట్టి ప్రభుత్వానికీ, ఆ సంస్థకూ నడుమ సంప్రతింపులు జరగడం అనవసరమే కాక, నిష్ప్రయోజనమని టీవీఆర్‌కు నాటి హోంమంత్రి సర్దార్ పటేల్ రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖ టీవీఆర్‌ను బాధించి ఉండవచ్చు. మధ్య వర్తిత్వం ఇంతదూరం వచ్చిన తరువాత ఇప్పుడు సంఘం మీద మోపిన నిషేధాన్ని తొలగించబోమని ప్రభుత్వం మొండి పట్టుపట్టడం అన్యాయం, మోసమని ఆయన వ్యాఖ్యానించారు. తాను ఏ ఆశయంతో సంఘానికీ, ప్రభుత్వానికీ మధ్య సామరస్యాన్ని సాధించాలని అనుకున్నారో, అనేక పర్యాయాలు వ్రభుత్వమే అందుకు ఆయనను ఎలా ప్రోత్సహించిందో, ప్రణాళికను ఇవ్వడంతో అన్ని విధాలా ఆటంకం తొలగిపోయినా ప్రభుత్వం ఎలా మాట తప్పిందో విఫులీకరిస్తూ ఒక ప్రకటన చేయదలుచుకున్నాను అని టీవీఆర్ వెల్లడించారు.ఆపైనే పత్రికా ప్రకటన ఇచ్చారు.

ప్రజాస్వామ్యాన్ని ఏనాడూ గౌరవించని కాంగ్రెస్, దాని ప్రథమ ప్రభుత్వం సంఘం నిర్మాణంలో ప్రజాస్వామ్యం లేదంటూ వీరంగం వేయడం కనిపిస్తుంది. నిజానికి టీవీఆర్ ఈ వివరణ ఇవ్వడానికి కారణం, ఆయన మాటలలోనే, 'ఆర్ఎస్ఎస్ గురించి మీ ప్రయత్నాలు ఎంతవరకు వచ్చాయి? పర్యవసానం ఏమిటి? అని ప్రశ్నిస్తూ దేశం నలుమూలల నుంచి నాకు ఉత్తరాలు వచ్చాయి. మొదటే నేను సమాధానం ఇస్తే ఉపకారం కంటే అపకారమే ఎక్కువ కలిగిస్తుందని నేను ప్రత్యుత్తరం ఇవ్వలేదు. ఈ విషయం గురించి పత్రికా ప్రకటన చేయడానికి తగు సమయమిప్పుడాసన్నమైనదని నేను భావిస్తున్నాను.'

ఆయన చెప్పిన మరికొన్ని అంశాలు: ప్రణాళిక తయారు కావడంతోనే ఈ సమస్యతో తనకు సంబంధం తీరి పోయింది. రెండవసారి సియోనీ జైలుకు వెళ్లినప్పుడు గోల్వాల్కర్ ప్రణాళికను ఆమోదించారు. ఆ విషయంలో లేఖ రాసి ఇచ్చారు. ప్రణాళిక ప్రతులు, లేఖ టీవీఆర్ ప్రభుత్వానికి పంపారు. సెంట్రల్ ప్రావిన్స్ ప్రభుత్వం ద్వారానే గురూజీ తన

తొందరపాటు చర్య

లేఖను అందచేయాలని ప్రభుత్వం పట్టుపట్టింది. టీవీఆర్ అలాగే చేశారు. అంటే సెంట్రల్‌ప్రావిన్స్ మంత్రి డీపీ మిశ్రాకు అందించారు. ఇక్కడితో టీవీఆర్ పాత్ర ముగిసింది. 1949 ఏప్రిల్‌లో ఈ అంశాలమీద గురూజీ రాసిన లేఖ టీవీఆర్‌కు అందింది. అది జైలుఅధికారులు సెన్సారు చేసినది కావడం విశేషం.

కేంద్రానికి నియమావళి లేదా ప్రణాళిక విషయంలో ఒక అభ్యంతరం కనిపించింది. అది ముఖ్యమైనది కూడా. సర్‌సంఘచాలక్ తన ఉత్తరాధికారిని నియమించడం అనేది ప్రజాతంత్రానికి వ్యతిరేకమూ ఫాసిస్టు వైఖరి అని ప్రభుత్వం భావించినట్టు టీవీఆర్ పేర్కొన్నారు. అయితే సంఘ నాయకుడు అంటే నేత నియామకం కేంద్ర కార్యకారిణి మండలి ద్వారా జరుగుతుంది. ఈ విధానంలో తనకు ఎలాంటి అభ్యంతరం కనిపించలేదని టీవీఆర్ స్పష్టం చేశారు. సంఘం అంటే ఏమిటో అర్థంకాక ఇలాంటి అభిప్రాయానికి ప్రభుత్వం వచ్చిందంటారాయన. అంతేకాదు, ఒక ప్రభుత్వానికి గాని, లేక రాజ్యానికి గాని ఫాసిజం ఆపాదించవచ్చు. కానీ నిర్బంధ ప్రవేశం లేని ఒక ప్రైవేటు సంస్థకు ఫాసిజం ఆపాదించడం సాధ్యంకాదన్నది టీవీఆర్ నిశ్చితాభిప్రాయం. తమ ఉత్తరాధికారిని నియమించుకునే అధికారం కలిగి ఉన్న నాయకులు ఉన్న సంస్థలు ఈ దేశంలో చాలా ఉన్నాయి. ఇలాంటి నియామకం లేకుంటే నాయకుని అనుచరులు ఓట్లతో నిమిత్తం లేకుండా వారసుడిని నియమించుకునే పద్ధతి కూడా ఉంది. నిజానికి ధార్మిక విషయాలకు అసలు ఈ ఎన్నిక పద్ధతే వర్తించదు అంటారు టీవీఆర్. ఏమైనా నాయకుడి నియామకం ఆ సంస్థ సభ్యులది, ఇతరులది కాదు అన్నారాయన.



నెహ్రూ, పటేల్, టిఆర్ వెంకటరామ శాస్త్రి

బాలురుని సంఘంలో చేర్చుకోవడం కూడా ప్రభుత్వానికి తప్పుగా కనిపించింది. వారికి శిక్షణ ఇస్తారు. అందుకు తల్లిదండ్రుల అనుమతి అవసరమని టీవీఆర్ కూడా అభిప్రాయపడ్డారు. కానీ సభ్యత్వం అంశమే లేనప్పుడు ఒక వయసు వచ్చాక వారు ఇష్టం మేరకు నిర్ణయం తీసుకుంటారు కదా అన్నదే టీవీఆర్ అభిప్రాయం. కానీ ఈ అంశంలో ఇతర సంస్థలకు లేని అభ్యంతరం ఆర్ఎస్ఎస్ విషయంలో ఎందుకు అంటారు టీవీఆర్. అయితే సంఘం ప్రారంభమైన తరువాత తమ పిల్లలను తమ ఇష్టానికి వ్యతిరేకంగా చేర్చుకున్నారని, శిక్షణ ఇస్తున్నారని ఎలాంటి ఆరోపణలు రాలేదని నిశ్చయంగా పేర్కొన్నారు టీవీఆర్. జాతీయ పతాకం (రాజ్యధ్వజం) పట్ల ప్రణాళికలో గౌరం ప్రకటించారు. జాతీయ పతాకం పట్ల గోల్వాల్కర్ పదే పదే ఆమోదం తెలిపారని ఏపీఐ (వార్తా సంస్థ) రాసింది. అసలు జెండా విషయంలో ఎలాంటి అభ్యంతరానికి తావే ఉండదని తాను నిశ్చయంగా చెప్పగలనని టీవీఆర్ వివరణ ఇచ్చారు.

సంఘ ప్రణాళికలో అది స్పష్టంగా లేకున్నా సంఘం ప్రవృత్తిలో సాంప్రదాయకత ఉంది. ఎలాంటి విభేదాలు పాటించకుండా సంఘంలో హిందువులంతా చేరవచ్చు. అన్ని వర్గాల పిల్లలు కూడా భేద భావం లేకుండా పాల్గొంటారు కూడా. కానీ సంస్థ ఆదర్శాలు, ప్రకృతి హిందువులు కాని వారికి సభ్యులుగా చేరడానికి ప్రోత్సాహకరంగా ఉండవని టీవీఆర్ అనుకున్నారు. కానీ స్వతంత్ర భారతదేశంలో క్రమేణా వీరి కార్యవద్ధతిలో మార్పు వచ్చి తీరుతుందని టీవీఆర్ ఆనాడే జోస్యం చెప్పారు.

గోల్వాల్కర్ నాడు ప్రభుత్వానికి లొంగిపోయారన్న కొందరి వాదన ఎంత అబద్ధమో టీవీఆర్ మాటలు చెబుతాయి. కొందరు గోల్వాల్కర్ ప్రవృత్తి ప్రభుత్వాన్ని లక్ష్యపెట్టని ధోరణిలోనే ఉందని అన్నారని వ్యాఖ్యానించారు టీవీఆర్. ఆ ధోరణిలో తప్పులేదనే తాను అంటానని ఆయన చెప్పారు. కేంద్రంతో ఎలా వ్యవహరించాలో తాను చెప్పానని, కానీ ప్రభుత్వం అది గ్రహించలేదని అన్నారు. గోల్వాల్కర్‌ను నిర్బంధం నుంచి విడుదల చేసినట్లయితే ప్రణాళిక గురించి ఆయన తన సహచరులతో కొంత మథనం చేసే అవకాశం ఉండేది. కానీ అవకాశం లేకుండా ప్రభుత్వమే చేసిందని టీవీఆర్ ఆరోపించారు. తాను రాజ్యపతాకం లేదా జాతీయ జెండాను ఎల్లప్పుడూ గౌరవిస్తూనే ఉన్నానని, రహస్యంగా ఏ కార్యక్రమం సాగించలేదని, ఎవరిపట్లా విద్వేషాన్ని రెచ్చగొట్టలేదని, ప్రభుత్వానికి పంపించిన ప్రణాళిక పట్ల తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని గోల్వాల్కర్ చెప్పినట్టు కూడా ఏపీఐ వార్తా సంస్థ వెల్లడించిన సంగతిని టీవీఆర్ గుర్తు చేశారు.

టీవీఆర్ ఉదారవాది. ఈ పేరు వినగానే నేటి ఉదారవాదులను, వారి మాటలను దయచేసి స్మరణకు తెచ్చుకోవద్దు. టీవీఆర్ ఆర్ఎస్ఎస్ గురించి ఎలాంటి అభిప్రాయం కలిగి ఉన్నారో పరిశీలించాలి. ఆయన కొన్ని అవమానాలు భరిస్తూనే మధ్యవర్తిత్వం నెరిపారు. కారణం ఇదే. అనేక విభేదాలకు లోనైన హిందూ సమాజాన్ని సమీకరించడానికి ఆర్ఎస్ఎస్ చాలా ప్రయత్నించిందని స్పష్టంగా చెప్పగలనని నిర్మొహమాటంగా చెప్పారాయన. మన కళ్ల ముందు విజృంభిస్తున్న దుష్టశక్తులను ఎదుర్కొనడానికి ఈ సంస్థ ఎంతో ఆవశ్యకమని తన దృఢ విశ్వాసమని ఆయన ఆ పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

జాగృతి, 27.7.1949 సంపాదకీయం ప్రకారం టీవీఆర్ పత్రికా ప్రకటన ఉద్దేశం, అంతపరకు జరిగిన తతంగాన్ని ప్రజలకు విన్నవించడమే. కాకతాళీయమే కావచ్చు, లేదా నిజమూ కావచ్చు. వెంటనే కేంద్రం ఆర్ఎస్ఎస్ మీద విధించిన నిషేధాన్ని తొలగించింది. కేంద్రం ప్రణాళికలో చూపిన ఆక్షేపణలను సంఘం అంగీకరించి, పూచీపడ్డ తరువాతే నిషేధాన్ని రద్దు చేశామని ఒక కుంటి సాకు చూపింది. టీవీఆర్ ప్రకటన ఇవాళ్టికి కూడా ఆర్ఎస్ఎస్ మీద ఉదారవాదుల ముసుగులో ఉన్న హిందూ వ్యతిరేకులు, అజ్ఞానులు చేస్తున్న ఆరోపణలకు మంచి సమాధానం.

గాంధీజీ హత్య తరువాత నిషేధం విధించారు. కానీ సంవత్సరం గడిచినా ఆర్ఎస్ఎస్‌పై కేంద్రం మోపిన ఆరోపణలలో ఒక్కదానిని కూడా నిరూపించ లేకపోయింది. క్రమంగా ఆ ఆరోపణల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా వెనక్కి తగ్గారు. చాలా చిత్రంగా నిషేధం ఎత్తివేసిన తరువాత సంఘ సభ్యులు కాంగ్రెస్‌లో పనిచేయాలని కాంగ్రెస్ పెద్దల నుంచి సందేశాలు రావడమే వింత. ఇదంతా నాటి నిషేధం ఒక తొందరపాటేనని రుజువు చేస్తుంది.

– జాగృతి డెస్క్

భక్తాగ్రేసరులు

గణితశాస్త్రజ్ఞురాలు లీలావతి



గణితమేధావి భాస్కరాచార్యులు తనయ లీలావతి. తండ్రిలానే పరమశివుడి మహా భక్తురాలు. తండ్రి వద్ద గణితశాస్త్రంలోని సూక్ష్మాతిసూక్ష్మ అంశాలను గ్రహించి దేశ చరిత్రలోని మహోన్నత గణిత శాస్త్రవేత్తలలో ఒకరుగా వినుతికెక్కారు. జాతకాలను విశ్వసించే భాస్కరాచార్య కుమార్తెకు యోగ్యమైన యువకుడితో వివాహం జరిపించాడు. కానీ, అల్లుడు కాలం చేశాడు. తన లెక్క తప్పిందని భావించాడు. కుండ మీద కుండపెట్టి పై దాని నుంచి పడే నీటి ప్రమాణం ఆధారంగా శుభగడియలు లెక్కిస్తారు.అయితే పై కుండ రంధ్రానికి ముత్యం అడ్డుపడి కిందికుండలోని నీటి పరిమాణంలో తేడా వచ్చినట్లు గ్రహించాడు. కుండలోని నీటిలో ప్రతిబింబం చూసుకుంటున్న లీలావతి మెడలోని ముత్యాలదండ తెగి ఒక ముత్యం నీటిలో రాలి నీటి ప్రవాహానికి అడ్డుతగలడంతో శుభ గడియలకు సంబంధించిన అంచనాలు తప్పాయి. జ్యోతిషం కంటే, కుమార్తె జాతకంలోని విధివిలాసమే బలీయమైనదని భాస్కరాచార్య గ్రహించాడు.

కథ | కొంటె గాడిదకు గుణపాఠం

ఒక ఊళ్లో ఒక ఉప్పు వ్యాపారి ఉండేవాడు. తన వ్యాపారం కోసం అతడు ఒక గాడిదను కొన్నాడు. ప్రతిరోజూ ఉప్పు బస్తాల్ని ఆ గాడిద మీద వేసి బజారుకు తోలుకొని పోయేవాడు.

రోజూ ఈ మూటలు మోయలేక గాడిద చాలా బాధపడుతూ ఉండేది. కానీ పని చేస్తే గాని పొట్ట గడవదు కాబట్టి ఆ వాటిని మోస్తుండేది.

ఒక రోజు ఆ వర్తకుడు గాడిదపై ఉప్పు బస్తాలు వేసి బజారుకు తోలుకొని వెళ్తున్నాడు. కొంతదూరం వెళ్లిన తర్వాత ఒక ఏరు దాటవలసి వచ్చింది. ఏరు దాటుతూ ప్రమాదవశాత్తు గాడిద నీళ్లలో పడిపోయింది. దాంతో మీద ఉన్న ఉప్పు కరగడం ప్రారంభమైంది.

ఆ వర్తకుడు గాడిదను మెల్లిగా పైకి లేపాడు. దాని నడ్డి మీద బరువు తగ్గిపోయింది. ప్రాణం ఎంతో తేలికపడింది. ఉన్న ఉప్పు కాస్తా నీటిపాలు అయ్యిందని, మిగిలిన ఉప్పు అమ్మడానికి చాలదని వర్తకుడు ఇంటికి తిరిగి వచ్చేశాడు. ఆ రోజున గాడిదకు బోలెడు విశ్రాంతి దొరికింది.

మరునాడు గాడిదపై మరికొన్ని ఎక్కువ బస్తాలు వేసి వర్తకుడు బజారుకు తోలుకు వెళుతున్నాడు. మళ్లీ ఏరు వద్దకు రాగానే, గాడిద ఏరు దాటుతూ కావాలనే పడిపోయింది. బస్తాల్లోని ఉప్పంతా నీటిలో కరగిపోయింది. గాడిద కావాలనే నీళ్లలో పడిందని వర్తకుడికి అర్థమైంది. దాన్ని ఏమీ అనకుండా, కొట్టకుండా ఇంటికి తోలుకొని పోయాడు.



పద్యం

మిరపగింజ చూడ మీద నల్లగనుండు
కొరికిచూడు లోనచురుకు మనును
సజ్జను లగునారి సారమిట్లుండురా
విశ్వదాభిరామ! వినురవేమ!

భావం : మిరియపు గింజ పైకి నల్లగా ఉన్నప్పటికి దానిని కొరికిన వెంటనే చురుక్కు మంటుంది. మంచి వారు పైకి ఎలా కనిపించినప్పటికీ వారిని జాగ్రత్తగా గమనిస్తే అసలు విషయం బయటపడుతుంది.

శ్లోకం

యౌవనం ధన సంపత్తిః
ప్రభుత్వ మవివేకితా
ఏకైక మప్యనర్థాయ
కిముయత్ర చతుష్టయమ్!!

భావం : యౌవనం, ఐశ్వర్యం, రాజ్యాధికారం, అజ్ఞానం అనే వాటిలో దేనికదే అనర్థం కలిగిస్తుంది. అవన్నీ ఒకేచోట సమకూడితే అనర్థాలు కలుగుతాయని వేరుగా చెప్పనవసరం లేదు.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

తొలి ప్రధాని	ప్రతిభా పాటిల్
తొలి రాష్ట్రపతి	డా. రాజేంద్ర ప్రసాద్
తొలి ఉప ప్రధాని	జవాహర్‌లాల్ నెహ్రూ
తొలి మహిళా ప్రధాని	సర్దార్ పటేల్
తొలి మహిళా రాష్ట్రపతి	ఇందిరా గాంధీ

ఫ్రాష్ణాఁ

ఘఁఠ్ఠిఁ-ఠ్ఠిఁఠ్ఠిఁఘ ఘఁఘఁఁ ఁఘ; ఁఁంఘఘఁఁంఞ-ఁఘఁఁఁ ఘఁఘఁఁ ఁఘ; ఫ్రాఁఁఁ ఁఫ్ఫఁఁ-ఁఘఁఁఁ ఘఁఘఁఁ ఁఘ; ఫ్రాఁఁఁ ఁఁంఞఘ ఁఘ-ఠ్ఠిఁఠ్ఠిఁఘ ఁఘ; ఘఁఠ్ఠిఁ ఫ్రాఘఫ్రాఁఘఁఁఞ-ఁఘఁఁఁ ఁఘ; : ణాఁఘఁఘఁఁ

నిర్వహణ : నయనశ్రీ

శాస్త్రవేత్తలు

మైల్‌స్వామి అన్నాదురై

తమిళనాడుకు చెందిన ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త, పద్మశ్రీ పురస్కార గ్రహీత. జులై 2, 1958న కోయంబత్తూరులోని కొల్లాచి సమీపం కొతావాడి గ్రామంలో జన్మించారు. మూన్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా ప్రసిద్ధి చెందారు. బెంగుళూరులోని ఇస్రోత పనిచేశారు. చంద్రయాన్-1, మంగళయాన్‌తో సహా ఆస్ట్రోసాట్, ఆదిత్య-ఎల్1, మార్స్ ఆర్బిటర్ మిషన్, పరీక్షల్లో కీలక పాత్ర పోషించారు.

ఆ గాడిదకు బుద్ధి వచ్చేలా చేయాలని ఒక పథకం వేశాడు. మరునాడు పొద్దున్నే నాలుగు బస్తాల బరువును గాడిద నడ్డిపైన వేసి బయలుదేరాడు. దారిలో ఏరు రావడం, గాడిద కావాలని మళ్లీ నీటిలో మునగడం జరిగి పోయాయి. కానీ ఈసారి బరువు తగ్గకుండా పెరిగింది. గాడిద ఆశ్చర్యపోయింది. లేవలేక మూలుగుతున్న గాడిదను చూసి జాలిపడ్డ వర్తకుడు నీటిలోకి దిగి కొన్ని బస్తాలను లాగిపడేశాడు. గాడిద లేచి మెల్లగా బయటికి వచ్చింది.

విషయం ఏంటంటే.. గాడిదపైనున్నవి ఉప్పు బస్తాలు కాదు, దూదికట్టలు. అవి నీటిలో పడగానే వాటి బరువు పెరిగింది. అందుకే గాడిద లేవలేకపోయింది. బేళ్లను పిండి, నీరుపోయాక, వాటిని దాని నడ్డిపైన వేసి బజారుకు తోలుకొని పోయాడు. తనకు బుద్ధి చెప్పడానికే వర్తకుడు ఇలా చేశాడని గాడిదకు తెలిసొచ్చింది. ఆ రోజు నుంచి మళ్లీ ఎప్పుడూ అది తుంటరి పనులు చేయలేదు. ★

జనరల్ నాలెడ్జ్

1. విస్తీర్ణం పరంగా భారతదేశంలో అతిపెద్ద రాష్ట్రం?
2. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఎప్పుడు జరుపుకుంటారు?
3. 'వందేమాతరం' గేయ రచయిత?

జవాబులు: 1. రాజస్థాన్; 2. ఏప్రిల్ 7; 3. బంకిమ్‌చంద్ర ఛటర్జీ

మెదడుకు మేత

పోకంత పొట్టోడు.
ఇంటికి గట్టోడు..
ఏమిటది?

జవాబు : తాళం

మంచిమాట

ఒక వ్యక్తి విలువ.. తన మాటలలోని నిలకడను బట్టి తెలుస్తుంది.

వారఫలాలు

19-25 జనవరి 2026

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

వివాదాలు ఎదురైనా నేర్పుగా అధిగమిస్తారు. ఆదాయానికి లోటు లేకుండా గడుస్తుంది. వాహనాలు, భూములుకొంటారు. ఆస్తుల కొనుగోలు, తీర్థయాత్రలు చేస్తారు. ప్రముఖ వ్యక్తులు పరిచయమవుతారు. వ్యాపారస్తులకు పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులకు కొత్త హోదాలు. రాజకీయ, పారిశ్రామికవేత్తల యత్నాలు సఫలం. కళాకారులు, రచయితలకు ఉత్సాహవం. 22,23 తేదీల్లో ఆస్తి వివాదాలు. అన్నపూర్ణాష్టకం పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఆస్తి వివాదాల పరిష్కారం. ఒక సంఘటన విశేషంగా ఆకట్టుకుంటుంది. చిన్ననాటి విషయాలు గుర్తుకు తెచ్చుకుంటారు. వ్యాపారస్తులకు ఊహించని లాభాలు అందుతాయి. ఉద్యోగులకు చికాకులు తొలగుతాయి. పారిశ్రామికవర్గాలవారు అనుకున్నది సాధిస్తారు. క్రీడాకారులు, రచయితలు, కళాకారులకు శుభవార్తలు. 19,20 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. కుటుంబంలో కొద్దిపాటి సమస్యలు. శివస్తుతి మంచిది.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ప్రయాణాలలో నూతన పరిచయాలు. తరచూ పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. ఆస్తుల విషయంలో కొత్త ఒప్పందాలు. వివాహ, ఉద్యోగ యత్నాలు ముమ్మరం చేస్తారు. వ్యాపారస్తులకు పెట్టుబడులు అందుతాయి. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు ఆహ్వానాలు అందుతాయి. క్రీడాకారులు, పరిశోధకులకు అవార్డులు లభిస్తాయి. 20,21 తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. ఎంతోకాలంగా వేధిస్తున్న కొన్ని సమస్యలు తీరి ఊపిరిపీల్చుకుంటారు. స్వల్ప అస్వస్థత. వ్యాపారులు పెట్టుబడులకు తగిన లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు దక్కుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులకు సన్మానాలు. క్రీడాకారులు, రచయితలకు ఉత్సాహవంతంగా ఉంటుంది. 22,23 తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. శ్రమ తప్పదు. శివపంచాక్షరి పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

మీ కార్యదక్షత, పట్టుదల అందర్నీ ఆశ్చర్య పరుస్తాయి. నూతన విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. స్థిరాస్తి వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి. ఉద్యోగులకు పైస్థాయి వారి నుంచి సమస్యలు తీరతాయి. కళాకారులు, పారిశ్రామికవేత్తల యత్నాలు సఫలం. రచయితలు, పరిశోధకులకు అవార్డులు దక్కే అవకాశం. 24,25 తేదీలలో శుభవార్తలు. వాహనయోగం. లక్ష్మీస్తుతి మంచిది.

కన్య: ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

మీ కష్టం ఫలించే సమయం. రావలసిన బాకీలు అంది అవసరాలు తీరతాయి. విద్యార్థులు, నిరుద్యోగులకు మరింత ఉత్సాహవంతంగా ఉంటుంది. సమాజసేవలో పాలుపంచుకుంటారు. గతం గుర్తుకు రాగలదు. పారిశ్రామిక, రాజకీయవేత్తలకు విదేశీ పర్యటనలు. కళాకారులు, రచయితలకు విశేష గౌరవం లభిస్తుంది. 20,21 తేదీల్లో బంధువిరోధాలు. మానసిక అశాంతి. ఆంజనేయ దండకం పఠించండి.

తుల: చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

ఆదాయం సంతృప్తినిస్తుంది. దీర్ఘకాలంగా వేధిస్తున్న కొన్ని సమస్యలు తీరి ఊరట చెందుతారు. ముఖ్యకార్యక్రమాలు అనుకున్న విధంగా పూర్తి చేస్తారు. వ్యాపారులు లాభాల బాటలో నడుస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు. రాజకీయవర్గాలకు పదవీయోగం. కళాకారులు, రచయితలు, క్రీడాకారులకు శుభవార్తలు. 21,22 తేదీల్లో అనుకోని ఖర్చులు. ఆదిత్య హృదయం పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఇళ్లు, స్థలాలు సమకూర్చుకుంటారు. నిరుద్యోగులకు ఉద్యోగలాభం. నేర్పుగా ఆస్తి వివాదాల నుంచి బయట పడతారు. వ్యాపారులకు లాభాలు అందుతాయి. ఉద్యోగులకు కొత్త హోదాలు.రాజకీయ, పారిశ్రామిక వేత్తలకు అనుకోని విదేశీ పర్యటనలు. కళాకారులు, రచయితలు సత్తా చాటుకుంటారు. 21,22 తేదీల్లో అనారోగ్యం. కుటుంబసభ్యులతో తగాదాలు. గణేశాష్టకం పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

విలువైన వస్తువులు, వాహనాలు జాగ్రత్తగా చూసుకోండి. లాభాలు, పెట్టుబడులు సంతృప్తినీయవు. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు, ఒత్తిడులు ఉండవచ్చు. రాజకీయవేత్తలు, కళాకారులకు అవకాశాలు చేజారతాయి. రచయితలు, క్రీడాకారులు కొంత నిరుత్సాహం చెందుతారు. 20,21 తేదీల్లో శుభవర్తమానాలు. ఆకస్మిక ధనలాభం. యత్న కార్యసిద్ధి. దేవీఖడ్గమాల పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఇంటి నిర్మాణయత్నాలు కొలిక్కివస్తాయి. ఆశించిన ఆదాయం సమకూరుతుంది. చిన్ననాటి స్నేహితులతో ఉత్సరవ్రత్యుత్సరాలు సాగిస్తారు. ఉద్యోగులకు ఉన్నత స్థితి. కళాకారులకు నూతనోత్సాహం. రచయితలు, వైద్యులు, పారిశ్రామికవేత్తలకు అరుదైన ఆహ్వానాలు రాగలవు. 24,25 తేదీల్లో ఆస్తి వివాదాలు. శారీరక రుగ్మతలు. వేంకటేశ్వరస్వామి స్తోత్రాలు పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

శుభకార్యాలు, విందువినోదాలకు హాజరవుతారు. ప్రత్యర్థులు సైతం అనుకూలంగా మారతారు. వ్యాపారస్తులు ఆశించిన విధంగా లాభాలు. ఉద్యోగులు విధి నిర్వహణలో ప్రశంసలు. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు మరింత ఉత్సాహం. క్రీడాకారులు విశేష గుర్తింపు పొందుతారు. 20,21 తేదీల్లో లేనిపోని వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. దేవాలయాలు సందర్శిస్తారు. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. గృహ నిర్మాణయత్నాలు ముమ్మరం చేస్తారు. వ్యాపారస్తులకు లాభాలు దక్కుతాయి. ఉద్యోగులు విధి నిర్వహణలో పొరపాట్లు సరిదిద్దుకుని ముందుకు సాగుతారు. పారిశ్రామికవేత్తలకు విదేశీ పర్యటనలు. కళాకారులు, పరిశోధకులు, రచయితల యత్నాలు సఫలం. 23,24 తేదీల్లో వృథాఖర్చులు. ప్రయాణాలు. అనారోగ్యం.

పదరసం-547



ఆధారాలు

అడ్డం

1. పతాక, ధ్వజం (3)
3. విప్రనారాయణుడిని వలచిన వనిత (4)
7. త్రాసు, ఒక రాశి (2)
8. కృత్రిమ శిరోజాలం/జడ (3)
9. ప్రపంచం, లోకం (3)
10. నీళ్లు, పాలు వేరుచేసే పక్షి (3)
11. పరువం, వయసు (2)
12. క్రమం, పంక్తి (3)
13. అమ్మ సోదరుడు (2)
14. నూరులో సగం (2)
16. బేసి కాదు... (2)
17. ప్రతిరోజు, శాశ్వతం (2)
19. మోసగాడు, వంచకుడు (3)
21. గారాబం (2)
22. రాజకుమారుడు..సంక్షిప్తంగా... (2)
25. నేర్పుగల / అందెవేసిన స్త్రీ (2)
26. ఉదకం (2)
27. వధువుకు జోడి (3)
28. అదృశ్యం, కనపడకపోవడం (2)
29. చిన్నతనం (2)
31. యుద్ధంతో దానం (4)
32. సుమిత్రా నందనుడు (3)

నిలువు

1. రాహువుతో పాటే... (3)
2. శీర్షం (2)
3. దేవాలయమే (3)
4. శాపం కానిది (2)
5. ప్రభువు, శ్రేష్ఠుడు (3)
6. సంతోషంతో ఒక రాగం (6)
8. సగటు (4)
10. తరువాతి (4)
11. వైణికుడు శంకరశాస్త్రి ఇంటిపేరు (3)
15. వంటకు సంబంధించిన శాస్త్రం (2)
18. యథార్థమే... తలకిందులైంది (2)
20. వివాహం (4)
21. శ్రీకృష్ణుడు చిన్నతనం గడిపిన చోటు (3)
22. రాజుగారి తల్లి (4)
23. మోక్షం, ముక్తి (3)
24. అపకారం (2)
25. అల్లుడే...(3)
29. శరం (2)
30. సావాసం (2)

పదరసం - 546 సమాధానాలు



శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం.

శ్రీశైల పరోక్ష సేవ

శ్రీశైల క్షేత్రానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు ఆయా పూజలను వారి గోత్రనామాలతో పరోక్షంగా జరిపించుకునేందుకు వీలుగా దేవస్థానం శ్రీశైల పరోక్ష సేవను ప్రారంభించింది.

నిత్య పరోక్ష సేవలు

- స్వామివారి రుద్రాభిషేకం
- అమ్మవారి కుంకుమార్చన
- గణపతి హోమం
- రుద్ర హోమం
- మృత్యుంజయ హోమం
- చండీ హోమం
- శ్రీవల్లీ దేవ సేనా సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల కళ్యాణం
- శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి వార్ల కళ్యాణం
- శ్రీ స్వామి అమ్మ వార్ల ఏకాంత సేవ
- వేదాశీర్వచనం

ప్రత్యేక పరోక్ష సేవలు

- ప్రతి పౌర్ణమి రోజున శ్రీ భ్రమరాంబాదేవి వారికి లక్ష కుంకుమార్చన
- శుద్ధ మరియు బహుళ త్రయోదశి రోజులలో శ్రీ శనగల బసవన్న స్వామి వారికి విశేష అర్చనలు
- ప్రతి అమావాస్య రోజున శ్రీశైలక్షేత్ర పాలకుడైన బయలు వీరభద్ర స్వామి వారికి విశేష అర్చన

ఈ పరోక్ష సేవలో..

- పరోక్ష సేవలో నిర్దేశించబడిన ఏ సేవకైనా రూ. 1,116/- లు సేవా రుసుముగా చెల్లించాల్సి వుంటుంది.
- స్వామివారి రుద్రాభిషేకం మరియు అమ్మవారి కంకుమార్చన మినహా మిగిలిన సేవలను శ్రీశైల టీ.వి మరియు యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు చేయడం జరుగుతుంది.

ఇ- హుండీ : ఇ- డొనేషన్

భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఇ-హుండీ, ఇ-డొనేషన్ సదుపాయం కూడా కల్పించింది. ఈ విధానంలో భక్తులు కానుకలను,విరాళాలను ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చు

సేవా రిజిస్ట్రేషన్ కొరకు

www.srisailadevasthanam.org లేదా aptemples.gov.in ద్వారా చెల్లింపు చేయవచ్చు.

ఇతర వివరములకు

దేవస్థానం సమాచార కేంద్రం ఫోన్ నెంబర్లు : 83339 01351/52/ 53 లను సంప్రదించండి.

శ్రీ స్వామి అమ్మ వార్ల సేవలో..

పోతుగుంట రమేష్ నాయుడు
MBA, MSW (M.Sc)
ధర్మకర్తల మండలి అధ్యక్షులు

యం.శ్రీ నివాసరావు, MA, M.Ed.,
స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మరియు
కార్యనిర్వహణాధికారి

QIS

Quality Institute of Sciences

Educational Institutions

Our Motto - Quality Is Strength

Most Reputed **AUTONOMOUS**

Engineering College in the State of Andhra Pradesh / Nation

QIS EDUCATIONAL INSTITUTIONS — CELEBRATING 28 Years — ACADEMIC EXCELLENCE — SRI NIDAMANURI EDUCATIONAL SOCIETY

AICTE IDEA Lab | nirf | NBA TIER-I | A+ NAAC | CAREERS360 A Career is a Life

QIS COLLEGE OF ENGINEERING & TECHNOLOGY (AUTONOMOUS)

ESTD : 1998

- Awarded as Unique Engineering College for innovation and research in A.P.
- Received Award of Excellence 2023 from Ministry for Higher Education, Govt.of AP

QIS COLLEGE OF ENGINEERING & TECHNOLOGY

B.Tech

- Artificial Intelligence
- Artificial Intelligence and Data Science
- Artificial Intelligence and Machine Learning
- Quantum Computing*
- Computer Science and Engineering
- Computer Science and Engineering (Data Science)
- Computer Science and Engineering (IOT and Cyber Security with Block chain Technology)
- Computer Science and Information Technology
- Information Technology
- Electronics and Communication Engineering
- Electrical and Electronics Engineering
- Civil Engineering
- Mechanical Engineering

M.Tech

- Artificial Intelligence and Machine Learning
- Computer Science and Engineering
- VLSI and Embedded Systems
- Transportation Engineering
- Structural Engineering
- Power Electronics and Power Systems
- Thermal Engineering

JNTUK recognised research centers in CSE, ECE, EEE, Mech, Physics, Chemistry.

- BCA
- MCA with AI
- MBA
- MBA (HOSPITAL & HEALTH CARE MANAGEMENT)
- MBA (ARTIFICIAL INTELLIGENCE & DATA SCIENCE)*

COUNSELLING CODE **QISE**

QIS COLLEGE OF PHARMACY

ESTD : 2006

- B.Pharm
- Pharm.D.
- Pharm.D (PB)

M.PHARM :

- Pharmaceutics
- Pharmaceutical Analysis
- Pharmacology
- Pharmaceutical Regulatory Affairs*

COUNSELLING CODE **QISP**

Dr. N.S. KALYAN CHAKRAVARTHY, B.E., M.Tech.(CSE), Ph.D

Honourable Founder & Executive Chairman

SRI NIDAMANURI EDUCATIONAL SOCIETY

CAMPUS FACILITIES

- INDOOR GYM
- CANTEENS
- PHYSICAL & MENTAL WELLNESS CARE
- LIBRARY
- SPORT COURTS
- 24/7 SAFETY & VIGILENCE
- FUN CLUBS
- BOOK STORES
- HOSTELS

Placement Summary

843+	10 LPA	42+	5.2 LPA
PLACEMENT OFFERS Still Continuing...	Highest Salary Package Offered	Top Companies Visited	Average Package Offered

Quality Education | Top Notch Placements | Best Skill Centres

Research & Projects | Best College Life | Sports, NCC & Beyond...

Choose **QISCET** for a **future without limits!**

Admissions Contact

VENGAMUKKAPALEM, ONGOLE.

9246419530, 9246419545, 9246419547, 9246419579

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 78 Issue : 14

With best compliments from:

Estd : 1994-95

G.PULLA REDDY COLLEGE OF PHARMACY

Affiliated to Osmania University, Hyderabad
Approved by PCI & Accredited by NAAC,
G.Pulla Reddy Educational Campus, Mehdipatnam, Hyderabad-500 028.
Phone : +91 8297511177
Email: gprcphyd@gmail.com I website : gprcp.ac.in

EAMCET Code : GPRP PGECET Code : GPRP1

COURSES OFFERED

B.Pharm

M.Pharm

1. M.Pharm (Pharma. Chemistry)
2. M.Pharm (Pharmaceutics)
3. M.Pharm (Pharmacology)
4. M.Pharm (Pharma. Analysis)
5. M.Pharm (Pharma. Regulatory Affairs)

Pharm D

Founder Chairman
Late G. Pulla Reddy

Chairman
Sri P. Subba Reddy

Managing Trustee
Sri G. Raghava Reddy